
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

2-1-2024 మంగళవారం సంపుటి : 29 సంచిక : 333, పేజీలు : 10+4 వెల : 6.50



అయోధ్య రామాలయానికి బాలరాముని విగ్రహం 2లో

ఒక్కసారిగా 21 భూకంపాలు.. గజగజ వణికిన జపాన్ 5లో


## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 6 ప్రత్యేక సేవలు



● విలేజ్ క్లినిక్‌లనుంచి పెద్ద ఆస్పత్రులదాకా ప్రత్యేక సదుపాయాలు ● ఇఎన్‌టి, డెంటల్, కంటిజబ్బులు, మెంటల్ హెల్త్, గేరియాట్రిక్, గైనకాలజీ సేవలు ● రూ. 16 వేల కోట్లు పైగా వ్యయం: సిఎం జగన్

**విజయవాడ, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణ స్థాయి నుంచి ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాల్లో ఎటువంటి వ్యాధికైనా అవసరమైన చికిత్సలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలో వైద్యరంగాన్ని పటిష్టం చేసే దిశలో ప్రభుత్వం క్షేత్రస్థాయిలోని విలేజీ క్లినిక్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి అత్యున్నత స్థాయి వైద్యశాలవరకు ప్రత్యేకరీతిలో సదుపాయాలు అదుపులోకి తీసుకుని వస్తున్నామన్నారు. అత్యవసర వైద్యసహాయక చర్యలు అవసరమైన సందర్భంలోను ఫ్రీకాన్సరీ మందులను అందించి,వెంటనే పైస్థాయి ఆస్పత్రులకు వారికి పంపించేందుకు అవసరమైన సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ వైద్యశాలలను సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ప్రతి ప్రాథమిక ఆస్పత్రి 24గంటలు వైద్యసేవలను అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. పభుత్వం ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా రాష్ట్రంలోను, పొరుగు రాష్ట్రాల్లోను ఎటువంటి జబ్బుకైనా వైద్యం అందజేస్తున్నామన్నారు.ఈ దిశలోనే ఇప్పటికే ఆరోగ్యశ్రీ పరిధిలో వైద్యం పొందేందుకు కనీస వార్షికాదాయాన్ని రూ.అయిదు లక్షలు చేస్తున్నామన్నారు. ఆరోగ్య ఆసరా పరిధిని విస్తరించామన్నారు.ఈ క్రమంలో వైద్యం గ్రామీణ స్థాయి నుంచి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు వీలుగా రూ.16000 కోట్లుపైగా వ్యయం చేస్తున్నామన్నారు.

రాష్ట్రంలో గ్రామీణ స్థాయి నుంచి అందుబాటులోకి ప్రభుత్వం తీసుకుని వస్తున్న వైద్యఆరోగ్యసేవలపై తీసుకుంటున్న చర్యలపై సిఎం జగన్మోహనరెడ్డి ప్రత్యేక శ్రద్దను కనబరుస్తున్నారు.ఆ దిశలో వైద్య శాఖాధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు అందిసున్నారు.ఈ వ్యవస్థలో ప్రభుత్వం ఆధునీక వైద్యవిధానాలను అందిపుచ్చుకునే దిశలో మార్పులు తీసుకుని వస్తున్నట్లు సిఎం జగన్మోహనరెడ్డి అధికారులకు స్పష్టం చేసారు..రాష్ట్రంలో విస్తరిసు_న్న వైద్యఆధునీక వైద్యసేవలను అందించే దిశలో రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థలో కీలక మార్పులు తీసుకుని వస్తున్నట్లు వివరించారు. ప్రజలకు ఎటువంటి ఖరీదైన వైద్యమైనామరింత అందుబాటు లోకి వస్తోంది.నిత్యం గ్రామాల్లో మహిళల్లో కన్పించే రక్తహీనత,బాలింతగా.చూలింతగా ఎదురయ్యే సమస్యలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సర్వీకల్,బ్రెస్ట్ కాన్సర్ వంటి వ్యాధులకు ≫2

## గంజాయి స్మగ్లింగ్ ముఠా గుట్టు రట్టు

### ఇద్దరు మహిళల అరెస్టు

**కుప్పం, జనవరి 1 ప్రభాతవార్త:** విశాఖపట్నం నుంచి గంజాయి అక్రమ రవాణా రాష్ట్రాల సరిహద్దులు దాటి పొరుగు రాష్ట్రాల వరకు కొనసాగుతోంది. లక్షలాది రూపాయల విలువచేసే గంజాయిని రైళ్లు, ఇతర వాహనాల్లో గంజాయి స్మగ్లర్లు తరలిస్తున్నారు. తాజాగా వైజాగ్‌నుంచి కుప్పం మీదుగా తమిళనాడుకు అక్రమంగా గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరు మహిళలను కుప్పంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి దాదాపు మూడు లక్షల విలువచేసే పన్నెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈసంఘటనకు సంబంధించి ఇన్‌చార్జ్ సెబ్ సిఐ మాధవస్వామి తెలిపిన మేరకు వివరాలిలా.. సెబ్ ఉన్నతాధికారులు శ్రీలక్ష్మి, శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు నూతన ఏడాది సందర్భంగా విస్తృత తనిఖీలు చేపట్టామన్నారు. ఈసందర్భంగా కుప్పం రైల్వే స్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న విశాఖపట్నం జిల్లా బెన్నభూపాలపట్టణంకు చెందిన బాకూరి రామరాజు భార్య బాకూరి లోవలక్ష్మి (27)ను విచారించామన్నారు. ఈమె కాకినాడ రైలులో 12 కిలోల గంజాయితో కుప్పం చేరుకుందని తెలిపిందన్నారు. లోవలక్ష్మి ఈ గంజాయిని తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లా బేరుపల్లికి చెందిన మల్లిక కేశవన్ (55)కు అప్పగించే సమయంలో తాము పట్టుకున్నట్లు తెలిపారు.

## ఇక పెన్షన్‌లు రూ. 3 వేలు

◆ రేపు కాకినాడలో పెన్షన్లు పంపిణీ చేయనున్న సిఎం జగన్ ◆ 66 లక్షల మందికిపైగా లబ్ధి ◆ నేరుగా ఇంటివద్దకే పంపిణి: సిఎం జగన్

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అవ్వతాతలకు,ఒంటరి మహిళలకు, వితంతువులు,దివ్యాంగులకు ఎన్నికల వాగ్దానంగా వారికి అందిస్తున్న వైఎస్సార్ పెన్షన్ కానుక మొత్తాన్ని రూ.3000లకు పెంచామని సిఎం జగన్ తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ప్రభుత్వం పెన్షన్ కానుకగా రూ.2750ని అందించింది.జనవరి నెల నుంచి రూ.3000లు అందిస్తోంది. దేశ చరిత్రలోనే అత్యధికంగా 66,34 లక్షల మందికి సోమవారం నుంచి నూతన సంవత్సరకానుకగా ఈ మొత్తాన్ని అందించే కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భంగా సీఎం జగన్ పై సామాజిక మాధ్యమంగా ట్వీట్ చేస్తూ వీరితో పాటుగా కొత్తగా అర్హులైన 1,17,161 మందికి పెన్షన్ కార్డులను పంపిణీ చేస్తున్నారని తెలిపారు.ఎ.ఎప్పుడు లేని విధంగా మనం వాలంటీర్- సచివాలయ వ్యవస్థను గ్రామ స్థాయి నుంచి తీసుకుని వచ్చామన్నారు.ఆదివారమైనా,పండుగ రోజైన ఒకటో తారీఖును పెన్షన్ ఇంటి వద్దకే తీసుకుని వెళ్లి ఇవ్వగలిగే మార్పు తెచ్చామన్నారు.ఈ 55 నెలల కాలంలో ఈ మార్పును తీసుకుని రాగలిగామన్నారు. నేటి నుంచి 8వ తేది వరకు పెన్షన్లు పెంపు కార్యక్రమ అమలు అవుతుందన్నారు.మన ప్రభుత్వం రాకముందు ఎన్నికలకు రెండు నెలల ముందు వరకు రూ.1000మాత్రమే పెన్షన్ ఇచ్చేవారన్నారు. మనం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.2250లు చేసామన్నారు.రూ.3వేలకు పెంచుకుంటూ వచ్చామన్నారు.నెలకు రూ.400కోట్లు మాత్రమే గత ప్రభుత్వంలో సగటున పెన్షన్లుకోసం ఖర్చు చేసేవారన్నారు.ఇప్పుడు మనం రూ.1950కోట్లు ఖర్చు చేస్తున్నామ న్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పెన్షన్లు సంఖ్య 39లక్షలు,ఇప్పుడు 66లక్షలు అన్నారు. ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు.అర్హత ఉండి ఎవరైనా ఎక్కడైనా మిగిలిపోయిన సందర్భాల్లో వారికి పథకాలు వర్తింపు చేసే భైయాన్యువల్ కార్యక్రమం జనవరి 5న జరుగుతుందన్నారు,,ఈ కార్యక్రమం జరిగే లోపే దాదాపు 1,7లక్షల పెన్షన్లు జనవరి1వ తేది నుంచే ఇస్తారన్నారు. 66,34,లక్షల మందికి పెన్షన్లు రూపంలో రూ.1968 కోట్లపైగా అందుతాయన్నారు.మన ప్రభుత్వం విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచింది.ఈ సందేశం ప్రతి ఒక్కరికి చేరాలన్నారు.పెన్షన్ల పెంపు కార్యక్రమంలో భాగంగా జనవరి 3వ తేదిన కాకినాడలో తాను పాల్గొంటానన్నారు.

అవ్వా,తాతలు వేచిచూసే పరిస్థితి లేకుండా ఎప్పటి మాదిరిగా 1వ తేదిన అంటే ఈ నూతన సంవత్సరం రోజున కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు అందరు పెన్షన్ కానుక కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఎమ్మెల్యేలు ప్రతిమండలంలోకూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. దీనిపై షెడ్యూల్ చేసుకోవాలన్నారు.8 రోజుల పాటు పెంచిన పెన్షన్లతో ఫించన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు..పెన్షన్‌తో పాటు నా తరపున లేఖను కుడా లబ్దిదారులకు అందించాలన్నారు.జనవరిలో మూడు,ఫిబ్రవరిలో 1 మొత్తంగా నాలుగు ప్రధాన కార్యక్రమాలను చేస్తున్నామన్నారు. ఎక్కడా పొరపాట్లు లేకుండా ఈ మార్పుఎలా తీసుకుని రాగలిగామన్నది మొదటి కార్యక్రమంగా ప్రతి గడపకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.3వేలకు పెంచిన పెన్షనుల కార్యక్రమం నేడు సందడిగా ప్రారంభమైంది, ప్రతి నియోజకవర్గంలోను ఎంఎల్‌ఏలు, మంత్రులు, ఎంపీలు, ఎంపీపీలు, ఎంపిటీసీలు, జెడ్పీటీసీలు, నగర పాలక సంస్థల మేయర్లు, కార్పోరేటర్లు పురపాలక సంఘాల చైర్మన్లు,కౌన్సిలర్లు,సర్పంచి,వార్డు మెంబర్లు ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు.

## నేడు తెలుగు భాషా వైభవ శోభాయాత్ర

### ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 1, ప్రభాతవార్త:** రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభలు పురస్కరించుకుని జనవరి 2వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటలకు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పాఠశాలల, కళాశాలల విద్యార్థులచే ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నుండి పుష్కర్‌ఘాట్‌లోని శ్రీరాజరాజ నరేంద్రుల వారి విగ్రహం వరకు తెలుగు భాషా వైభవ శోభయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర శాశ్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల చైర్మన్ కెవివిఎస్ చైతన్య రాజు తెలిపారు. ఆంధ్ర శాశ్వత పరిషత్ చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ రాజరాజ నరేంద్రుల పట్టాభిషేక సహస్రాబ్ది నీరాజనంగా రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభలు-2024 రాజమహేంద్రవరంలో ఈనెల 5, 6, 7 తేదీల్లో నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ శోభాయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. శోభాయాత్రకు అధికసంఖ్యలో ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు అధికారులు హాజరుకానున్నారని తెలిపారు.

## 22 సాయంత్రం 5 రామజ్యోతులతో ప్రజలు ఐక్యత చాటాలి

### - కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**తిరుమల, జనవరి 1, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలో అనేక సమస్యల పరిష్కారంలో 2024లో భారతదేశం కీలకపాత్ర పోషించనుందని, ఈ నూతన ఆంగ్ల సంవత్సరం దేశానికి మరింత ప్రాధాన్యతతీసుకురానుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఇజ్రాయిల్-గాజా, ఉక్రెయిన్- రష్యా దేశాలకు సంబంధించిన విషయాలలోగానీ, ప్రపంచ వ్యాప్తంగా చోటుచేసుకుంటున్న రాజకీయ,ఆర్థిక, సామాజిక అంశాల నేపథ్యంలో మన దేశం పెద్దన్నలా వ్యవహరించే అవకాశం ఉందన్నారు. మనదేశ అభివృద్ధిలో కూడా,శక్తివంతమైన భారత్‌గా కావడానికి అందరూ సఖ్యతతో మెలగాలని ఆయన పిలుపునిచ్చారు.

మరో ప్రధానమైన 500 సంవత్సరాల కాలం నుండి ప్రపంచంలోని హిందువులు ఎదురుచూస్తున్న రామమందిరం సంబంధించి ఈ యేడాది అయోధ్యలో నిర్మించడం జరిగిందన్నారు. ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితంగా ఈ ఆలయం పునఃనిర్మాణం పనులు పూర్తికావచ్చాయని, ఈనెల 22వతేదీ ప్రారంభోత్సవం జరుపుకుంటుందన్నారు. ప్రతి ఒక్క హిందువు కూడా ఈనెల 22వతేదీ సాయంత్రం ప్రతి ఇంటా ఐదు రామజ్యోతులు వెలిగించి ,భక్తిని చాటాలని ఆయన మరోసారి విజ్ఞప్తి చేశారు. దేశంలోనేగాక ప్రపంచంలో ఉన్న ప్రతి హిందువు తమకు వీలున్నప్పుడల్లా అయోధ్యకు వెళ్లి రామమందిరం దర్శనం ≫2

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

**కంభం,జనవరి 1,ప్రభాతవార్త :** ప్రకాశంజిల్లాలోని బేస్తవారిపేటలో అమరావతి,అనంతపురం హైవే రోడ్డులో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బైకు బొలోరో వాహనం ఢీకొన్న సంఘటనలో ముగ్గురు యువకులు మృతిచెందారు. ఈ ప్రమాదం బేస్తవారిపేట మండలం చిటిచర్ల అడ్డరోడ్డు వద్ద సోమవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల మేరకు బేస్తవారపేట పంచాయతీ పాపాయిపల్లి గ్రామానికి చెందిన పవన్ (20), శ్రీనివాస్(21), రాహుల్(21) ఈ ముగ్గురు టీ త్రాగేందుకు పందిళ్లపల్లి సమీపంలోని టోల్‌ప్లాజావద్దకు ద్విచక్రవాహనంపై వెళుతున్నారు. ఈ క్రమంలో గిద్దలూరునుండి బేస్తవారిపేట వైపు వస్తున్న బొలోరో వాహనం వీరు ప్రయాణిస్తున్న బైకును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు బేస్తవారిపేట ఎస్సై నరిసింహారావు తెలిపారు.



సోమవారం శ్రీహరికోట నుంచి ఎక్స్‌పో శాట్ ఉపగ్రహంతో నింగికి దూసుకెళుతున్న పిఎస్ఎల్‌వి సి-58

## తొలిరోజే ఘనవిజయం 'ఎక్స్‌పోశాట్' కక్ష్యలోకి

### పిఎస్ఎల్‌వి సి-58 రాకెట్ ప్రయోగం సక్సెస్

### ఎక్స్‌రే కిరణాలు, రేడియేషన్‌ను అధ్యయనం చేసే ఉపగ్రహం

### నెలకో రాకెట్ ప్రయోగిస్తాం : ఇస్రో చైర్మన్ సోమనాథ్

పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి / శ్రీహరికోట



ఇస్రో చైర్మన్ సోమనాథ్

2024 నూతన సంవత్సరం ప్రారంభం రోజున భారత అంతరిక్ష పరిశోధన మరోసారి కీర్తికిరీటాన్ని అందుకుంది. అంతరిక్షంలో ఎక్స్‌పో శాట్ ఉపగ్రహం నిర్ణీత కక్ష్యలో ప్రవేశించింది. అమెరికా వారి నాసా తర్వాత ఇటువంటి ఉపగ్రహాన్ని తయారు చేసి విజయవంతంగా విడిచిపెట్టడం ఇస్రోకే సాధ్యమైంది. సోమవారం ఉదయం సరిగ్గా 9.10 గంటలకు శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం మొదటి ప్రయోగ వేదిక నుంచి పిఎస్ఎల్‌వి సి-58 రాకెట్‌ను శాస్త్రవేత్తలు విజయవంతంగా ప్రయోగించారు. ఎక్స్‌రే కిరణాల అధ్యయనం కోసం ముఖ్యంగా రేడియేషన్ స్థితిగతులు తెలుసుకోవడానికి ఎక్స్‌పో శాట్ ఉపగ్రహాన్ని ఇస్రో ≫2



ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

## అంగన్‌వాడీల ఆందోళన ఉధృతం

### సమస్యలు పరిష్కారమయ్యేదాకా ఆందోళన ఆగదన్న కార్యకర్తలు

### కొనసాగుతున్న మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడి

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్త ప్రతినిధి:** తమకు కనీస వేతనం నెలకు రూ.26వేలకు పెంచాలనే ప్రధానంశంతో పాటు పలుడిమాండ్లుతో దీర్ఘకాలికంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ఆందోళన నిర్వహిస్తున్నారు.తమ సమస్యలు పరిష్కరించేంత వరు ఆందోళన విరమించేది లేదని వారు స్పష్టం చేసారు.నేటికి ఆందోళన 21వరోజుకు చేరుకుంది. ప్రభుత్వం వారితో ఇప్పటికి నాలుగు పర్యాయాలు జరిపిన చర్చల్లో మిగతా డిమాండ్లుకు దాదాపు అంగీకరించింది. వేతనం విషయంలో సాధ్యం కాదని తెలిపింది.సమ్మెను సంక్రాంతి వరకు నిలిపివేసి,విధుల్లో చేరాలని సూచించింది.ఆ తరువాత వారి డిమాండ్లపై మరో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది. ఇందుకు అంగీకరించని అంగన్‌వాడీలు సమ్మెను ఉధృతం చేసారు. పలు జిల్లాల్లో మంత్రులు,ఎంఎల్ఏల ఇళ్లను ముట్టడించేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. మంత్రులు ఉషాశ్రీచరణ్,తానేటి వనిత, జోగి రమేష్, విడదల రజని ఇళ్లను ముట్టడించడానికి ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు తమ సర్వీసు చివరి నాటికి ఇప్పుడున్న రూ.50వేల లబ్ది పరిమితి నుంచి రూ.1 లక్షకు పెంచేందుకు,హెల్పర్లకు రూ.20వేల నుంచి రూ.40వేలకు నిర్ణయం తీసుకున్నట్లు విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. అంగన్‌వాడీ సహాయకులకు,కార్యకర్తలకు పదోన్నతికి గరిష్ట వయోపరిమితిని 45 ≫2

## అయినవారే కాదన్న అనాథలను అక్కున చేర్చుకున్న పోలీసులు

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** మారుతున్న కాలంలో సమాజంలో వచ్చిన పెదధోరణుల వల్ల అయినవారే కాదనడంతో అనేక మంది మతిస్థిమితం కోల్పోయి ఊరుకాని ఊళ్లకు చేరి అనాథలుగా మారుతుండగా వారిని పోలీసుల సహకారంతో స్వచ్ఛంద సంస్థలు ఆదరిస్తున్నాయి. ఇటువంటి ఉదంతమిది. తెలుగు రాష్ట్రాలకు చెం దినన లుగురు మహిళలు ఇలాంటి పరిస్థితుల్లోనే మతిస్థిమితం కోల్పోయి అనాథలుగా గుజరాత్ రోడ్లపై తిరుగుతుండగా అక్కడి మానవ్ జ్యోత్ అనే స్వచ్ఛంద సంస్థ చేర దీసి సపర్యలు అందించగా వారి ఆచూకి తెలిసింది. తమ కుటుంబ సభ్యులే తమను కాదని, సమీపంలోని రైల్వే స్టేషన్‌లో కనిపించిన రైల్లో ఎక్కించారని, దీంతో తాము మానసికంగా కృంగిపోయి ఇలా మారామని నలుగురు మహిళలు చెప్పారు. ఈ నలుగురిలో తెలంగాణకు చెందిన ఐశ్వర్య (55)తో పాటు ఎపికి చెందిన గోపు లక్ష్మి (48), స్వీటీ (45), నూరా (45) వున్నారు. ఈ నలుగురు చాలా కాలంగా గుజరాత్‌లో మతిస్థిమితం కోల్పోయి రోడ్లపై తిరుగుతుండగా అక్కడి మానవ్ జ్యోత్ అనే స్వచ్ఛంద సంస్థ చేరదీసి సపర్యలు చేసి వారిని పూర్వస్థితికి తెచ్చింది. అనంతరం వీరిని సొంత వూళ్లకు వారి కటుంబ సభ్యుల వద్దకు లేదా నగరంలోని ఏదైనా స్వచ్ఛం ద సంస్థకు పంపి ఆదరించాలని మానవ్ జ్యోత్ సంస్థ ప్రతినిధులు సిటీ కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డిని కోరారు. దీనికి స్పందించిన ఆయన నగర పోలీసు విభాగం ఆధ్వర్యంలోని మహిళా భద్రత విభాగం డిసిపి కవిత నేతృత్వంలో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి గుజరాత్‌కు పంపారు. ఈ బృందంలో సీనియర్ మహిళా జర్నలిస్టు గీత కూడా వున్నారు. కాగా ఈ బృందం గుజరాత్‌కు వెళ్లి మానవ్ జ్యోత్ సంస్థలో ఆశ్రయం పొందుతున్న ఐశ్వర్య, గోపు లక్ష్మి, స్వీటీ, నూరాలను సోమవారం నాడు హైదరాబాద్ తరలించారు. అనంతరం వీరిని నగరంలోని సయోధ్య హోం ఫర్ వుమెన్ అనే సంస్థకు తరలించారు. ప్రస్తుతం ఆ నలుగురు ఆరోగ్యంగానే వున్నారు. ఈ సందర్భంగా మహిళా భద్రత విభాగం డిసిపి కవిత మాట్లాడుతూ గుజరాత్‌లోని మానవ్ జ్యోత్ సంస్థలో మరికొందరు దక్షిణాది రాష్ట్రాల వారు అనాథలుగా వున్నారని, తెలుగు రా ష్ట్రాలకు చెందిన వారిని సిటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు తాము హైదరాబాద్‌కు తీసుకువచ్చి మరో హోంలో ఆశ్రయం కల్పించామని తెలిపారు.

# అయోధ్య రామమందిరానికి బాలరాముని విగ్రహం ఎంపిక



**అయోధ్య,జనవరి 1:** అయోధ్యలోనిర్మించే రామమందిరంలో బాలరాముని విగ్రహాన్ని ఎంపికచేసారు. మూడు విగ్రహాల్లో 51 అంగుళాలు ఉన్న రాముని శ్యామవర్ణ (నీలిరంగు) విగ్రహాన్ని ఆలయ కమిటీ ఖరారుచేసింది. ఎంపికచేసిన ఈ విగ్రహాన్ని అరుణ్‌యోగిరాజ్, కెవల్ శిల్పులు తయారుచేసారు. అయోధ్య రామమందిరంలో ప్రతిష్టించే రాముని విగ్రహాన్ని ఎంపికచేయడానికి శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు సమావేశంలో ఓటింగ్ జరిగింది. ప్రత్యేక శిల్పులు రూపొందించిన మూడు నమూనాల్లో ఒకవిగ్రహాన్ని ఎంపికచేసారు. ఇందులో బాలరాముని శ్యామవర్ణ విగ్రహం ఎక్కువ ఓట్లు పొందిన అత్యుత్తమ విగ్రహంగా నిలిచింది. ఈ విగ్రహాన్నే గర్భగుడిలోప్రతిష్టించనున్నారు. ఓటింగ్‌లో బాలరాముని మూడు విగ్రహాలను ప్రదర్శించారు. ఇందుకు 51 అంగుళాలు ఉన్న ఐదేళ్ల రాముని విగ్రహాలను శిల్పులు రూపొందించినట్లు ట్రస్టు కార్యదర్శి చంపత్‌రాయ్ తెలిపారు. బాలరాముని దైవత్వం కళ్లకు కట్టినట్లు కనిపించే విగ్రహాన్ని ఎంపికచేసినట్లు ఆయన చెప్పారు.ఏడురోజులపాటుజరిగే పవిత్రోత్సవం జనవరి 16వ తేదీ ప్రాయశ్చిత్త కార్యక్రమంతో ప్రారంభం అవుతుంది. ఈ వేడుకలో బాలరాముని విగ్రహం ఊరేగింపు ఉంటుంది. ఆహార స్నానాలు, పూజలు, అగ్ని ఆచారాలు వరుసగా ఉంటాయి. జనవరి 22న ఉదయం పూజతర్వాత మధ్యాహ్నం పవిత్రమైన మృగశిర నక్షత్రాన బాలరాముడి మందిరంలో కొలువుదీరనున్నాడు.



సోమవారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను సన్మానిస్తున్న రాష్ట్ర సమాచార చీఫ్ కమిషనరు ఆర్.మహబూబ్ భాష, సహచర కమిషనర్ ఐలాపురం రాజా

## ఆందోళన ఉధృతం

≫ యేళ్లనుంచి 50 యేళ్లకు పెంచేందుకు అంగీకరించినట్లు తెలిపింది.వారి పదవి విరమణ గరిష్ట వయోపరిమితిని 62 యేళ్లకు పెంచినట్లు తెలిపారు.వారికి టీఏ,డీఏలను రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుంచి విడుదలచేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వేతనం రూ.11,500లు ఇవ్వడంతో పాటుగా అనేక రకాల ప్రోత్సాహన్ని అందిస్తున్నట్లు వివరించారు.వారు సమ్మె చేయడం వలన బడులు, బలహీనవర్గాలకు చెందిన పిల్లలకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. సమ్మె విరమించాలని విజ్ఞప్తి చేసారు.

## ఐక్యత చాటాలి

≫ చేసుకోవాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. 2024 నూతన సంవత్సరంలో దేశంలోనేకాక, ప్రపంచంలోని హిందువులందరూ సంతోషంగా ఉండాలని, అంతా శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఆంగ్ల నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా సోమవారం ఉదయం కుటుంబసమేతంగా తిరుమలకు చేరుకున్న ఆయన ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సు లందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 6 ప్రత్యేక సేవలు

≫ చికిత్సను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వచ్చామన్నారు.అయితే ఈ సేవలను సామాజిక వైద్యకేంద్రాలు,ఏరియా ఆస్పత్రుల్లోను లభించే విధంగా చర్యలు చేపట్టామన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్యం మరింత చేరువ కానుందన్నారు. అర్ధరాత్రో అపరాత్రో పేషెంటు వెళితే ఎవరూ అందుబాటులో లేరన్న విమర్శలకు ఇక తావుండదన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 24 గంటలు పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్ర 4 గంటల వరకు ఔట్‌పేషెంటు సేవలు అందుబాటులో ఉంటాయి. ఆ తర్వాత ఎవరైనా అత్యవసర పరిస్థితుల్లో వస్తే డాక్టర్‌కు ఫోన్ చేస్తే పది నిముషాల్లో ఆస్పత్రికి చేరుకుంటారు. గతంలో ప్రతికుటుంబానికి ఒక వైద్యుడు అన్నట్లుగా పరిస్థితులు ఉండేవన్నారు.గ్రామాల్లో కుటుంబ వైద్యులు(ఫ్యామిలీడాక్టర్స్) కాన్సెప్ట్ అమలులోకి తీసుకుని వచ్చినట్లు వెల్లడించారుఈ వ్యవస్థలో .ప్రతి రెండు వేల కుటుంబాలకు ఒక వైద్యుడు బాధ్యుడుగా ఉంటారు. కేరళ, తమిళనాడు తరహాలో ప్రజారోగ్య వ్యవస్థను పూర్తిగా బలోపేతం చేసే దిశగా చర్యలు అమలు చేస్తున్నట్లు వివరించారు.. ప్రతి పిహెచ్‌సిలోను ఇద్దరు వైద్యులు ఉండేలా నియామకాలు పూర్తయ్యాయన్నారు. ఇందుకు సంబంధించి వైద్యఆరోగ్యశాఖ కమీషనరేట్ పరిధిలో స్పందించాలన్నారు.46వేలకుపైగా వైద్యరంగంలో ఉద్యోగాలను కల్పించడంతో పాటుగా,భారీ స్పెషలిస్టువైద్యులను నియమించామన్నారు.ఇంకా ఎక్కడైనా ఖాళీలు ఉంటే భర్తీ చేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు .కచ్చితంగా వైద్యులు, వైద్యఆరోగ్య సిబ్బంది ఆస్పత్రులకు హాజరు కావాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోగాని,ఆరోగ్య వికాస కేంద్రాల్లోగాని ఫీడ్‌బ్యాక్ సరిగ్గా లేదని వస్తే ఎవ్వరిని ఉపేక్షించవద్దన్నారు.గ్రామీణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో వైద్య సేవలతో పాటు రక్తపరీక్షలుతో పాటు ఎక్స్‌రే,స్కాన్ వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు తెలిపారు.ఈ దిశలో అత్యాధునీక సదుపాయాలతో ప్రతి ఆరోగ్యకేంద్రంలో ల్యాబ్‌లు ఏర్పాటు జరుగుతుందన్నారు.ల్యాబ్‌లో పరీక్షా ఫలితాలు వచ్చిన వెంటనే అక్కడే చేసి వైద్యం చేస్తారన్నారు. రాత్రిపూట వైద్యానికి వస్తే డాక్టర్‌కు ఫోన్ చేస్తే వచ్చేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్‌నర్సులు అందుబాటులో ఉంటారన్నారు.. ప్రాథమిక వైద్యానికి సంబందించిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుతామన్నారు. ఇకమీదట ఆదివారం మినహా ఆరు రోజులు మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అసంక్రమితవ్యాధులకు ఔట్‌పేషెంటు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్ వ్యాధులకు ఈ క్లీనిక్‌లు పనిచేస్తాయి. వ్యాధి తీవ్రతను బట్టి రిఫరల్ విధానం అంటే పెద్దాస్పత్రులకు పంపించే ఏర్పాట్లు జరుగుతాయి. ఈ వ్యాధులకు మందులన్నీ రోగులకు ఉచితంగా ఇస్తారన్నారు, ఇప్పటివరకు పిహెచ్‌సీల్లో ప్రాథమిక వైద్యమే (ఎంబిబిఎస్ డాక్టరు చేసే వైద్యమే) లభించేది. ఇకమీదట ఆరు రకాల స్పెషాలిటీ వైద్య సేవలు అందించనున్నారు. ఇఎన్‌టి, డెంటల్, కంటిజబ్బులు, మెంటల్ హెల్త్, గేరియాట్రిక్, గైనకాలజీ సేవలు అందిస్తారన్నారు. ఒక్కో స్పెషాలిటీకి ఒక్కోరోజు చొప్పున ఆరు రోజులు ఆరుగురు స్పెషలిస్టు డాక్టర్లు ఔట్‌పేషెంట్ సేవలు అందిస్తారు. వ్యాధి తీవ్రతను బట్టి ఈ డాక్టరే పెద్దాస్పతికి రిఫర్ చేస్తారు.

## మద్యం అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ ఎఎస్ఐ

**గురజాల (పల్నాడుజిల్లా), జనవరి 1,ప్రభాతవార్త:** మద్యం నిల్వలను అక్రమంగా తరలిస్తూ ఒక ఏఎస్ఐ పట్టుబడ్డారు. పల్నాడుజిల్లా దాచేపల్లి పరిధిలో ఈ సంఘటన చోటుచేసుకుంది.. నూతన సంవత్సర వేడుకల వేళ దాచేపల్లి మండలం పొందుగుల చెక్‌పోస్ట్ వద్ద ఆదివారం పొద్దుపోయాక పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. గురజాల పోలీసు స్టేషన్‌కు చెందిన ఎఎస్ఐ స్టాలిన్‌తోపాటు మరో ఇద్దరు తెలంగాణకు చెందిన మద్యంను తరలిస్తూ తనిఖీల్లో పట్టుబడ్డారు.. నిందితుల నుంచి42 మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు ముగ్గురుపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

## రాజ్‌భవన్‌లో న్యూఇయర్ వేడుకలు

**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజ్‌భవన్‌లో సోమవారం నిరాడంబరంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి .గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్‌ను పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు అధికారులు స్వయంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, పుష్పగుచ్ఛాలను అందించారు. చిరు సత్కారం చేసారు.గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మనిషి ఆశాజీవన్నారు. జీవన పోరాటంలో అనేక ఆటుపోటులుంటాయని వాటిని సమర్ధవంతంగా ఎదుర్కోవాలన్నారు. ఆలోచిస్తే ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందన్నారు. ప్రతి వ్యక్తి సామాజిక అభ్యున్నతి తన హక్కుగా ధర్మంగా స్వీకరించాలన్నారు. లక్ష్యం ప్రతిమనిషికి ముఖ్యమన్నారు. రాష్ట్ర సమాచార చీఫ్ కమీషనరు ఆర్.మహబూబ్ భాష, సహచర కమీషనర్ ఐలాపురం రాజా గవర్నర్‌ను సముచిత రీతిన సత్కరించారు.

# జార్ఖండ్ సిఎంగా సోరెన్ సతీమణి ఖాయం

## బిజెపి ఎంపి నిషికాంత్ దూబే

**రాంచి, జనవరి 1:** జార్ఖండ్‌ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ త్వరలోనే రాజీనామాచేస్తారని, ఆయన భార్య కల్పన ముఖ్యమంత్రిగా రానున్నారని బిజెపి ఎంపి నిషికాంత్ దూబే సంచలన వ్యాఖ్యలు చేసారు. జార్ఖండ్ ముక్తిమోర్చా ఎమ్మెల్యే సర్ఫరాజ్ అహ్మద్ రాజీనామాచేయడం ఆపై వెనువెంటనే ఆమోదం పొందిన సంఘటనకు సంబంధించి బిజెపి ఎంపి స్పందించారు. గాండే నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న అహ్మద్ రాజీనామాకు వ్యక్తిగ కారణాలే అని చెప్పినా అంతర్గతంగా మరింత ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఏనిమిషంలో అయినా ఇడి అధికారులు తనను అరెస్టుచేయవచ్చని సోరెన్ భయపడుతున్నారని అందువల్లనే తన భార్యకు ముఖ్యమంత్రి పగ్గాలు అందించాలనినిర్ణయించుకున్నట్లు నిషికాంత్ దూబే అంచనావేసారు. కొత్తసంవత్సరం సోరెన్ కుటుంబానికి కొంత బాధకలిగిస్తుందని, సర్ఫరాజ్ అహ్మద్ రాజీనామాచేసారని, తర్వలోనే హేమంత్‌సోరెన్‌జీ కూడా తన పదవికి రాజీనామా చేస్తారని, ఆయన భార్య కల్పనాసోరెన్‌జీ తదుపరి సీఎంగా బాధ్యతలు స్వీకరిస్తారని అన్నారు. జార్ఖండ్ గవర్నర్ ఈ వనయవహారంలో న్యాయ సలహా తీసుకోవాలని, జార్ఖండ్ అసెంబ్లీ 2019 డిసెంబరు 27వ తేదీ ఏర్పాటయిందని, సర్ఫరాజ్ అహనమద్ డిసెంబరు 31వ తేదీ రాజీనామా చేసారని, ఎన్నికలు ఏడాదిలోపు నిర్వహించడానికి వీలులేదని బిజెపి కూడాప్రకటించింది. జార్ఖండ్ ముక్తి మోర్చా ఒక్క సోరెన్‌కుటుంబానికి మాత్రమే పరిమితం కాదని, శిబుసోరెన్‌పార్టీ అని అన్నివర్గాలకు చెందినపార్టీ అన్నారు. ఎమ్మెల్యే రాజీనామాతో ఏర్పడిన ఖాళీకి ఉప ఎన్నికజరిగితే ఎన్డీయే సులువుగా గెలుస్తుందని అన్నారు. ఇడి అధికారులు తాజాగా ఏడోసారి తనకు సమన్లు జారీచేయడంపై సోరెన్ సుప్రీం కోర్టును ఆశ్రయించినా ఆయన పిటిషన్లను తిరసనకరించింది. విపక్ష నాయకులను టార్గెట్‌చేసి సార్వత్రిక ఎన్నికల్లో వారిని నిస్సత్తువ చేసేందుకు దర్యాప్తు సంస్థలను వినియోగిస్తోందని సోరెన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకూ ఇడిఅధికారులు 14 మందిని అరెస్టుచేసారు.

# సిఎం జగన్‌కు సిఎస్, డిజిపి
# నూతన సంవత్సర శుభాకాంక్షలు



సిఎం జగన్‌కు కేక్ తినిపిస్తున్న సిఎస్ జవహర్ రెడ్డి

**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి జగన్‌ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి కలుసుకుని ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు.ఈ సందర్భంగా సంక్షేమ కార్యక్రమాలపై సిఎస్ జవహర్‌రెడ్డితో సిఎం జగన్ కొద్దిసేపు మాట్లాడారు. అనుసరణగా డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, సిఎం జగన్మోహనరెడ్డిని కలుసుకున్నారు.నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఆయన స్వయంగా ముఖ్యమంత్రి నివాస గృహానికి వెళ్లి న్యూయర్ గ్రీటింగ్స్ తెలిపి పుష్ప గుచ్ఛాన్ని అందజేసారు.డీజీపీతో సహా పలువురు పోలీసు అధికారులు ముఖ్యమంత్రిని కలుసుకుని నూతన సంవత్సరాభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఈ నూతన సంవత్సరం ప్రజలందరికి మంచి జరగాలని కోరుకుంటున్నానని తెలిపారు. అనేక సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం నాంది పలుకుతుందన్నారు. వాటిని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సహకరించాలని కోరారు.

ముఖ్యంగా పోలీసు శాఖ శాంతి భద్రతల నియంత్రణలో మరింత బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అత్యవసర సందర్భాలో వినియోగానికి అందుబాటులోకి తీసుకుని వచ్చిన తక్షణ స్పందన వాహనాలను సద్వినియోగం చేయాలన్నారు.స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాల నియంత్రణకు దిశ చట్టంపరిధిలో మరింత కృషి చేయాలన్నారు.

# 'ఎక్స్‌పోశాట్' కక్ష్యలోకి

≫ రూపొందించింది. ఎక్స్‌రే పొలారి మీటర్ శాటిలైట్‌గా శాస్త్రవేత్తలు దీన్ని పేర్కొన్నారు. పిఎస్‌ఎల్‌వి సి-58 రాకెట్ ఆ సిరీస్‌లో 60వది. శాస్త్రవేత్తల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈసారి కూడా గురితప్పని రాకెట్‌గా గుర్తింపుపొందింది. ముందుగా శాస్త్రవేత్తలు నిర్దేశించినట్లుగానే 22 నిమి షాలకు 20 సెకన్ల ముందే ఈ ఉపగ్రహం నిర్ణీత కక్ష్యను చేరుకుంది. అంతరిక్షంలో ఉపగ్రహం ప్రవేశించిన ఆర్బిట్ ఖచ్చితంగా ఉండటం విశేషం. షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి పెద్ద తెరలపై వీక్షిస్తున్న శాస్త్రవేత్తలు ఎక్స్‌పోశాట్ ఉపగ్రహం దిగిన క్షణాలను ఆన్‌బోర్డు కెమెరా అందించిన దృశ్యాలను వీక్షించారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఎక్స్‌పో శాట్ ఉపగ్రహ ప్రవేశం తర్వాత వడివడిగా సహచర శాస్త్రవేత్తల వద్దకు వచ్చి అభినందనలు అందుకున్నారు. ఇదిలావుంటే పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్‌ఎల్‌వి) రాకెట్ల రూపకల్పన తర్వాత 30 ఏళ్ల వ్యవధిలో ఇప్పటికి 60 ఈ తరహా రాకెట్లు ఇస్రో ప్రయోగించింది. ఈసారి పిఎస్‌ఎల్‌వి డిఎల్ తరహాలో కేవలం రెండు అంటే ద్యూయల్ స్ట్రాపాన్ బూస్టర్లతో రాకెట్‌ను రూపొందించారు. ప్రయోగ సమయాన పిఎస్‌ఎల్‌వి సి-58 రాకెట్ 44.4 మీటర్ల ఎత్తు, 260 టన్నుల బరువు కలిగి ఉంది. నాలుగు దశలతో నిర్మించిన ఈ రాకెట్ ఏ దశలోనూ వేగం తగ్గకుండా ప్రయాణించింది. హీట్ షీల్డ్ విడిపోయిన తర్వాత కొద్దిసేపు శాస్త్రవేత్తల ముఖాలలో ఉత్కంఠ కనిపించినప్పటికీ ఆ తర్వాత ఒక్కో దశలోనూ విజయవంతంగా ఈ రాకెట్ దూసుకెళ్లింది. భూమికి 650 కిలోమీటర్ల ఎత్తులో ఈ రాకెట్ ఉపగ్రహాన్ని విడిచిపెట్టింది. ఎక్స్‌పో శాట్ ఉపగ్రహం బరువు 469 కిలోలు కాగా, బెంగళూరులోని యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో దీనిని రూపొందించారు.

**పిఓఇఎంతో మరో 9 పేలోడ్లు**

పిఎస్‌ఎల్‌వి సి-58 రాకెట్ ప్రయోగ లక్ష్యం ఎక్స్‌పో శాట్‌ను నిర్ణీత అంతరిక్ష కక్ష్యలో చేర్చడం ప్రధానమైనది అయినప్పటికీ మరో తొమ్మిది సూక్ష్మమైన పేలోడ్లను కూడా ఇందులో ప్రయోగించారు. అయితే అవి రాకెట్ నాలుగో దశలో అమర్చారు. ప్రయోగం విజయవంతమైన తర్వాత ఈ నాలుగో దశ క్రమేణా మరో అంతరిక్ష కక్ష్యకు చేరుకునేలా ఇస్రో పిఎస్‌ఎల్‌వి ఆర్బిటల్ ప్లాట్‌ఫారంను ఏర్పాటు చేసింది. అయితే ఈ ద్రవ ఇంధనం కలిగిన నాలుగో దశ ఎంత వేగంతో పయనిస్తోందో ఎప్పటికి నిర్ణీత కృత్రిమ కక్ష్యలోకి ప్రవేశిస్తుందన్నది ఇప్పటికీ తేలలేదు. ఇస్రో ఛైర్మన్‌కూడా నాలుగో దశలో ఉన్న తొమ్మిది పేలోడ్లు క్షేమంగా పనిచేస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనతో ఉన్న శాస్త్రవేత్తలూ ప్రయోగం అనంతరం జరిగిన మీడియా సమావేశంలో సోమవారం మధ్యాహ్నానికే రెండుసార్లు భూకేంద్రాల నుంచి నాలుగో దశను నియంత్రించామని, అది క్రమేణా భూమికి 350 కిలోమీటర్ల దూరంలోని కృత్రిమ ప్లాట్‌ఫారంలో ఉండి పనిచేస్తుందని చెప్పారు. భారత శాస్త్రవేత్తలు రూపొందించిన ఎక్స్‌పో శాట్ ఉపగ్రహం ఐదేళ్ల పాటు అంతరిక్షం నుంచి ఖగోళ అధ్యయనం చేస్తుంది. మిగిలిన తొమ్మిది పేలోడ్లు కూడా కొన్ని నెలలపాటు వాటిలో ఉన్న ఇంధనాన్ని బట్టి పనిచేస్తాయి. ఇందులో ఇస్రోకు చెందిన విఎస్‌ఎస్‌సి, పిఆర్‌ఎల్, ధ్రువస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎల్‌బిఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఫర్ ఉమన్, కెజె సోమాయిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, ఇన్‌స్పిక్ట్ సిటీ స్పేస్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, టేక్ మి టు స్పేస్, బెలాట్రిక్స్ ఏరో స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు రూపొందించాయి. శ్రీహరి కోటలో సోమవారం నూతన సంవత్సరం రోజున రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంతో శాస్త్రవేత్తలు మరింత ఉత్సాహంతో కనిపించారు. అక్కడ వీక్షకుల గ్యాలరీ నుంచి 5వేల మందికి పైగా ఈ రాకెట్ ప్రయోగాన్ని దగ్గరగా చూసి ఆనందించారు. మంచు ప్రభావం నూతన సంవత్సరం తొలిరోజు కావడం వల్ల ముందుగా దరఖాస్తు చేసుకున్న ఉత్సాహవంతులు కూడా కొంత వెనక్కి తగ్గడంతో వీక్షకుల సంఖ్య ఈ సారి కొంచెం తగ్గింది.

## వారం - వర్జ్యం

తేది : 02-01-2024, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
బ.షష్ఠి సా.5.11, పుబ్బ ఉ.11.41
వ.రా.7.48-9.37, దు.ఉ.8.58-9.42
2) రా.10.19-11.03, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం ఉ.7.30-8.30
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** విలువైన వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి.

**వృషభం :** రాజకీయ, సినిమా రంగాలలోని వారు అనూహ్యమైన అవకాశాలు పొందుతారు.

**మిథునం :** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. విద్యార్థులకు అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**కర్కాటకం :** కోర్టు కేసుల నుండి బయటపడతారు. ఇంటి నిర్మాణ ఆలోచనలు ముమ్మరం చేస్తారు.

**సింహం :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. శుభవార్తలు వింటారు. దైవదర్శనం.

**కన్య :** కాంట్రాక్టులు దక్కుతాయి. సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు.

**తుల :** ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృశ్చికం :** ఉద్యోగాలలో చికాకులు ఎదురైనా అధిగమిస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు

**ధనుస్సు :** కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. ఇంటా బయటా అనుకూలం.

**మకరం :** చిరకాల సమస్యల నుండి బయటపడతారు. జీవితభాగస్వామి సలహాతో నూతన వ్యాపారం ప్రారంభిస్తారు.

**కుంభం :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో చాలా జాగ్రత్త అవసరం. ఆహ్వానాలు అందుతాయి.

**మీనం :** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. రాజకీయ రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోల, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:01/01/24

DAY - SINGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 419156
2nd Prize Rs.7000/- 35475
3rd Prize Rs.3500/-
03105 36960 43218 53161 55044
61910 73508 86921 87584 99940
4th Prize Rs.200/-
2556 4029 4666 4964 6209 7000 7567
7978 8656 9080
5th Prize Rs.100/-
0084 0880 2794 3286 4552 5029 6358
7198 7683 8858
6th Prize Rs.50/-
0148 1902 3134 4803 6410 7602 9211
0182 1928 3244 4828 6471 7623 9306
0247 1987 3395 4923 6590 7648 9345
0376 2062 3438 5050 6647 7919 9551
0601 2090 3577 5146 6867 7984 9591
0625 2106 3825 5188 6923 8070 9642
0678 2206 3901 5288 6936 8184 9700
0892 2288 3941 5427 7250 8248 9901
1060 2363 3949 5482 7272 8447 9946
1148 2373 3997 5581 7285 8662 9990
1452 2468 4092 5654 7317 8781
1541 2605 4367 5662 7349 8986
1569 2892 4412 5969 7355 9043
1578 2938 4479 6328 7375 9125
1645 3116 4776 6376 7392 9133

DAY - KUIL SERIES Dr No:220
1st Prize Rs.100000/- 236763
2nd Prize Rs.7000/- 46424
3rd Prize Rs.3500/-
09473 22967 31607 40047 44496
49734 61665 64081 74772 95689
4th Prize Rs.200/-
1741 3469 3627 5278 6250 6668 7310
7801 8171 9949
5th Prize Rs.100/-
0340 0763 1806 2520 4728 5225 6798
8071 8434 9645
6th Prize Rs.50/-
0109 1333 2644 4325 6034 7981 9361
0150 1349 2677 4424 6217 7989 9411
0226 1400 2802 4425 6403 8063 9573
0291 1477 2952 4491 6505 8096 9633
0342 1495 3098 4749 6539 8108 9634
0590 1768 3257 4804 6625 8228 9795
0750 1776 3381 4923 6842 8302 9804
0873 1812 3383 5053 6844 8352 9807
0917 1815 3612 5268 6982 8436 9819
0942 2003 3616 5336 7287 8611 9913
0947 2235 3633 5469 7361 8638
0960 2289 3686 5549 7433 8998
1013 2291 4036 5611 7482 9035
1122 2313 4118 5662 7515 9162
1150 2486 4155 5858 7609 9277

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:01/01/24

DAY - ROSA SERIES Dr No:220
1st Prize Rs.100000/- 653379
2nd Prize Rs.7000/- 58363
3rd Prize Rs.3500/-
02839 11803 20929 35826 45562
49542 52216 69492 92062 95734
4th Prize Rs.200/-
0476 1959 3496 3642 4110 4612 4845
5638 8833 9759
5th Prize Rs.100/-
0560 2479 2825 2829 6595 7971 8312
8530 8797 9918
6th Prize Rs.50/-
0031 1639 3082 4366 5918 7549 9375
0253 1742 3201 4380 5945 7623 9463
0327 1761 3364 4435 6111 7833 9464
0506 1844 3397 4809 6397 7912 9540
0517 1892 3449 5060 6459 8067 9561
0707 2267 3719 5124 6496 8103 9722
0891 2309 3777 5195 6559 8525 9741
0983 2354 3862 5284 6615 8624 9830
1181 2511 3944 5367 6634 8655 9831
1265 2794 3999 5415 6838 8762 9985
1313 2936 4140 5557 6846 8881
1317 3019 4198 5646 6969 8921
1402 3030 4228 5692 7338 9152
1490 3038 4237 5722 7481 9190
1587 3070 4280 5726 7548 9349

DAY - DEAR SERIES Dr No:220
1st Prize Rs.100000/- 176506
2nd Prize Rs.7000/- 30432
3rd Prize Rs.3500/-
11528 13217 22115 36140 39504
40000 42099 44861 48710 73562
4th Prize Rs.200/-
1674 1676 2548 3086 3485 4311 6510
6663 8712 9087
5th Prize Rs.100/-
1991 2664 2860 3267 4243 5025 6373
7134 8045 9549
6th Prize Rs.50/-
0058 1558 2887 4464 5793 8067 8801
0199 1582 3087 4466 5864 8072 8820
0237 1588 3118 4599 5929 8183 8834
0275 1591 3273 4721 5998 8228 8844
0451 1628 3482 4760 6248 8238 9114
0646 1935 3715 4779 6340 8268 9497
0889 2040 3782 5016 6344 8320 9749
0970 2476 3855 5092 6500 8430 9834
0995 2531 3860 5098 6603 8472 9981
1145 2553 3881 5141 6908 8543 9996
1218 2591 3884 5145 7292 8593
1292 2789 3890 5294 7348 8624
1312 2793 3990 5537 7485 8645
1318 2796 4153 5547 7911 8690
1323 2848 4450 5726 7954 8719

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:01/01/24

DAY - THANGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 359280
2nd Prize Rs.7000/- 84713
3rd Prize Rs.3500/-
01325 04680 05255 06928 46079
58845 60877 61404 82656 85988
4th Prize Rs.200/-
1269 4481 4612 5515 5929 6253 6619
6754 7862 8775
5th Prize Rs.100/-
0638 0764 1843 8303 8427 8634 8636
8864 9014 9800
6th Prize Rs.50/-
0075 1639 3070 4120 5767 8070 9242
0110 1668 3177 4123 5940 8207 9301
0437 1680 3241 4371 6131 8280 9457
0740 1703 3289 4436 6355 8372 9471
0821 2109 3355 4530 6461 8639 9511
0846 2168 3429 4570 6479 8689 9537
0851 2266 3487 4662 6846 8748 9614
0855 2379 3561 4759 6880 8817 9617
0886 2530 3568 4841 6891 8926 9691
1111 2552 3606 5141 7306 8988 9852
1274 2590 3695 5589 7442 9021
1354 2620 3769 5610 7481 9031
1408 2864 3913 5636 7557 9058
1417 2900 3918 5702 7785 9094
1552 2952 4029 5764 8063 9165

DAY - VAIRAM SERIES Dr No:79
1st Prize Rs.50000/- 725298
2nd Prize Rs.7000/- 70693
3rd Prize Rs.3500/-
06625 20132 29638 63738 74358
74655 74763 91464 92243 98648
4th Prize Rs.200/-
0774 2839 3749 4558 5140 5528 8197
8519 9090 9823
5th Prize Rs.100/-
4958 5950 6316 7022 8537 8723 8998
9332 9734 9817
6th Prize Rs.50/-
0027 1247 2662 4387 6322 7586 9086
0030 1301 2786 4517 6344 7625 9177
0203 1323 3112 4576 6347 7660 9288
0435 1527 3128 4694 6463 7880 9413
0454 1591 3273 4770 6464 8029 9481
0466 1633 3395 4890 6549 8144 9572
0488 1852 3484 5049 6620 8228 9683
0538 1909 3619 5246 6746 8374 9730
0580 2008 3737 5373 7290 8491 9801
0770 2177 3876 5403 7305 8590 9952
0881 2228 3922 5480 7325 8602
0911 2259 3970 5812 7351 8854
0971 2320 4079 5947 7353 8978
1135 2450 4180 6270 7473 9016
1173 2488 4241 6296 7490 9038

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:01/01/24

DAY - NALLANERAM SERIES Dr No:220
1st Prize Rs.50000/- 914343
2nd Prize Rs.7000/- 17015
3rd Prize Rs.3500/-
05753 15397 16454 26301 46697
47821 55277 55324 83058 90007
4th Prize Rs.200/-
0630 0840 4033 5625 7188 7775 7953
8824 8855 9650
5th Prize Rs.100/-
1359 2410 3330 4046 5402 5931 6610
7635 8866 9143
6th Prize Rs.50/-
0192 2067 3506 4822 6566 7874 9219
0237 2170 3615 4855 6683 7946 9331
0411 2203 3710 4913 6728 7979 9472
0591 2222 3722 5134 6759 7999 9506
0620 2539 3762 5334 6790 8032 9527
0837 2584 3765 5518 6897 8034 9535
0846 2725 3816 5831 6899 8058 9542
0935 2761 3911 6051 7214 8122 9595
1099 2849 4150 6104 7265 8242 9856
1481 3029 4344 6130 7293 8560 9962
1526 3040 4498 6224 7307 8719
1722 3080 4508 6274 7457 8970
2002 3255 4541 6331 7653 9003
2043 3395 4647 6412 7700 9026
2048 3424 4658 6443 7753 9191

DAY - MANI SERIES Dr No:79
1st Prize Rs.50000/- 893180
2nd Prize Rs.7000/- 18183
3rd Prize Rs.3500/-
15499 16351 22791 40609 57003
72926 81153 90559 92920 93316
4th Prize Rs.200/-
0951 3515 4670 5281 7196 7228 7864
8277 9083 9728
5th Prize Rs.100/-
1686 2173 2564 3008 3790 4238 6278
7426 8187 9907
6th Prize Rs.50/-
0148 2118 3884 5083 6900 8132 9390
0395 2161 3886 5150 6937 8251 9548
0553 2483 4168 5187 6989 8252 9590
0711 2559 4292 5226 7039 8296 9631
0758 2740 4437 5266 7175 8311 9651
0953 2765 4448 5483 7215 8358 9689
1163 2921 4501 5896 7321 8423 9761
1322 2924 4515 5903 7484 8434 9783
1611 2977 4619 6107 7659 8587 9811
1777 3051 4643 6301 7732 8997 9957
1820 3210 4783 6381 7783 9174
1891 3229 4900 6497 7820 9182
1892 3551 4914 6644 7849 9272
1933 3706 4933 6703 7911 9334
1945 3816 4963 6837 7990 9384

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:01/01/24

DAY - KUMARAN SERIES Dr No:220
1st Prize Rs.50000/- 553704
2nd Prize Rs.7000/- 45712
3rd Prize Rs.3500/-
04434 20980 25090 35862 45624
53737 68482 74913 79903 99104
4th Prize Rs.200/-
0629 1204 2306 2979 3407 3555 3685
3841 7082 8894
5th Prize Rs.100/-
0095 1070 1305 1312 1663 1673 7812
7933 8923 9561
6th Prize Rs.50/-
0281 2137 3861 5027 6066 7160 8856
0339 2145 3971 5048 6246 7173 8905
0360 2220 4177 5195 6270 7245 8984
0442 2405 4208 5221 6330 7594 9024
0449 2472 4238 5229 6368 7674 9278
0559 2484 4341 5261 6423 7830 9342
0650 2721 4401 5297 6542 7894 9502
1180 2899 4420 5490 6683 7899 9756
1250 2948 4649 5580 6890 8094 9780
1437 2986 4681 5672 6927 8147 9985
1706 2995 4734 5686 6933 8177
1785 3083 4864 5907 6943 8385
1925 3285 4876 5916 6949 8440
1929 3580 4887 5989 6991 8593
2107 3754 4974 6051 7147 8777

DAY - VISHNU SERIES Dr No:220
1st Prize Rs.50000/- 968478
2nd Prize Rs.7000/- 62346
3rd Prize Rs.3500/-
07503 09205 51890 59578 67412
68975 71803 84506 87459 98301
4th Prize Rs.200/-
0664 1058 1671 2049 4957 5492 6938
7007 8589 8725
5th Prize Rs.100/-
0560 1189 2646 4277 5232 5810 7059
8519 8652 9298
6th Prize Rs.50/-
0072 1069 2229 3511 4928 6726 9005
0075 1132 2287 3514 5006 6833 9025
0085 1148 2344 3562 5132 6881 9186
0244 1237 2400 3605 5439 6914 9261
0270 1247 2505 3687 5591 6925 9268
0338 1366 2524 3857 5922 6955 9479
0377 1491 2672 3905 5923 7107 9567
0576 1532 2685 3934 6263 7231 9677
0608 1590 2821 3980 6269 7287 9843
0622 1646 3056 3987 6323 7759 9868
0631 1686 3175 4367 6391 7945
0659 1763 3179 4632 6499 8437
0866 1850 3189 4673 6641 8512
0868 1948 3356 4690 6691 8645
0965 2037 3417 4861 6720 8784

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:01/01/24

DAY - SWARNALAXMI SERIES Dr No:220
1st Prize Rs.50000/- 237835
2nd Prize Rs.7000/- 61383
3rd Prize Rs.3500/-
15396 26377 37258 48540 59439
61925 72373 72893 94334 94841
4th Prize Rs.200/-
1317 1791 3107 3270 4466 6434 6702
7257 8440 8832
5th Prize Rs.100/-
0503 0686 3955 4228 4376 5436 6448
6471 8859 9965
6th Prize Rs.50/-
0001 1537 3532 5419 6992 7902 9332
0052 1669 3544 5791 7068 7921 9390
0066 1878 3625 5898 7119 7998 9520
0077 2215 3684 5963 7277 8278 9524
0287 2218 3887 6035 7318 8319 9568
0506 2446 3948 6138 7396 8334 9622
0655 2891 3979 6253 7471 8566 9677
0687 2903 4539 6338 7473 8567 9854
0776 3050 4668 6345 7495 8681 9878
0820 3051 4750 6354 7497 8762 9980
0825 3183 4824 6459 7521 8980
0928 3296 4985 6506 7643 9045
0997 3365 5034 6754 7677 9215
1177 3375 5205 6805 7816 9291
1533 3442 5392 6961 7831 9308

DAY - LION SERIES Dr No:79
1st Prize Rs.50000/- 558184
2nd Prize Rs.7000/- 25537
3rd Prize Rs.3500/-
14146 14961 25315 36110 47178
58622 69797 71912 82681 93882
4th Prize Rs.200/-
0140 1045 1593 1710 2040 3227 5899
6206 7517 8386
5th Prize Rs.100/-
0003 0539 0945 0956 2807 3659 4451
6756 8571 9534
6th Prize Rs.50/-
0026 0967 2184 4113 5053 6079 8071
0081 1076 2252 4121 5080 6447 8079
0101 1137 2336 4183 5120 6498 8219
0198 1211 2640 4224 5127 6894 8551
0255 1306 2730 4285 5169 6949 8605
0299 1594 2866 4353 5170 7118 8784
0374 1669 2868 4489 5232 7265 9127
0444 1734 3198 4664 5242 7338 9517
0553 1736 3299 4757 5261 7476 9551
0602 1773 3389 4828 5299 7519 9858
0702 1828 3525 4845 5313 7796
0770 1847 3687 4858 5383 7803
0781 1865 3765 4959 5661 7827
0810 1945 3774 4965 5711 7884
0926 2180 3855 4971 5818 8002




సీఎం జగన్మోహనరెడ్డికి టీటీడీ అర్చకులు వేద ఆశీర్వచనం అందిస్తున్న దృశ్యం, నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కోస్తున్న సీఎం జగన్

# సిఎం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

## సీఎం జగన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు,అధికారులు, టీటీడీ ,శ్రీదుర్గామల్లేశ్వరస్వామి ఆలయాల అర్చకులు వేద ఆశీర్వచనం

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగిపోదామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.అధికారులు సంక్షేమ కార్యక్రమాల అమలులో అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు.గత ఏడాది మనం అనుకున్నదానికన్నా అధికంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయగలిగామంటే అందుకు అధికారులు అంకిత భావం,చిత్తశుద్ధి కారణమన్నారు.కరోనా నియంత్రణ చర్యల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించారన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారుల, సమక్షంలో కేక్ కోసారు. ముఖ్యమంత్రి నివాసంలో కేక్ ఏర్పాటు చేసిన మంత్రులు, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు సిఎంతో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ గత ఏడాదిలో సంక్షోభకర పరిస్థితులను మనం ఎంతో సమర్ధవంతంగా ఎదుర్కొన్నామన్నారు.ఎటువంటి పరిస్థితులైన తట్టుకుని నిలవగలమనే ఆత్మస్థైర్యం గత ఏడాది నింపిందన్నారు.ఈ ఏడాది ఆ స్ఫూర్తితోనే ముందుకు సాగుదామన్నారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరి సంక్షేమ ఫలాలు అందిద్దామన్నారు.ఈ విషయంలో అన్ని వ్యవస్థలను అధికారులు సమన్వయం చేసుకుని ముందుకు సాగాలన్నారు, నూతన సంవత్సరం సందర్భంగా సిఎం నివాసంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి టీటీడీ అర్చకులు వేద ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి వారి శేషవస్త్రం,ప్రసాదాలు,టీటీడీ క్యాలెండర్,డైరీలను సిఎంకు అందించారు. టీటీడీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

విజయవాడ శ్రీదుర్గమల్లేశ్వర స్వామి వారి ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి జగన్‌కు వేదాశీస్సులు అందించారు. విజయవాడ పశ్చిమ, సెంట్రల్ ఎంఎల్ఏలు వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జీ దేవినేని అవినాష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 'సున్నితంగా ఆలోచించే దశ నుంచి సామాన్యస్థితికి రావాలి'

**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్త ప్రతినిధి:** వర్తమాన సమాజంలో ప్రస్తుతం నెలకున్న పరిస్థితులు అన్నివర్గాల వారిని మానసికంగా రుగ్మతలకు గురిచేస్తున్నాయి.పట్టుమని పదేళ్ళ వయస్సు లేని వారి దగ్గర నుంచి పెద్దవారివరకు,ముఖ్యంగా యువతీ,యువకులు తీవ్ర మానసిక సంక్షోభంతో ఉనా మృదులుగా వారికి తెలియకుండారనే మారుతున్నారు.ఈ దృష్ట్యా ప్రతి ఒక్కరు కొన్ని జాగ్రత్తలు పాటించాలి.ప్రతి అంశాన్ని సున్నితంగా ఆలోచించే క్రమం నుంచి బయట పడాలని మానసిక వైద్య నిపుణలు,వైద్యాధికారులు, మోటివేటర్స్ స్పష్టం చేస్తున్నారు.ఏపీ ప్రభుత్వం నిర్దేశించిన టెలి మానస్ కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ రంగంతో పాటు,వివిధ వత్తిడితో కూడిన రంగాల్లో మనో సమస్యలున్న వారిని గుర్తించి మార్గదర్శనం చేస్తున్నారు.ఇలా కౌన్సిలింగ్ తీసుకుంటున్నారు.,వివిధ రంగాల్లో నిపుణులైన వైద్యులు,ఐటి రంగ ప్రముఖులు ఆఖరికి రాజకీయవేత్తలు కౌన్సిలింగ్ తీసుకున్నారు. ఇండియన్ సైకాలాజీ స్టడీస్ సమాచారాన్ని అందించింది.ఆధునిక జీవితం శరవేగంగా పరుగెడుతోంది. తీవ్ర ఒత్తిళ్లతో మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. అందుకే మీ మనస్సును పదిలంగా ఉంచుకోడానికి, ఆరోగ్యకరమైన ఆలోచనలు చేయడానికి ఈ కొత్త ఏడాది 2024లో తీర్మానించుకోండి. మానసికంగా ఆరోగ్యంగా ఉండటంతో శారీరకంగా కూడా దృఢంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలో శరీరాన్ని ఎక్కువగా కదిలించడానికి ఆరోగ్యకరమైన బదువును ఉంచుకోడానికి ప్రాధాన్యం ఇవ్వాలి. అందుకోసం డ్యాన్స్,ఈత, హైకింగ్ వంటి చేయడం అలవాటు చేసుకోవాలి. వీటి ద్వారా శరీరంలో ఎండార్ఫిన్‌లను ప్రేరేపితమవుతుంది. మానసిక ఆనందం కలుగుతుంది. అలాగే ధ్యానం, జర్నలింగ్, ఎక్కువ సమయం ప్రకృతిలో సమయం గడపడం కూడా అంతర్గత శాంతి, స్థితిస్థాపకతను పెంపొందించగలవు. స్నేహితులు, శ్రేయోభి లాషులు, బంధువులతో బందాలను బలోపేతం చేసుకోడానికి ప్రయత్నించండి. అందుకోసం తగిన సమయం, శక్తితో పాటు అవసరం అయితే పెట్టుబడిన కూడా పెట్టండి. కొన్ని సోషల్ మీడియా ఫీడ్ల నుంచి ఒత్తిడి నుంచి విముకినత పోందొచ్చు. ఎక్కువగా స్నేహితులతో సంభాషించడం, టెక్ట్సల ద్వారా ఫోన్ కాల్స్ ద్వారా ప్రియమైన వారితో నాణ్యమైన సమయం గడపటం చేస్తుండాలి. దీని వల్ల సానుకూల సంబంధాలు పెంపొందుతాయి. ఈ కొత్త సంవత్సరంలో ఈ మేరకు ఓ తీర్మానం చేసుకోవచ్చు. ఉదయాన్నే ఒక కప్పు కాఫీని ఆస్వా దించడం, వాకింగ్ సమయంలో పర్యావరణాన్ని ఆస్వాదించలేకపోవడం, మంచి సంగీతాన్ని ఆస్వాదిం చలేకపోవడం, పరిచయస్తులను పట్టించుకోకపోవడం వంటి నిత్యకృత్యం చేసుకోవాలి. ఏపీ ఎన్‌సీసీ,భారత ఎన్‌సీసీ ,ఏపీ మేధావులపోరం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక ఇందిరా కన్వెన్షన్ హాలులో జరిగిన సదస్సులు వక్తలు డాక్టర్ శ్యామ్‌పాల్ కొలకలూరి, డాక్టర్ విజయకుమార్ ఘంటా, డాక్టర్ బొక్కా జార్జి ముల్లర్.డాక్టర్ అరుణ,జి, డాక్టర్ సుజయ్,డాక్టర్ లక్ష్మీకాంత్,డాక్టర్ జోశ్యుల,డాక్టర్ వరప్రసాద్ ఊటూకూరి వర ప్రసాద్,ఏజీపీ మట్టా ప్రసాద్, ఏపీసీఏ అధ్యక్షుడు ప్రభాత్‌కుమార్ మట్టా తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు. అయిదేళ్ళ విద్యా,వైద్యరంగంలో సుపరిపాలన అందిస్తున్న సీఎం జగన్‌కు,ప్రధాని నరేంద్రమోడీకి అభినందనలు తెలుపుతూ ఈ సదస్సు తీర్మానించింది.

# కొత్త సంవత్సరంలో సకల శుభాలు కల్పించు కైలాసనాథ



శివయ్య దర్శనానికి క్యూలైన్లలో నిరీక్షిస్తున్న భక్తజనం

**శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త:** సాధారణంగానే సోమవారం శ్రీకాళహస్తీశ్వరాయం రద్దీగా ఉంటుంది. దానికి తోడు ఆంగ్ల సంవత్సరాది రావటంతో ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది. ఆలయాధికారులు ఏర్పాట్లు అయితే భారీ సంఖ్యలో చేపట్టారు.ఒక్కసారిగా స్థానికులు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు రావటంతో భక్తుల సునామిలా మారింది. వేలాది మంది భక్తులు వచ్చినా ఇఓ కె.యస్ రామారావు,ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఆలయ సిబ్బంది ఇక్కడి వాతావరణాన్ని బట్టి మూడు రోజులుగా ముందుజాగ్రత్తగా ఏర్పాట్లు చేపట్టారు.దాంతో వచ్చిన భక్తులకు సత్వర, సుదర్శనం లభించింది. ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడు దర్శనం చేసుకున్న తరువాత ఉచిత ప్రసాదం అందించారు. అంతేకాక ఇక్కడ ఏర్పాట్లు చాలా చక్కగా ఉందని ప్రశంసించారు. గతానుభవంతో ఇంజనీర్లు చక్కటి ప్రణాళిక రూపొందించారు. అక్కడ ప్రత్యేక సిబ్బంది దిని నియమించారు. ఆలయ సిబ్బంది ఎంతో జాగ్రత్తగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉచిత ప్రసాదాలతోపాటు మంచినీటి సరఫరా చేశారు. భద్రత విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ద తీసుకున్నారు.


**సాయిబాబా సన్నిధిలో..** పట్టణంలోని కర్నాల వీధిలో వెలసిన షిరిడిసాయిబాబ ఆలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాబను ప్రత్యేక పూలతో అలకరించారు. ఉదయం నుండి అభిషేకాలు, అర్చకులు నిర్వహించారు. బెంగళూరు నుంచి తెప్పించిన పూలతో అలంకరణ చేయడంతో ఆకట్టుకుంది. అలాగే చెన్నై రోడ్డులోని సాయిబాబ గుడి నందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పూజా కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని బాబాను దర్శించుకొన్నారు. తేరు వీధిలో వెలసియున్న షణ్ముఖస్వామి ఆలయం నందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఎంతో మంది భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకున్నారు.

# దుర్గమ్మ సన్నిధిలో నూతన సంవత్సర కోలాహాలం




పల్లకీలో విహరిస్తూ భక్తుల జయజయధ్వానాలందుకుంటున్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లు, దుర్గమ్మ ఆలయంలో భక్తుల రద్దీ దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జనవరి 1, ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయం నూతన సంవత్సర కోలాహలంతో కళకళలాడింది. ఒకవైపు సామాన్యభక్తులు, మరోపక్క విఐపిలు పెద్దఎత్తున దుర్గమ్మను దర్శించుకున్నారు. సోమవారం నాడు పలువురు విఐపిలు దుర్గమ్మను దర్శించుకున్నారు. ఏపి హైకోర్టు న్యాయమూర్తులు బి కృష్ణమోహన్, జస్టిస్ ఎవి రవీంద్రబాబు, జస్టిస్ వెంకట జ్యోతిర్మయి,



ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి కృష్ణమోహన్‌కు, జస్టిస్ ఎవి రవీంద్రబాబుకు, న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయికి, న్యాయమూర్తి జస్టిస్ వి గోపాలకృష్ణారావుకు శ్రీ దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న ఇఓ

జస్టిస్ వి గోపాలకృష్ణారావు, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఏపి ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిఎస్ఎస్ రావత్ వంటి ప్రముఖులు దుర్గమ్మను దర్శించుకున్నవారిలోవున్నారు. వారికి ఆలయమర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లుచేశారు. తదుపరివారికి అమ్మ వారి జ్ఞాపిక, ప్రసాదం, శేషవస్త్రంలను ఇఓ కెఎస్ రామారావుఅందజేశారు.వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. **నిత్యాన్నదానానికి రూ.4లక్షల విరాళం:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదానపథకానికి, మరియు ఆలయాభివృద్ధి పనులకు గాను విజయ వాడకు చెందిన తలారి సూరిబాబు పేరిట ఆయన కుమార్డు తలారి ఈశ్వర్ దుర్గ నాగేంద్రప్రసాద్ దంపతులురు. 4,48,015 లను విరాళంగా అందజేశారు. **భక్తులతో దుర్గమ్మ ఆలయం కిటకిట:** దుర్గమ్మ ఆలయం సోమవారం భక్తజనంతో కిటకిటలాడింది. నూతన ఆంగ్ల సంవత్సర ప్రారంభం సందర్భంగా పెద్ద ఎత్తున నగరంతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాలనుండే కాక రాష్ట్రంనలుమూలల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి దుర్గమ్మను దర్శిం చుకున్నారు. నిత్య ఆర్జితసేవలైన శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవణా ర్చన, శాంతికళ్యాణం, ఇతర పూజాధికా లను వేదోక్తంగా నిర్వహించగా భక్తులు పెద్దఎత్తున పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు అన్ని సౌకర్యాలు అందేలా, దుర్గమ్మ దర్శనం త్వరగా అయ్యేలా ఇఓ కెఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు.

**దుర్గమ్మకు నృత్యనీరాజనం:** దుర్గమ్మకు సోమవారం శ్రీ నటరాజ నృత్యాలయం కు చెందిన పలువురు కళాకారులు నృత్యనీరాజనాలందించారు. కుంభహారతి అలరింపు, త్రిపురాసుర సంహారం, దశావతారాల స్తుతి, సంధ్యాసమయం, శివకైవారం, ముద్దుగారే యశోదా అంటూ సాగిన కీర్తనలకనుగుణంగా కళాకారిణిలు తమ నృత్యంతో వీక్షకుల మన్ననలందుకొన్నారు.

**భవానీ దీక్ష విరమణ ఏర్పాట్లు పూర్తి :** జనవరి 3 నుండి జరగబోయే భవానీ మాల దీక్ష విరమణల సందర్భంగా ఆలయంలో ఏర్పాట్లు పూర్తయినట్లు ఇఓ ఇఓ కెఎస్ రామారావు వెల్లడించారు. జల్లు స్నానాలకు షవర్లు,పార్కింగ్, కేశఖండనశాలలు, వైద్యబృందాలు, గిరి ప్రదక్షిణఅన్నప్రసాద వితరణ, ఉచితలడ్డూప్రసాదం వంటి ఏర్పాట్లు చేశామన్నారు.

# సమాచారశాఖ కార్యాలయంలో ఘనంగా వేడుకలు

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ సమాచారశాఖ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సమాచార శాఖ కమిషనర్ టి.విజయకుమార్‌రెడ్డి కేకును కోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అబివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు విశేష ప్రచారం కలిగించేందుకు శాఖా సిబ్బంది విశేషంగా కృషి చేయాలన్నారు. ప్రధానంగా ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన నవరత్నాలు కార్యక్రమాలను పేద,బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.వీటి గురించి ప్రజలకు వివరంగా తెలియాలన్నారు. టి,కస్తూరిబాయి పాల్గొన్నారు.

# దక్షిణమధ్య రైల్వేలో 4 ప్రాజెక్టులకు 1247 కోట్లతో టెండర్లు

## గుంటూరు డివిజన్‌లో 100 కిలోమీటర్ల అభివృద్ధికి 1108 కోట్లు

**రాజంపేట అర్బన్, జనవరి 1 ప్రభాతవార్త:** నూతన సంవత్సరంలో దక్షిణమధ్య రైల్వేలో 4 భారీ ప్రాజెక్ట లకు 1247 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు దక్షిణమధ్య రైల్వే ఇంజనీరింగ్ విభాగం టెండర్లకు కూడా పిలిచింది. ఫిబ్రవరిలోగా ఈ టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి చేసేందుకు దక్షిణమధ్య రైల్వే టెండర్ల ప్రక్రియను చేపట్టింది. గుంటూరు రైల్వేడివిజన్‌కు భారీగా నిధులు మంజూరు అయ్యాయి. నడికుడి జంక్షన్‌లో 103 కిలోమీటర్ల నుంచి 151 కిలోమీటరు మధ్య విద్యుదీకరణ, సిగ్నలింగ్ వ్యవస్థ అభివృద్ధి చేయడంతో పాటు గుంటూరు - బిబి నగర్ డబ్లింగ్ ప్రాజెక్టుకు కనెక్ట చేసేందుకు 645.88 కోట్లతో టెండర్లు పిలిచారు. డబ్లింగ్ ట్రాక్‌తో పాటు ఇతర పనులను 30 నెలలో పూర్తి చేసేందుకు టెండర్లు పిలిచారు. అలాగే గుత్తి -పెండేకల్లు మధ్య 31.50 కిలోమీటర్లు ట్రాక్ ఎలక్ట్రిఫికేషన్, సిగ్నలింగ్ వ్యవస్థ అభివృద్ధి చేసేందుకు 333 కోట్లతో టెండర్లు పిలిచారు. 24 నెలల్లో ఈ పనులను పూర్తి చేయాల్సి ఉంది. అలాగే గుంటూరు - గుంతకల్ డబ్లింగ్ లైన్ ప్రాజెక్టులో భాగంగా బోదాటన్నెల్, చలమా టన్నెల్ పనులు పూర్తి చేయడంతో పాటు అప్రోచ్‌వర్కులు పూర్తి చేసేందుకు దిగువమెట్ట - గాజులపల్లె సెక్షన్‌లో పను పూర్తి చేసేందుకు 126.95 కోట్లతో టెండర్లు పిలిచారు. అదేవిధంగా కాజీపేట - బలార్ష స్టేషన్ల మధ్య మాకుడి - తిరుప్పూరు కాగజ్‌నగర్ మధ్య 3వ లైను అభివృద్ధి చేయడంతో పాటు నిర్వహణకు 139.26 కోట్ల నిధులను కేటాయించారు. 12 నెలల్లో పనులు పూర్తి చేసేందుకు దక్షిణమధ్య రైల్వే ఇంజనీరింగ్ విభాగం అధికారులు టెండర్ల ప్రక్రియలో నిమగ్నమయ్యారు. పైన పేర్కొన్న 1247.09 కోట్ల వ్యయమైన పనులను ఫిబ్రవరి నెలాఖరులోగా టెండరు ప్రక్రియ పూర్తి చేసేందుకు దక్షిణమధ్య రైల్వే కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది.

# గైట్లో మంగ్లీ సందడి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 1, ప్రభాతవార్త:** గైట్ కళాశాలను ప్రముఖ నేపథ్య గాయని మంగ్లీ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెతో సెల్ఫీలు ఫోటోలు తీసుకునేందుకు విద్యార్థులు పోటీపడ్డారు. యువత కేరింతలతో గైటు ప్రాంగణం దద్దరిల్లింది. ఈ సందర్భంగా మంగ్లీ మాట్లాడుతూ అమ్మానాన్నలను మించిన దైవం వేరే ఏదీలేదని తాము ఎంతో కష్టపడి తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారు. అందుకే తల్లిదండ్రులు ఎంతో ముఖ్యమని చెప్పారు.సెల్ఫోన్లను మంచికే వాడాలని చెడుకు వినియోగించ వద్దని విద్యార్థులను కోరారు. ఈ నూతన సంవత్సరంలో అందరకీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు కెవివి సత్యనారాయణ రాజు, చైతన్య రాజు, డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ పిఎంఎంఎస్ శర్మ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# ఎందుకు పార్టీ పెద్దలు సిఎం జగన్ కలువనివ్వడంలేదు

## మాజీ మంత్రి డొక్కా

**విజయవాడ,జనవరి1 ,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి మాట తాము జవదాటేది లేదని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ స్పష్టంచేసారు.ఒక మాజీ మంత్రిగా,ఎంఎల్‌సీగా తనకు సీఎం జగన్‌ను కలిసే అవకాశం లేదన్నారు.ఇందుకు కొందరు అనుసరిస్తున్న విధానం అన్నారు.నాయకుని నిర్ణయాలకు వ్యతిరేకులం కాని,తమను ఎందుకు వీరు సీఎం జగన్‌ను కలువనివ్వరని ప్రశ్నించారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ పెద్దలు కలుగజేసుకుని ఒక్కసారి సీఎంను కలిసే అవకాశం కల్పించాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. తనను సంప్రదించకుండానే తాడికొండకు సమన్వయకర్తగా నియమించారన్నారు.ఎవ్వరు ఎన్ని విమర్శలు చేసినా తాను అక్కడ పనిచేసానన్నారు. నియామకం తర్వాత వారం రోజులకే సర్వేలు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. ఆగిపొమ్మని చెప్పారనిఇ తెలిపారు. మళ్లి కొద్ది రోజులకు తాడికొండ నుంచి తానే పోటీ చేయాలని చెప్పారని వెల్లడించారు. తర్వాత తనను తొలగించి కత్తెర సురేశ్ కుమార్‌కు సమన్వయకర్తగా బాధ్యతలు అప్పగించారన్నారు. ఇప్పుడు సుచరితను నియమించారన్నారు. ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు సుచరిత గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. పార్టీ తనకు ఎంతో విలువనిచ్చిందన్నారు.

# తిరుమల సమాచారం



## అర్ధరాత్రి మూతబడిన వైకుంఠద్వారం

### పదిరోజుల్లో 6.50 లక్షల మందికి ప్రశాంత దర్శనం

**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో డిసెంబర్ 23వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు తెరచుకున్న తిరుమల ఆలయంలోని వైకుంఠ ద్వారం నిరవధికంగా పదిరోజులపాటు తెరచిఉంచి భక్తులకు మోక్షమార్గం దర్శనం చేయించారు. గతనెల 23వతేదీ వైకుంఠఏకాదశి,ద్వాదశి ఘడియలతో బాటు అదనంగా ఎనిమిదిరోజులు జనవరి 1వతేదీ సోమవారం అర్ధరాత్రి 12గంటల వరకు వైకుంఠద్వారాలు తెరచి భక్తులను అనుమతించారు. పదిరోజులపాటు సరాసరి 6.50 లక్షలమంది భక్తులు స్వామివారిని వైకుంఠ ద్వారంలో దర్శనం చేసుకునేలా టిటిడి అధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు. సోమవారం సాయంత్రం వరకు 47వేలమంది భక్తులు మహాలఘులో వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. డిసెంబర్ 23వతేదీ తోలిరోజు 67,906మంది భక్తులు,24వతేదీ రెండవ రోజు63,519మంది భక్తులు, 25వతేదీ 3వ రోజు69,294మంది, 26న 4వరోజు 71,488మంది, 27న 5వరోజు 65,361 మంది,28న 6వరోజు 58,415మంది, 29న 7వరోజు 56,200మంది, 30న 8వరోజు 63,728మంది భక్తులకు ,డిసెంబర్ 31న 9రోజుఆదివారం అర్ధరాత్రి వరకు 64,665 మంది భక్తులు మహాలఘులో వైకుంఠద్వారంలో దర్శనం చేసుకుని ముక్తిని పొందారు. కాగా పదిరోజులపాటు 6.50లక్షల మంది వరకు భక్తులకు దర్శనం కల్పించగా కానుకల ద్వారా హుండీ ఆదాయం 40కోట్లు రూపాయలు లబించింది.సామాన్యభక్తులకు పక్కా ప్రణాళికతో చక్కటి సేవలందించి ప్రశాంతంగా ముగించేలా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, విజిలెన్స్, పోలీసు,ఆలయవర్గాలుసమన్వయంతో సేవలందించారు.దేశవిదేశాలనుండి భక్తులు తిరుమలకు చేరుకుని వైకుంఠద్వారంలో వెంకన్నను దర్శనంచేసుకుని ఆధ్యాత్మికతతో పులకించారు.





## వెంకన్న ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. 2024 నూతన ఆంగ్ల సంవత్సరం ప్రారంభం సందర్భంగా సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానంద సరస్వతి స్వామి, జమ్మూకాశ్మీర్‌గవర్నర్ మనోజ్‌సిన్హా, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, మంత్రి గుమ్మనూరు జయరాం, మేరుగ నాగార్జున, ఏపి లోకాయుక్త న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణరెడ్డి, ఎంపి మోపిదేవి వెంకటరమణ తదితరులు తిరు మలేశునిదర్శించుకున్నారు.ఆలయఅధికారులు స్వామి వారిదర్శనం చేయించి ప్రసాదాలు అందజేశారు.

## 2024 అందరికీ శుభాలు కలగాలి

### తిరుమలేశుని దర్శనంలో తెలంగాణ గవర్నర్ తమిళిసై



**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలతో బాటు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు తెలంగాణారాష్ట్ర గవర్నర్ తమిళిసై తెలిపారు. 2024 నూతన ఆంగ్ల సంవత్సరం అందరికీ మంచి జరగాలని, ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ఆరంభాన సోమవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆమె ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, నూతన సంవత్సరం క్యాలండర్,డైరీలు అందజేశారు.



## భవిష్యత్తులో తెలంగాణ మరింత అభివృద్ధి


### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మరిన్ని మంచిపనులు: ఉపముఖ్యమంత్రి భట్టి

**తిరుమల, జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** నూతన ఆంగ్లసంవత్సరంలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకోవడం మనసు ఎంతో సంతోషంగా ఉందని, రానున్న రోజుల్లో తెలంగాణరాష్ట్రం మరింత అభివృద్ధిపథంలో నడుస్తుందని ఆరాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అన్ని రకాలుగా ప్రజలకు మంచిచేసే విధంగా ముందుకు వెళుతున్నామన్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు, మంచి పాలన చేసే శక్తిని ఇవ్వాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. తెలంగాణలో ప్రజలు ప్రజాపాలన వచ్చిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారని, రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, అన్ని వర్గాల వారి కష్టాలు తీర్చేవిధంగా పరిపాలన సాగిస్తా మన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు మం చిజరిగే రోజులు వచ్చాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలతోబాటు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలకు కూడా మంచి జరగాలని ఆకాంక్షించారు. 2024 నూతన సంవత్సరం ఆరంభాన సోమ వారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమ లకు వచ్చిన ఆయన ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పిం చారు. రంగనాయకుల మండపంలో వేదపండి తులు వేదాశీర్వచనం చేశారు.

టిటిడి ఆలయ అధికా రులు స్వామివారి తీర్థప్రసాదాలు, నూతన సంవత్సరం క్యాలండర్, డైరీలు అందజేశారు.

## అందరికీ 2024లో మంచి జరగాలి: నటుడు సుమన్

**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** 2024 నూతన ఆంగ్ల సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని, సినీపరిశ్రమలో వారికి మరిన్ని అద్భుత అవకాశాలు రావాలని కోరుకున్నట్లు సినీనటుడు సుమన్ తెలిపారు. తెలుగురాష్ట్రాల్లో చూస్తున్న మంచి రాజకీయ పరిణామాలతో ప్రజలకు శుభాలు కలుగుతాయని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఏపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి నూతన సంవత్సరంలో సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. సినీపరిశ్రమలో టెక్నీషియన్స్‌కు కూడా మంచి అవకాశాలు కలగాలన్నారు. సోమవారం ఉదయం ఆయన తిరుమలకు వచ్చి వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు.



వార్త

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.

-శామ్యూల్ జాన్సన్

# ప్రగల్భాలతో ధరలు తగ్గవు!

సన్నాయినొక్కులే కానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. అదుపుఆజ్ఞలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారులపై ఉక్కుపాదం మోపుతామంటూ పాలకులు పదేపదే చెప్తున్నారు తప్ప ఆచరణలో ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదే పరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాటమాత్రం పాతదేనన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరలవిషయంలో ఆందోళన వ్యక్తం చేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోతున్నారు. ఇటీవల అదుపులేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో అన్నివర్గాల ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. ముఖ్యంగా పండుగల సీజన్‌లో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టి కృత్రిమకొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటున్నారు. అన్నిటి కంటే ముఖ్యంగావీరువారూ అనకుండా అన్నివర్గాలవారికి నిత్యం అవసరమయ్యే బియ్యంధరలు గతంలో ఎన్నడూ లేనంత విధంగా పెరిగిపోయాయి. ప్రస్తుతం కిలో సన్న బియ్యం డెబ్భైరూపాయలకు చేరుకున్నది. బహుశా ఇది మరింత పెరిగే అవకాశం ఉన్నదని అంచనా వేస్తున్నారు. వాస్తవంగా చూస్తే ఇటు తెలంగాణలో కానీ, అటు ఆంధ్రలోకానీ దేశవ్యాప్తంగా చూసినా ఈసారి ఖరీఫ్‌లో వరి పంట బాగా పడింది. తెలంగాణలో వరిసాగు అరవై ఐదు లక్షల ఎకరాలకుపైగా అయింది. ఉత్పత్తుల అంచనా ఒకకోటి నలభైలక్షల టన్నులకుపైగా ఉంటుందని వ్యవసాయవర్గాలే అంచనాలు వేశాయి. ఇప్పటివరకు ప్రభుత్వం దాదాపు నలభైఐదు లక్షల టన్నులకుపైగా కొనుగోలు చేసింది. గతయేడాది ఇదే సమయానికి అరవై లక్షల టన్నులవరకు ప్రభుత్వపరంగా కొనుగోలు అయింది. ఈ యేడాది కొనుగోలు చేసిన ధాన్యానికి తొమ్మిదివేల ఐదు వందల కోట్ల రూపాయలు రైతులకు చెల్లించాల్సి ఉండగా రూ. 8వేల 500కోట్లు చెల్లించారు. ఇంకా మరో వెయ్యి కోట్లు చెల్లించాల్సి ఉంది. ఆలస్యంగా వస్తున్న దిగుబడులు మరో ఐదులక్షల టన్నుల వరకు ప్రభుత్వం కొనుగోలు చేసినా యాభై లక్షలకుమించదు. రైతులు తమ అవసరాల కోసం మరో పది లక్షల టన్నులవరకు తమవద్ద ఉంచుకున్నా మిగిలిన అరవైఐదు లక్షల టన్నులు ప్రైవేట్ వ్యాపారుల గోదాములకు చేరి ఉండవచ్చునని చెబుతున్నారు. గతంలో ప్రభుత్వం పౌరసరఫరాల సంస్థ ద్వారా సిఎమ్ ఆర్ కోసం ఇచ్చిన ధాన్యం దాదాపు ముప్ఫైలక్షల టన్నుల వరకు మిల్లర్ల వద్దనే ఉన్నట్లు ప్రభుత్వ రికార్డులే వెల్ల డిస్తున్నాయి. వాస్తవంగా ఆ సరుకు ఉందా? అమ్ముకొని డబ్బు చేసుకున్నారా? తదితర ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. అయితే గతంలో ప్రభుత్వం ఇచ్చిన ధాన్యాన్ని బియ్యంగా మార్చి అమ్ముకున్నారని ఇప్పుడు ప్రభుత్వం మారడంతో ఆ సరుకును ప్రభుత్వానికి ఇవ్వాల్సి వస్తే ఇబ్బందులు ఎదురవుతాయనే ఆలోచనలతో ఇప్పుడు పెద్ద ఎత్తున మొన్నటి ఖరీఫ్ ధాన్యాన్ని కొని నిల్వలు చేసుకుంటున్నట్లు చెప్తున్నారు. దీంతో మార్కెట్లో బియ్యం కొరత ఏర్పడింది. అందుకే ఎప్పుడూలేని విధంగా బియ్యం ధరలు ఏకంగా కిలో డెబ్భై రూపాయలకే చేరుకున్నది. ఒక్క బియ్యమేకాదు పప్పుదినుసులు కానీ, మిర్చి లాంటి వాణిజ్య పంటల అన్నిధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. నూనెల గూర్చిచెప్పలేం. ఇక డీజిల్, పెట్రోలుపై పెంపు కార్యక్రమం ఈరోజు, ఆరోజు అనకుండా కొనసాగుతూనే ఉంది. డీజిల్, పెట్రోలు పెరుగుదల ప్రత్యక్షంగా దేశంలో కోట్లాది మంది వాహనదారులపై పడినా పరోక్షంగా వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పెట్టుబడి అంతకంతకు పెరిగిపోతున్నది. గతంలో గంటకు దుక్కులు దున్నేందుకు ఐదారువందల రూపాయలు ఉంటే ఇప్పుడు ఈ డీజిల్ పెంపు కారణంగా ఏకంగా పన్నెండు వందలకు పెరిగిపోయింది. ఈ ధరలు ఇంతగా పెరుగుతున్నా అటు పార్లమెంటులో కానీ ఇటురాష్ట్రాల శాసనసభల్లో కానీ గత ఐదేళ్లలో ఎన్ని సార్లు చర్చ జరిగిందో? నియంత్రించేందుకు పాలకులు తీసుకున్న చర్యలేమిటో పరిశీలిస్తే శూన్యమని చెప్పొచ్చు. వ్యాపారులు లాభాల కోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. అలాగే కమిషన్ల కోసమే దళారుల వ్యవస్థ ఉన్నదనేది కూడా నిజమే. అలావారు వ్యవహరించడాన్ని తప్పుపట్టలేం. నెలనెలా వేలాది రూపాయలు జీతభత్యాల రూపంలో ప్రజా ధనాన్ని భోంచేస్తున్న అధికారులను ఏమనాలి? ఏదిఏమైనా అధికారయంత్రాంగం నిర్లక్ష్యం, ఆశ్రితపక్ష పాతం, అవినీతి రాజకీయ జోక్యం కారణంగా ఈ పరిస్థితులు దాపు రిస్తున్నాయనే వాదనను కొట్టి వేయలేం. గతంలో ఇలాంటి పరిస్థితే వచ్చినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతోపాటు అన్ని వైపుల నుంచి ఆకస్మికదాడులకు ఆదేశించారు. కోట్లాది రూపాయల విలువైన అక్రమనిల్వలను స్వాధీనం చేసుకున్నారు. అవన్నీ మార్కెట్లోకి రావడంతో ధరలు ఒక్కసారిగా దిగివచ్చాయి. ఇప్పుడు ఆకోణంలో ప్రయత్నాలు జరగడం లేదు. ఒక్కవిషయం మాత్రం వాస్తవం. అదుపులేకుండా పెరిగిపోతున్న ఈ ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు పేదవర్గాలేకాదు మధ్యతరగతిప్రజలు కూడా అల్లాడిపోతున్నారు. పరిమితిలేని ఆదాయంగల వారి గూర్చిచింతలేదుకానీ రెక్కాడితేకానీ డొక్కాడని ప్రజలు, నెలసరి జీతగాళ్లు, పరిమితి ఆదాయంగలవారి పరిస్థితే అయోమయంగాఉంది. రానురాను ఈ వర్గాల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. ఈ సమస్యను ఇలాగే నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించకతప్పదు.

క్రమశిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.



తిరువళ్ళువర్

పనిని ఎందుకు తప్పుగా చేశారో తెలియచేయడానికి పట్టేకాలం కంటే ఆ పనిని సరిగ్గా చేయడానికి తక్కువ సమయం పడుతుంది.



లాంగ్‌ఫెలో

# ప్రజావాక్కు



### అంతర్జాతీయ సంబంధాలు మెరుగుపడాలి

భారత్ 2023లో సాధించిన అంతర్జాతీయ ప్రగతిని స్థిరీకరణ చేసుకోవడంఅవసరం. అంతేకాదు ఆసియా భారత్ యూరప్‌లను కలుపుతూ ప్రతిపాదించిన ఎకనామిక్ కారిడార్‌ను పట్టాలెక్కించడం అవసరం. అంతేకాదు చైనాతో ఉద్రిక్తతలు నెలకొనకుండా మన చుట్టూ ఉన్న బంగ్లాదేశ్ నేపాల్ లాంటి దేశాలతో ఆరోగ్యకరమైన సంబంధాలు నెరవేడం అవసరం. అంతేకాదు రష్యాతో ఉన్న సంబంధాలతో ఉక్రెయిన్ యుద్ధం ఆపడం కూడా అంతే ముఖ్యం. ఇజ్రాయెల్ పాలస్తీనా మధ్య జరుగుతున్న యుద్ధం ఆపుదలకు ప్రపంచ దేశాలతో కలిసి ప్రయత్నం చేయడం అవసరం. పెరిగిన యువజనాభాకు ఉపాధి అవకాశాలు కల్పించడం అవసరం. ఇన్ని పనులమధ్య భారత్ తనకొత్త సంవత్సరపు ప్రస్థానం కొనసాగించవలసిన అవసరం ఉన్నది.

-భారత అవినాష్, జనగామ

### దేశానికి అవమానం

ఇటీవల పార్లమెంటు భవనంలో దాడి జరిగింది. ఇదేంటని ప్రశ్నించిన వందకుపైగా ఎంపిలు సస్పెండ్‌కి గురయ్యారు. బిజెపి ప్రభుత్వం ఇచ్చిన అత్యున్నత పురస్కారాలను ప్రముఖ క్రీడాకారులు తిరిగి ఇచ్చేశారు. నిరుద్యోగం, పేదరికం రోజురోజుకు పెరుగుతున్నాయి. అరాచకాలు, అత్యాచారాలు వికృత నాట్యం చేస్తూ పరిహసిస్తున్నాయి. ప్రపంచ దేశాల నాయకులలో నంబర్‌వన్, అత్యంత ప్రజాదరణ గల నాయకుడు ప్రధానమంత్రిగా ఉన్న దేశంలో పరిస్థితులు ఇలా ఉన్నాయి. జరుగుతున్న సంఘటనలు దేశానికి అప్రతిష్ట తెచ్చిపెడుతున్నాయి.

-మిథునం, హైదరాబాద్

### కులవృత్తులను ఆదుకోవాలి

ప్రాచీనకులవృత్తి అయిన బొంతలు కట్టేవారిని ప్రభుత్వం సముచిత రీతిలో ఆదుకోవాలి. బొంతలు కుడుతూ జీవనం సాగించే వారి జీవనం చాలా దయనీయంగా ఉంది. ఎంతోవ్యయ, ప్రయాసలతో బొంతలుకుడితే వీరికి వంద రూపాయల వరకు ఆదాయం వస్తుంది. బొంతలు కుట్టుటకు శారీరక శ్రమ చాలా అధికంగా ఉంటుంది. ప్రాచీన చేతి వృత్తుల వారిని ప్రభుత్వం ఆదుకోవాలి.

-అరుణసాగర్, జోగులాంబ, గద్వాల

### పథకాల్లో లింగబేధాలు

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హైదరాబాద్‌లో సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఫ్యామిలీ-24, టి-6, టిఏవైఎల్ -100 లాంటి దినసరి పాసులుబస్సు కండక్టర్ వద్ద తీసుకొనే సదుపాయం కల్పించడం వలన చాలా మంది ఇలాంటి పాసులు ఉపయోగించుకొని సంతోషించారు. ముఖ్యంగా టి-6పాస్ ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వర్తింపు వలన వయోధికులు బ్యాంక్ నుంచి పెన్షన్ తీసుకోవడం, వైద్యులను సంప్రదించడం, వయస్సు మీరిన తరువాత వచ్చే వ్యాధులకు మందులు, నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయడం కొరకు టి-6పాస్ ద్వారా అతి తక్కువ ఖర్చుతో ప్రయాణం చేశారు. ఇప్పుడు ఉచిత బస్సు పథకంతో ప్రయాణికుల సంఖ్య రోజూ వారి 12 లక్షలు ఉండగా ప్రస్తుతం 30 లక్షలకు పెరిగింది. ప్రభుత్వ ఉచిత పథకాలు లింగ బేధం లేకుండా అందరికీ లభించాలి. అంతేకాని కొందరికి ఇస్తూ పాత పథకాలు రద్దు చేయడం మంచి నిర్ణయంకాదు.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### ఇప్పుడేం చేస్తారు!

నరేంద్రమోడీపై కెసిఆర్, కెటిఆర్‌లు ఎన్నో విమర్శలు చేశారు. అత్యున్నత పదవిలో ఉన్న ఆయనను అనరాని మాటలని అవమానించారు. అంతటితో ఊరుకోకుండా కేంద్రంలో అధికారంలోకి వస్తాం. మోడీని పదవిలోంచి దింపుతాం అంటూ ఎన్నో మాటలు తూటాల్లో పేల్చారు. చివరికి ఏమయింది? కేంద్రంలో అధికారంలోకి రావడం మాట అటుంచి సొంత రాష్ట్రంలోనే అధికారాన్ని నిలుపుకోలేకపోయారు. మోడీని పదవి నుంచి దింపడం కాదు. కెసిఆరే పదవి నుంచి దిగిపోవలసి వచ్చింది. ఉట్టికెగరలేనమ్మ స్వర్గానికెగురుతుందా?

ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### హాస్టల్ ఆస్తులు ధ్వంసం

తెలంగాణ రాష్ట్రంలోని పేద విద్యార్థులు చదువుకునే ఎస్సీ, ఎస్టీ, బిసి హాస్టల్ ఆస్తులను, ప్రహరీ గోడలు ధ్వంసం, హాస్టల్ స్థలం అన్యాక్రాంతం చేస్తున్న వ్యక్తులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన వ్యక్తులను గుర్తించి పోలీసులు కేసు నమోదు చేసి చట్టప్రకారం శిక్షించాలి. ధ్వంసం చేసిన ఆస్తులను నిర్మాణాలను పునర్నిర్మించే విధంగా నిందితులకు నోటీసులు జారీ చేయాలని పేద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

-రాపాక రవీందర్, జనగాం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# బీడులు హరితవనాలయ్యేదెప్పుడు?

**వ్యవసాయం అంటే ఒక పంటలు పండించడమే కాకుండా పంటల ఉత్పత్తికై హరిత విప్లవం, నూనెగింజల ఉత్పత్తికై పసుపు విప్లవం, పాల ఉత్పత్తికై శ్వేత విప్లవం, చేపల ఉత్పత్తికై నీలి విప్లవం, ఫలపుష్పాల ఉత్పత్తికై పసిడి విప్లవం ఇవన్నీ కూడా వ్యవసాయోత్పత్తుల వృద్ధికి చేసే ప్రయత్నాలు. పండిన పంటకు, చేసిన శ్రమకు తగినంత ఫలితం ఉంటేనే అనగా గిట్టుబాటుధర ఉంటనే రైతు పది కాలాలపాటు చల్లగా ఉంటాడు. ఆ దిశగా రైతులు ప్రయత్నం చేయాలి. యువతను సైతం వ్యవసాయ రంగంవైపు ఆకర్షిం చాలి. కొత్త పద్ధతులు, కొత్త వంగడాలతో సరికొత్త విధానా లతో నూతన హరిత విప్లవాన్ని సాధించుటలో రైతులు, ప్రభుత్వం ఇరువురు పూర్తి సహాయ సహకారాలతో ఉన్న ప్పుడే బీడు భూములు సైతం హరితవనంగా మారుతాయి. ఆ దిశగా అడుగులు వేస్తారని ఆశిద్దాం.**

మోటె చిరంజీవి

కొత్త ప్రభుత్వం ఏర్పడింది. వచ్చిన 24 గంటల్లోనే రైతుబంధు, రుణమాఫీ చేస్తానని అంది. కానీ అది ఇప్పటికీ అమలు కాలేదు. రుణమాఫీ మాట దేవుడెరుగు. కనీసం వేసవిలో వేసేటటువంటి పంటల కోసం రైతుబంధు కార్యక్రమాన్ని తక్షణమే చేపట్టాలని అంటున్నారు రైతులు. అందుకు అనుకూలంగా ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వంలోని కీలక శాఖలు నిర్వహించే మంత్రులు సైతం రైతుబంధు డబ్బులు జమచేయాలని చెబుతున్నారు తప్ప ఇప్పటివరకు ఒక్క ఎకరానికి కూడా డబ్బులుపడలేదు. వ్యవసాయపనులు ప్రారంభమయ్యాయి. కానీ ఇంకా రైతుబంధు పడలేదు. ఆశగా ఎదురుచూసేటటువంటి రైతన్నకు నిరాశే ఎదురైంది. దేశంలో వ్యవసాయ రంగం యేటేటా అతివృష్టి లేకపోతే అనావృష్టి కోరల్లో విలవిల్లాడుతుంది. ఐదేళ్లకు ఒకసారి ప్రభుత్వాలు మారినా రైతులకు మాత్రం కష్టాలు తీరడం లేదు. రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి మాట తప్పుతున్నాయి. బ్యాంకులలో తీసుకున్నటువంటి రుణాలకు మిత్తి పెరగడమే తప్ప రైతుల బాధలు పోవడంలేదు. వ్యవసాయం చేసి సంపాదించిన డబ్బులు మిత్తిలు కట్టడానికే సరిపోతున్నాయి. అసలు మాత్రం అలానే ఉంటుంది. ఉన్నత చదువుల కోసం ఆశపడే రైతన్నల బిడ్డల ఆశలు అడియాశలవుతున్నాయి. ఏ ప్రభుత్వం వచ్చినా ఏమున్నది గర్వకారణం అంటూనే రైతన్నలు తమ కాలాన్ని వెళ్లదీస్తున్నారు. నిరంతరం కష్టపడుతూ తన వ్యవసాయ క్షేత్రంలో చెమటోడ్చి, పంటలు పండించి చేతికొచ్చినటువంటి పంట అకాల వర్షాలు ఆగం చేసినా, వ్యవసాయాన్ని నమ్ముకున్నటువంటి రైతన్న తనని నమ్ముకున్న వారిని నట్టేట ముంచే పరిస్థితి వస్తుంది. బిడ్డలకు మంచి చదువులు చెప్పించలేక, తాను ఉన్నతంగా బతకలేక, అప్పులను కట్టలేక, ఆత్మహత్యలు చేసుకుంటున్నటువంటి రైతులు ఎందరో ఉన్నారు. కనీసం ప్రభుత్వం రుణాలను మాఫీ చేయడం లేదు. మిత్తిలను తగ్గించడం లేదు. అలా చేసినా కానీ రైతన్నల ఆత్మహత్యలు ఆగుతాయి. అందువల్ల ఈ రంగంలోని కొన్ని అంశాలలో సంస్కరణలు చేపట్టవలసి ఉంది. దేశంలో ఆహార భద్రతకు ఢోకా లేని నేపథ్యంలో వ్యవసాయాభివృద్ధి మందకొడిగా ఉందని చెప్పవచ్చు. ఇది ప్రస్తుత వ్యవసాయ రంగ ముఖచిత్రం. ఆహార భద్రత ఇప్పుడొక సమస్యకాకపోయినప్పటికీ వ్యవసాయరంగంలో ప్రపంచదేశాల మధ్యపోటీలు పెరిగిన దృష్ట్యా భారత ప్రభుత్వం ఈరంగాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరం ఏర్పడింది. నేటికీ ఆర్థికరంగంలో వ్యవసాయం బలమైన శక్తి అని తక్కిన అన్నిరంగాలు దీని చుట్టూ పరిభ్రమిస్తాయనే విషయాన్ని విస్మరించారు. మరి ఈ వ్యవసాయం అభివృద్ధి సాధించాలంటే దానికి వెన్నుముక గ్రామరైతు. గాంధీజీ చెప్పినట్లు గ్రామ స్వరాజ్యం గ్రామం నుండి మొదలవుతుంది అన్నట్లుగా దేశ ప్రగతికి పట్టుకొమ్మలు గ్రామాలని చెప్పవచ్చు. రోజురోజుకు వ్యవసాయం చేసే వారి సంఖ్య తగ్గిపోతుంది. మరి వ్యవసాయం తగ్గడానికి కారణాలు ఎన్నోఉన్నాయి. అలాగే వాటికి అడ్డంకులు, సంస్కరణలు కూడా కచ్చితంగా అవసరమని చెప్పకనే చెప్పవచ్చు. దురదృష్టవశాత్తు ఆర్థిక రంగాన్ని పరిపుష్టం చేయడానికి వ్యవసాయం శక్తివంతమైన సాధనం అనే విషయాన్నిభారత విధాన నిర్ణేతలెవరూ గ్రహించడం లేదు. ఆర్థిక, సంస్కరణలు ఊపందుకున్న తర్వాత ఆర్థిక పెరుగుదలకు వాణిజ్య, పారిశ్రామిక రంగాలపైననే దృష్టిని కేంద్రీకరించారు. వ్యవసాయ రంగాన్ని కూడా పరిశ్రమగా గుర్తించే విషయంలో నేటివరకూ చిత్తశుద్ధిగా ప్రయత్నం జరగలేదనే చెప్పాలి. వ్యవసా



యాభివృద్ధి మందకొడిగా ఉండడం, లాభాలు తగ్గిపోవడం ఆందోళన కలిగించే అంశాలలో ముఖ్యమైనవి. వ్యవసాయ రంగంలో దినదినం లాభాలు చాలావరకు తగ్గిపోతున్నాయి. ఈ పరిస్థితిని నివారించడం నేటికి జరగలేదనే చెప్పాలి. ఇంతవరకు వ్యవసాయ రంగంతో ప్రమేయం ఉన్న ప్రతి రంగం దేనికదే విడివిడిగా వ్యవహరించిందే తప్ప అవి పరస్పర సమన్వయంతో కుంటుపడడానికి ఇదికూడా ముఖ్య కారణం. వ్యవసాయాభివృద్ధికి ఈ గందరగోళ పరిస్థితి నివారించాలన్నది అందరూ అంగీకరించిందే. అయితే లాభాల కోసం వ్యవసాయాభివృద్ధికి వ్యవసాయోత్పత్తుల పెరుగుదలకు, ఇతర కీలకరంగాల సంస్కరణల ఫలితాలను ఒక్కతాటి మీదకి తీసుకురావాలన్న విషయం మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు. ఏదిఏమైనా వ్యవసాయం చేస్తున్న రైతు నలుదిక్కులు చూస్తూ ఉంటున్నడే తప్ప ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలోఉంటున్నాడు. దీనికితోడు వాతావరణం కూడా సహకరించడం లేదు. వర్షాకాలంలో వర్షాలు లేవు. చలికాలంలో చలి ఉండదు. ఇలా ఏ కాలంలో అవి లేక పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలతో రైతులు తమ పంట దిగుబడిని తమ పంటలు పొందలేకపోతున్నారు. ఎలాగో కష్టపడి పంట పండిస్తే మార్కెట్లోకి వచ్చాక పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధరలేక ఆ ధరలను పొందలేక దళారుల చేతిలో మోసపోతున్నారు. చాలా వరకు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయంకోసం కొన్ని సబ్సిడీలను అందచేస్తున్నాయి. అందులో వ్యవసాయం, విద్యుత్‌ఛక్తి, ఎరువులు, రుణమాఫీ వంటి పథకాలతో రైతులకు కొంత చేరువైనప్పటికీ అవిపూర్తిగా ఫలప్రదం కావడం లేదనేచెప్పాలి. అలాగే కేంద్రప్రభుత్వం వ్యవసాయానికి కూడా సెక్యూరిటీగా ఇన్సూరెన్స్‌లను చేయించుకోవాలని రైతు ఆత్మహత్యలు ఆగిపోతాయని, అప్పుల నుండి రైతులు బయటపడే అవకాశం ఉందని భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అలాగే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని అభివృద్ధిపరచడంకోసం అనేక బృహత్తరకార్యక్రమాలు మిషన్ కాకతీయ, ప్రాజెక్టుల నిర్మాణం, నిరంతర విద్యుచ్ఛక్తి వంటివి ఇచ్చినా కానీ ఇంకా వ్యవసాయం అనుకొన్న స్థాయిలో జరగడం లేదనే విషయం వాస్తవం. ఇంకా చెప్పాలంటే వ్యవసాయ కేంద్రంలో పనిచేసే శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడి కొత్త వంగడాలను సృష్టించి వాటిని రైతులకు అందచేయడంలోను, రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లలో వాతావరణాలకు అనుకూలంగా రైతులపంటలు పండించే భూమిలో ఏ విధమైన పంటలు పండుతాయో పరిశీలించిన తర్వాతనే పంటలు వేసుకుంటే రైతుకు లాభదాయకం లేనట్లయితే పెట్టుబడికి తెచ్చిన డబ్బులు కూడా రాక ఇబ్బందులు పడవలసి వస్తుంది. ఏదిఏమైనా ఎప్పుడూ వేసే పంటలే వేయకుండా పంటల మార్పు చేసుకోవాలి. అలాగే అంతర పంటలను ఆరుతడి పంటలను వాతావరణాలకు అనుకూలంగా వేసుకోవాలి. వ్యవసాయం అంటే ఒక పంటలు పండించడమే కాకుండా పంటల ఉత్పత్తికై హరిత విప్లవం, నూనెగింజల ఉత్పత్తికై పసుపు విప్లవం, పాల ఉత్పత్తికై శ్వేత విప్లవం, చేపల ఉత్పత్తికై నీలి విప్లవం, ఫలపుష్పాల ఉత్పత్తికై పసిడి విప్లవం ఇవన్నీ కూడా వ్యవసాయోత్పత్తుల వృద్ధికి చేసే ప్రయత్నాలు. పండిన పంటకు, చేసిన శ్రమకు తగినంత ఫలితం ఉంటేనే అనగా గిట్టుబాటుధర ఉంటనే రైతు పది కాలాలపాటు చల్లగా ఉంటాడు. ఆ దిశగా రైతులు ప్రయత్నం చేయాలి. యువతను సైతం వ్యవసాయ రంగంవైపు ఆకర్షించాలి. కొత్త పద్ధతులు, కొత్త వంగడాలతో సరికొత్త విధానాలతో నూతన హరిత విప్లవాన్ని సాధించుటలో రైతులు, ప్రభుత్వం ఇరువురు పూర్తి సహాయ సహకారాలతో ఉన్నప్పుడే బీడు భూములు సైతం హరితవనంగా మారుతాయి. ఆ దిశగా అడుగులు వేస్తారని ఆశిద్దాం. ●

# వయోవృద్ధులకూ 'భద్రత' కలిగించాలి



పసుపులేటి భాస్కరరావు

ఈ భూమండలంపై ఉన్న అన్ని దేశాలచే కీర్తించబడే ఒకే ఒక్క దేశం భారతదేశం. దానికి కారణం గొప్ప విలువలతో కూడిన సనాతనధర్మం. మనకున్న గొప్ప సంస్కృతి, మన ఆచారాల ఔన్నత్యం, మన కట్టుబాట్లు, మానవత్వంతో కూడిన విలువలు, మనకున్న గొప్ప ఉమ్మడి వ్యవస్థలు, వయోవృద్ధులైన మన పెద్దలపై మనకున్న గౌరవం. కానీ కాల క్రమేణా ఈమధ్యకాలంలో ఉమ్మడి కుటుంబాల వ్యవస్థకు దూరమై చిన్నకుటుంబాలకు అలవాటు పడి, పెద్దలపై రోజురోజుకు గౌరవభావం సన్నగిల్లుతోంది. మన ఆచారాలకు, కట్టుబాట్లకు దూరమై తల్లిదండ్రులమీద గౌరవం, బాధ్యత సన్నగిల్లి వాళ్ల ఆస్తులను కొల్లగొట్టి వాళ్లపై బాధ్యతారహితంగా ప్రవర్తిస్తూ, వాళ్లను నానాబాధలకు గురిచేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో వాళ్లని హింసించి, చంపడం ద్వారా మనం ఈ మధ్యకాలంలో చూస్తున్నాం, వింటున్నాం. వీటిని అన్నింటినీ దృష్టిలో పెట్టుకొని బాధ్యత కలిగిన మన భారత ప్రభుత్వం, మనదేశంలో నివసిస్తున్న 16కోట్ల వయోవృద్ధుల సంక్షేమం కొరకు, కొన్ని రాయితీలను అన్ని ప్రభుత్వ సంస్థలలో ఏర్పాటు చేయడమే కాకుండా, వాళ్ల రక్షణ కొరకు పార్లమెంట్‌లో 2007సీనియర్ సిటిజన్ యాక్ట్ బిల్లు పాస్‌చేస్తూ, వాళ్ల ప్రాణ, ఆస్తి, వాళ్ల జీవన విధానానికి రక్షణకల్పిస్తూ, కొన్ని చట్టబద్ధమైన సెక్షన్లు పొందుపరుస్తూ ఏర్పాటు చేయడమైనది. వివిధ అంశాలను, పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని 4,5,8,9,12, 15,21, 22,23,24, సిఆర్‌పిసి 125 సెక్షన్‌లను వాళ్ల సంరక్షణ, ఖర్చులు, వాళ్ల ఆస్తివాళ్లకు తిరిగి చేరే విధానానికి, గృహహింసకు గురిచేసినా, ప్రోత్సహించినా, పిల్లలపై ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు జైలు శిక్షలు కూడా అమలు పరిచేందుకు ఈ పై ఉదహరించిన సెక్షన్లలలో పొందుపరుస్తూ ఈచర్యలకు బాధ్యత తీసుకొనేందుకు లోకల్ పోలీస్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ కమిటీల ద్వారా అధికారం సంకల్పిస్తూ



చట్టబద్ధత చేయడమైనది. ఎన్ని ఏర్పాట్లు చేసినా, కొన్ని లక్షల వయోవృద్ధులు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో వివక్షకుగురై, చరమాంక దశలో, యేటికికాలు చూపిస్తూ, చావుకు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వాలు మంచి ఆలోచనలతో వయోవృద్ధులకు పెన్షన్ సౌకర్యం ఏర్పాటు చేయడమైనది. ఈ సౌకర్యమే కొన్ని కోట్లవయోవృద్ధులకు మంచి జరగగా, కొన్నిలక్షల మంది ప్రాణాలకు గుదిబండ అయినది. ముఖ్యంగా పల్లె ప్రాంతాలలోని పెద్దలకు వాళ్ల పిల్లలు మీ పేరు మీద స్థిరాస్తి వుంటే మీకు పెన్షన్ సౌకర్యం ఉండదు అని వారిని మభ్యపెట్టి, ప్రలోభాలకు గురిచేసి, లేక బలవంతం చేసి పెద్దల స్థిరాస్తిని వీళ్ల పేరు మీదబదలీ చేయించుకుని, వాళ్లకు పెన్షన్ సౌకర్యం ఏర్పాటైన తర్వాత వీళ్ల అసలు కథమొదలు పెట్టుతున్న వైనం ఏమనగా, మీకు నెలనెల పెన్షన్ వస్తుంది కదా! అంత డబ్బులు మీకు ఎందుకు అని వాళ్లని బాధపెడుతూ, భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ముఖ్యంగా కొందరు కోడళ్లు పెన్షన్ కొరకు వయోవృద్ధులను నీచాతి నీచంగా నిందిస్తూ, వాళ్లని అమర్యాదగా చూస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో నిరక్ష్యరాస్యులైన వయోవృద్ధులు 2007యాక్ట్ గురించి వాళ్లకు తెలియక ఎవరికి చెప్పాలో, ఏమి చేయాలో తెలియక వారి కుటుంబ సభ్యులు పెట్టే బాధలతో తనువులు చాలిస్తున్నారు. చాలామంది చదువుకున్నవారైతే ఎవరికైనా తెలియపరిస్తే తమ కుటుంబ గౌరవం, పరువు ప్రతిష్టలుపోతాయని, వాళ్లల్లో వాళ్లు మదనపడుతూ వృద్ధాప్యంలో వారి జీవితాలు మానసికక్షోభకు గురై మరణిస్తున్నారు. ఈ అంశాన్ని ప్రభుత్వాలు గుర్తించి, పెద్ద మనసుతో ఈ సమస్యకు శాశ్వతంగా మంగళం పలకాలని కోరుకుందాం. 2007 యాక్ట్ కమిటీలో భాగస్వాములైన పోలీసుశాఖ వారు ముఖ్యంగా గ్రామాలలో 2007యాక్ట్ ద్వారా వయోవృద్ధులకు సంక్రమించిన చట్టపరమైన రక్షణ, హక్కులగురించి కరపత్రాల ద్వారా అనౌన్స్‌మెంట్ (ప్రతి సంవత్సరం) సమావేశాలు నిర్వహించడం ద్వారా వాళ్లకు అవగాహన కల్పించి, తద్వారా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిని కొంతవరకైనా కట్టడి చేయవచ్చును. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకు వచ్చే ఔత్సాహికుల సహాయ సహకారాలతో తరచూ ఈ కార్యక్రమాలు చేపట్టిన యెడల ఇలాంటి దుశ్చర్యలకు స్వస్తి పలకవచ్చు. అలాగే రెవెన్యూశాఖ వారు గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా పీడిత వయోవృద్ధులను వాళ్లకు 2007 సీనియర్ సిటిజన్ యాక్ట్ గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించివాళ్లకు సహాయ సహకారాలు అందచేస్తూ, ప్రత్యక్షంగా, పరోక్షంగా కూడా వాళ్ల కష్టాలను బహిర్గ తం చేయవచ్చు అన్న విషయం గురించి వాళ్లకు అవగాహన కల్పించాలి. ●

# అశ్లీలత నిరోధానికి ఉమ్మడిపోరు అవసరం

వి.వి.వెంకటేశ్వర రావు

ఏ క్షణంలో కరోనా మహమ్మారి ప్రపంచంలో అడుగు పెట్టిందో కానీ ఒక్కొక్క అనర్థానికి దారులు వేసింది. ముఖ్యంగా ఏడాదిన్నర కాలం పాఠశాలలు మొదలుకొని ప్రభుత్వ కార్యాలయాల వరకూ మూసేయాల్సి వచ్చింది. దీంతో పిల్లల భవిష్యత్తుపై ఆందోళనలు వ్యక్తమైన నేపథ్యంలో ఆన్‌లైన్ క్లాస్‌లు తెరమీదికి వచ్చాయి. అప్పటినుండే పిల్లల్లో మార్పులు రావడం ప్రారంభమైంది. అయితే ఆన్‌లైన్ క్లాసులకు హాజరైనవిద్యార్థుల సంఖ్య 27శాతం నుండి 68 శాతం వరకూ ఉన్నట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. వీరిలో కేవలం 20శాతం విద్యార్థులు మాత్రమే ఎంతో శ్రద్ధగాక్లాసులకు హాజరయ్యారు. మిగిలిన 80శాతం పిల్లలు యూట్యూబు ఓపెన్ చేసి వేరు పనులల్లో మునిగిపోయారని విద్యాశాఖ స్పష్టం చేయడం గమనార్హం. ఆన్‌లైన్ తరగతుల పుణ్యమా అంటూ ఎక్కువ శాతం మంది బాలబాలికలు అశ్లీల చిత్రాలపై ఆసక్తి ప్రదర్శించినట్లు ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని కొయంబత్తూరుకు చెందిన ఓ స్వచ్ఛంద సంస్థ సర్వే నివేదికలో వెల్లడించింది. ఆన్‌లైన్లో ట్యూబులు, యాండ్రాయిడ్ మొబైల్ ఫోన్లలో బ్రౌజింగ్ ద్వారా ఎక్కువ మంది పిల్లలు అహింస, రౌద్రం, సెక్స్ విషయాలపై ఎక్కువ సమయాన్ని కేటాయించి, వాటిని ఆసక్తిగా చూశారని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్లు అందుబాటులోకి వచ్చాక ఫోర్న్ సైట్ల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. వీటిని బ్లాక్ చేయాలన్న డిమాండ్‌పై తర్జనభర్జనలు పడ్డాక ప్రభుత్వం వాటిని బ్లాక్ చేసింది. ప్రతి రోజు కొన్ని వందల సంఖ్యలలో లైంగిక వేధింపులు, మానభంగాలు, హత్యలు, అక్రమ సంబంధాలు, ఫేస్‌బుక్, వాట్సాప్, సోషల్‌మీడియా ద్వారా పరిచయాలు, అంతలోనే అమ్మాయిలను నిర్మూలించడం వంటి సంఘటనలు జరగని రోజు లేకుండా పోయింది. ముఖ్యంగా యవ్వన దశలో ఉన్న యువతీ యువకులు ఇప్పటి దుర్ఘటనల్లో బలిపశువులు కావడం దురదృష్టకరం. మీడియాలో ప్రధానంగా రీల్స్ చేయడం ప్రారంభమైనప్పటి నుండి తాత్కాలిక ప్రేమలు పుట్టుకొచ్చాయి. ఈరీల్స్ లో యువతీ యువకులుకాదు. కొత్తగా పెళ్లైనవారు కూడా అధిక సంఖ్యలో రీల్స్ చేయడం, భర్తకు నచ్చకపోవడమో, లేద ఆభార్యకు రీల్స్ చేయం భరించలేకపోవడమో కారణాలలో అర్థాంతరంగా వారి జీవితాలను నాశనం చేసుకుంటున్న సందర్భాలు ఇప్పటికీ అక్కడక్కడా జరుగుతుండటం ఎంతో దురదృష్టకరం. సోషల్ మీడియాలో యువతీ యువకులు వచ్చే కామెంట్స్, లైక్స్, షేరింగ్స్‌తో వీరంతా రెట్టించిన ఉత్సాహంతో వాటిపై దృష్టి కేంద్రీకరిస్తున్నారు. కానీ వాటి పరిణామాలు ఎంతో తీవ్రంగా ఉంటున్నాయి. పిల్లల వెకిలి చేష్టలకు తల్లితండ్రులు జీవితాంతం బాధపడాల్సిన దుస్థితి కలుగుతోంది. దీనంతటికీ కారణాలపై మరింతలోతైన అధ్యయనం చేయాల్సి ఉంది. ఇటువంటి పరిస్థితుల నుండి యువతీ యువకులను రక్షించేందుకు సుప్రీం కోర్టు రంగంలోకి దిగింది. అశ్లీలత విచ్చలవిడిగా హెచ్చుమీరుతున్న నేపథ్యంలో కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినా ఫలితం మాత్రం శూన్యం. వ్యక్తిగత సమాచారాన్ని ఉద్దేశ్యపూర్వకంగా బహిరంగపరుస్తున్న అశ్లీల దృశ్యాలు, సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉండేలా చేస్తున్న వెబ్‌సైట్‌లను నిలిపివేసినట్లు ప్రభుత్వం వెల్లడించినా ఆశించిన ఫలితం కనిపించడంలేదు. ఇలాఉంటే ప్రభుత్వం మరోవైపు పెగాసస్ పేరుతో దేశప్రజల వ్యక్తిగత సమాచారాన్ని తస్కరిస్తుంది. ఇమెయిల్స్‌ను హ్యాక్ చేస్తోంది. చైల్డ్ ఫోటోగ్రఫీ వెబ్‌సైట్లు భారత్ వెలుపలివే అని గత ఏడాది కేంద్రం స్పష్టం చేస్తూ 3000 పైగా అశ్లీల వెబ్‌సైట్‌లను కేంద్రం తొలగించింది. అయినా కొత్తకొత్త పేర్లతో ప్రతిరోజు కొన్ని వందలసైట్లు పునఃదర్శనమిస్తున్నాయి. సభ్యతగల సమాజంలో జీవించేహక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. అసభ్యత అనేది పలురకాల చట్టాలలో ఎంతోనేరం. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 297, సెక్షన్ 294 ప్రకారం అశ్లీలపు అంశాలతో ఉన్న పుస్తకాలను ప్రచురించటం, అసభ్యకరమైన పాటలుపాడటం. బహిరంగ ప్రదేశంలోనో లేదాసమీపంలోని వ్యక్తులతోఅసభ్యకరమైన పనులు చేయడాన్ని ఎంతో నేరంగా పరిగణిస్తారు. లైంగిక అసభ్యకరమైన చర్యలు ఆన్‌లైన్ ప్రసారం లేదా ప్రచురణను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంశిక్షించింది. పోస్ట్ ఆఫీస్ చట్టం పోస్ట్‌ద్వారా అసభ్యకరమైనఅంశాలను ప్రసారం చేయాడాన్ని నిషేధించింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఇతర చట్టాలు కూడా ఉన్నాయి. కానీ దురదృష్టకరమైన విషయం ఏమిటంటే అశ్లీలతచట్టం విస్తృతమైనప్పటికీ రోజువారీ కార్యకలాపాలను కవర్ చేస్తుంది. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 292 ప్రకారం 'ఒక పుస్తకం, కరపత్రం, అశ్లీలత రచనలు, అశ్లీలపెయింట్స్, ప్రాతినిధ్యం, బొమ్మ లేదా మరేదైనా వస్తువు అసభ్యకరంగా ఉన్నట్లయితే వివేకవంతమైన ఆసక్తి విజ్ఞప్తి చేస్తే అశ్లీలంగా పరిగణించబడుతుంది. దాని ప్రభావం వ్యక్తి దిగజార్చేలా, అవినీతికి దారితీస్తుందని చట్టంలో పేర్కొంది. భారతీయ శిక్షాస్మృతిలోనిలోని సెక్షన్ 294 బహిరంగ ప్రదేశంలో అసభ్యకరమైన చర్యలు, పదాలను ఉపయోగించిన వారిని శిక్షిస్తుంది. అలాగే అశ్లీలత ఇతరులను ఇబ్బందుల పాలు చేస్తే దాన్నినేరంగా పరిగణిస్తారు. ఈ చట్టం ప్రకారం దోషిగా తేలిన వ్యక్తికి మూడు నెలలవరకూ జైలుశిక్ష విధించే వీలుంది. సెక్షన్ 292 ప్రకారం అసభ్యపదజాలంలో ఉన్న పుస్తకాలను ముద్రించడం నేరపూరితమైనవిగా పరిగణిస్తారు. ఇంటర్నెట్, సోషల్ మీడియా రావడం అశ్లీలత చట్టంమరింత అభివృద్ధి చెందింది. సమాచారం సాంకేతిక చట్టంలోనిసెక్షన్ 67ప్రకారం, ఎలక్ట్రానిక్ రూపంలో అసభ్యకరమైన విషయాలను ప్రచురించిన లేదా ప్రసారం చేసే వారెవరైనాశిక్షార్హులే. అశ్లీలతను అరికట్టాలంటే అంతా కలసికట్టుగా పోరాటం చేయాల్సిన అవశ్యకత ఎంతో ఉంది. ●

# 2025లో తొలి మానవ సహిత అంతరిక్ష యాత్ర



నింగిలోకి దూసుకెళ్తున్న పిఎస్ఎల్‌వి సి-58 రాకెట్

**● ఈ యేడాది మొత్తం గగన్‌యాన్ పరిశోధనలు, పరీక్షలు ● ఇక ప్రతి నెలా రాకెట్ ప్రయోగమే ● షార్ నుంచి ఇస్రో రాకెట్లే కాదు.. ప్రైవేటువి కూడా ● మహిళా శాస్త్రవేత్తలకు మరింత ప్రోత్సాహం ● భారత్ అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్**

**శ్రీహరికోట (తడ), జనవరి 1 ప్రభాతవార్త:** 2025లో భారత్ తొలి మానవ సహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ ప్రయోగం చేపడుతుందని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. సోమవారం శ్రీహరికోటలోని మీడియా సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ, భవిష్యత్ రాకెట్ ప్రయోగాల గురించి వివరించారు. నూతన సంవత్సరం తొలిరోజున విజయవంతంగా పిఎస్ఎల్‌వి సి-58 రాకెట్‌ను ప్రయోగించిన శాస్త్రవేత్తలను అభినందించారు. దేశ ప్రజలకు కూడా ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రయోగం ఎంతో విలువైనదని, అంతరిక్షం నుంచి ఎక్స్‌రే కిరణాల సమగ్ర అధ్యయనం కోసం ప్రయోగించామని ఆయన చెబుతూ శాస్త్రవేత్తలు జాతికి ఇచ్చిన బహుమతిగా పేర్కొన్నారు. ఈ ఏడాది మొత్తం విభిన్న తరహా రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగించనున్నట్లు సోమనాథ్ చెప్పారు. కనీసం 12 నుంచి 14 రాకెట్లను వివిధ ఉపగ్రహాలు అంతరిక్షంలో చేరేందుకు ప్రయోగిస్తామన్నారు. రెండు జిఎస్ఎల్‌వి రాకెట్ల ప్రయోగం ఉంటుందని, అందులో ఒకటి మన దేశ సౌలభ్యం కోసం ఇన్‌శాట్ 3డిఎస్ కాగా, మరొకటి ఇస్రో-నాసా సంయుక్తంగా రూపొందించిన ఉపగ్రహంగా పేర్కొన్నారు. కనీసం మరో మూడు పిఎస్ఎల్‌వి రాకెట్లను షార్ నుంచి ప్రయోగిస్తామని, ఎస్ఎస్ఎల్‌వి 3 ప్రయోగంకూడా ఈ ఏడాదే ఉంటుందన్నారు. గగన్‌యాన్‌కు సంబంధించి ముందస్తు ప్రయోగాలు మరిన్ని జరుపుతామన్నారు. 2023లో టెస్ట్ వెహికల్ ప్రయోగం విజయవంతమైన నేపథ్యంలో అటువంటివి మరో రెండు ప్రయోగాలు ఉంటాయన్నారు. ఇప్పటికే గగన్‌యాన్‌కు సంబంధించి హెలికాప్టర్ టెస్ట్, ప్యాడ్ అబార్ట్ టెస్ట్ వంటివి ఎన్నో చేసి ఉన్నామని, నూతన సంవత్సరంలోనూ అటువంటివి పలు పరీక్షలు జరిపి 2025కల్లా అసలుసిసలైన మానవ సహిత అంతరిక్ష యాత్రకు గగన్‌యాన్‌కు సిద్ధం చేస్తామన్నారు. ప్రస్తుతం ఇస్రోలో మహిళా శాస్త్రవేత్తలకు ఎంతో ప్రాధాన్యత ఉందని, దీన్ని మరింత పెంచుతామని కూడా ఆయన చెప్పారు.

**చంద్రుని పైకి కూడా మనుషులను...**

మ్యాన్ ఆన్ మూన్ పేరుతో 2040కల్లా చంద్రుడి పైకి తొలిసారి మనిషిని పంపించే ప్రయోగానికి ఇస్రో సిద్ధమవుతోందని, ఈ ప్రయోగానికి ముందే మానవ సహిత గగన్‌యాన్ ప్రయోగానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ అన్నారు. ఆ తర్వాత అసలు సిసలు మ్యాన్ ఆన్ మూన్‌పై పూర్తి దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన సౌకర్యాలను సమకూర్చుకుంటున్నట్లు చెప్పారు. తమిళనాడులోని కులశేఖరపట్టణంలో మరో రాకెట్ ప్రయోగ వేదిక గురించి అక్కడి మీడియా వారు ప్రశ్నించగా, స్థల సేకరణకు సంబంధించిన అంశం పూర్తయిందని, చిన్న రాకెట్లు, ప్రైవేటు సంస్థల రాకెట్లు కూడా అక్కడి నుంచి భవిష్యత్తులో ప్రయోగించుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులకు రాకెట్ ఉపగ్రహాల నమూనాలు సగర్వంగా ప్రదర్శించారు. సోమనాథ్‌తో పాటు మిషన్ డైరెక్టర్ ఎం.జయకుమార్, శాటిలైట్ డైరెక్టర్ బ్రందాన్ మెహతో, విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఎస్.ఉన్నికృష్ణన్ నాయర్, ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్ డాక్టర్ వి.నారాయణన్, యుఆర్ఎస్‌సి డైరెక్టర్ కె.శంకరన్, ఎస్‌డిఎస్‌సి షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, ఇస్ట్రాక్ డైరెక్టర్ బిఎన్ రామకృష్ణ, ఐఐఎస్‌యు డైరెక్టర్ ఇఎస్ పద్మ కుమార్, ఎంఎస్ఎ గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ తదితరులు పాల్గొని మాట్లాడారు.



షార్‌లో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్



## లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సొంతంగా 290 సీట్లలోపోటీ!

### బీహార్ సిఎం నితీష్‌కుమార్‌కు ఇండియా కన్వీనర్ పదవి

**న్యూఢిల్లీ, జనవరి 1:** లోక్‌సభ ఎన్నికల్లో ఎన్ని సీట్లలో స్వతంత్రంగా పోటీచేయాలనే అంశంపై ఇండియాకూటమి పార్టీలు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి. ప్రధాన జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 290 సీట్లలో పోటీచేయాలని నిర్ణయించినట్లు పార్టీనేతలు చెపుతున్నారు. గతనెల 29,30 తేదీల్లో జరిగిన కూటమి సమావేశంలో పార్టీలన్నీ కూడా ఈమేకు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తేలింది. కూటమి నిర్ణయాలను రూపొందించేందుకు ఏర్పాటయిన అలయన్స్ కమిటీ ఇందుకు సంబంధించినసమగ్రనివేదికను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేకు సమర్పించింది. దీనికి ముందుగా జనవరి నాల్గవ తేదీ ఆయన మరో కీలక సమావేశం ఏర్పాటుచేస్తున్నారు. సీట్ల పంపకాలేర్పాట్లు ఖరారు చేసేందుకు అన్ని రాష్ట్రాల పార్టీ అధ్యక్షులు సిఎల్‌పి నేతలతో ఆయన సమావేశంలో చర్చించనున్నారు. దేశవానయప్తంగా తమ భాగస్వామ్య పార్టీలనుంచి 85 లోక్‌సభ సీట్లను కాంగ్రెస్ పార్టీ కోరే అవకాశం ఉందనికూడా తెలుస్తోంది. పార్టీ అంతర్గత చర్చల అనంతరం భాగస్వామ్య పార్టీలతో సీట్లపంపకాల ఒప్పందాన్ని స్థిరపరిచేందుకు తదుపరి సంప్రదింపులు జరపనుంది. తద్వారా కూటమి భాగస్వామ్య పార్టీలను మరింత బలపడేలాచేస్తూనే గరిష్టంగా ఎన్నికల గెలుపు అవకాశాలను మరింతపెంచుకోవాలని కాంగ్రెస్ ఆలోచనతోఉంది. అలాగే కూటమి ఏర్పాటయిన తర్వాత ఇండియా బ్లాక్‌లో తొలి కీలక నిర్ణయం జరుగుతోంది. కూటమిలో కీలక బాధ్యతలను బీహార్ సిఎం, జెడియు చీఫ్ నితీష్ కుమార్‌కు అప్పగించనున్నట్లు కూటమి నేతలనుంచే వినిపిస్తోంది. నితీష్‌కుమార్‌ను కూటమి కన్వీనర్‌గా చేసే విషయాన్ని కాంగ్రెస్ సీరియస్‌గా పరిశీలిస్తోంది. ఇది జనతాదళ్ చిరకాల డిమాండ్‌గాకూడా ఉంది. కన్వీనర్‌పదవి అప్పగించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆయనతో సంప్రదింపులు ముమ్మరంచేస్తోంది. కుల ఆధారిత లెక్కలు, రిజర్వేషన్ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేముందు కాంగ్రెస్ తమను ముందుగా సంప్రదించలేదని నితీష్ ఇటీవల ఆపార్టీపై రుసరుసలాడిన సంగతి తెలిసిందే. అలాగే కూటమిలో కీలకంగా మెలుగుతూనే తన సొంతపార్టీలో ఎలాంటి చీలికలకు ఆసానకరం లేకుండా నితీష్‌కుమార్ వేగంగా పావులు కదిపారు. పార్టీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో జెడియు అధ్యక్షపదవికి లలన్‌సింగ్ రాజీనామాచేయడం వెంటనే జెడియు చీఫ్ పగ్గాలు నితీష్‌చేపట్టడం చకచకా జరిగిపోయాయి.

కీలకమైన లోక్‌సభ ఎన్నికలు తరుముకొస్తున్నవేళ పార్టీ దిగ్గజమైన నితీష్‌కుమార్ అధ్యక్ష పగ్గాలు చేపట్టాల్సిన అవసరం ఎంతో ఉందని పార్టీ నేతలు చెప్పడంతో లలన్‌సింగ్ అత్యవసర రాజీనామా చేయడం ఆపై వెంటనే నితీష్ జాతీయ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎంపిక కావడం చకచకా జరిగిపోయాయి. ఆర్జేడియి లలన్‌సింగ్ దగ్గరవుతున్నారన్న సంకేతాలపై నితీష్ అప్రమత్తం అయ్యారు.



## జైలుకు వెళ్లేందుకూ సిద్ధంగా ఉండండి

### కార్యకర్తలతో కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, జనవరి 1:** ప్రజా శ్రేయస్సు కోసం తాము ఎంచుకున్న మార్గంలో జైలుకు వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉండాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలతో జరిగిన వర్చువల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములుగా చేయడంతో తమ పార్టీ ప్రజాదరణ పొందిందని కేజ్రీవాల్ అన్నారు. ప్రస్తుతం జైలు శిక్ష అనుభవిస్తున్న పార్టీ నేతలను చూసి గర్వంగా ఉందన్నారు. 'పిల్లలకు ఉన్నతమైన విద్య, పేదలకు ఉచిత వైద్యం గురించి మాట్లాడితే మనం జైలుకు వెళ్లాల్సిందే. అందుకు మనం సిద్ధంగా ఉండాలి. మనం సమస్యలపు ఎదుర్కొంటున్నామని భావిస్తున్నా. కానీ అందుకు బాధపడనవసరం లేదు. ఈ రోజు జైలులో ఉన్న మన నేతలనే మన హీరోలు. వారందరినీ చూసి చలా గర్వపడుతున్నా' అని అన్నారు. కేంద్రంలోని బిజెపి దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని తమ పార్టీ నేతలను జైలుకు పంపిందని ఆరోపిస్తూ ఆయన పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలోని ఏ ఇతర పార్టీలు దృష్టిసారించని సమస్యలపై తమ పార్టీ దృష్టి కేంద్రీకరించిందని అన్నారు. దేశంలో మొదటిసారి ప్రజలకు తమ పార్టీ ప్రత్యామ్నాయంగా మారిందన్నారు. ఇలాంటి రాజకీయాలను ప్రజలు ఇష్టపడడం ప్రారంభించారన్నారు.

## ఒక్కసారిగా 21 భూకంపాలు..

### గజగజ వణికిన జపాన్

### రిక్టర్ స్కేలుపై 6.5 గా నమోదు: సునామీ హెచ్చరికలు జారీ

### ప్రమాదప్రాంతాలనుంచి వెళ్లిపోవాలని ప్రధాని కిషిడా సందేశం



**టోక్యో జనవరి 1:** జపాన్‌లో సంభవించిన భూకంపం ధాటికి సునామి తరహాలో సముద్రకెరటాలు ఒక మీటరు ఎత్తుకు లేచి ప్రజలను భయకంపితులనుచేసాయి. ఇషికావాప్రాంతంలోని నోటో రీజియన్‌లో సోమవారం 7.5 అయస్కాంత తీవ్రతతో కలిగిన భూకంపం సంభవించింది. ప్రధాన దీవి హోన్షులో జపాన్‌వైపున సాయంత్రం 4.10 గంటలకు ఈ భూకంపం సంభవించింది. జపాన్ వాతావరణశాఖకూడా ఈ భూకంపప్రకంపనలు రిక్టర్‌స్కేలుపై 7.6గా నమోదయ్యాయని ప్రకటించింది. కొత్తసంవత్సరపు సెలవురోజున 3.2 అయస్కాంత ప్రభావిత శక్తి ఉన్న భూప్రకంపనలు సుమారు 50వరకూ సంభవించాయని వెల్లడించింది. కుటుంబాలన్నీ కూడా కొత్త సంవత్సర వేడుకల్లో నిమగ్నం అయిన తరుణంలో ఈ భూకంపం తీవ్ర ఆందోళనను కలిగించింది. టివి ఛానళ్లుకూడా సాధారణ సేవలస్థానంలో ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారం చేసాయి. ప్రధాని ఫుమియో కిషిడా సందేశం ఇస్తూ ప్రమాదకర ప్రాంతాలనుంచి ప్రజలు తక్షణమే ఖాళీచేసి వెళ్లిపోవాలని, ఎగువ ప్రాంతాలకువెళ్లాలని సూచించారు. విలువైన వస్తుసామగ్రి, ఇండ్లుకంటే ఇపుడు ప్రాణాలుముఖ్యమని ముందు ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాలనుంచి ఖాళీచేయాలని కోరారు. సముద్ర తరంగాలు నాలుగు అడుగుల ఎత్తున లేచి ఎగిసిపడ్డాయి. వజిమా పోర్టుప్రాంతంలో మరింత ఉధృతంగా కెరటాలు ఒడ్డుకు కొట్టుకువచ్చాయి. కొన్ని ప్రాంతాల్లో చిన్నపాటి సునామిలు కూడాసంభవించినట్లు సీస్మాలజీ విభాగంప్రకటించింది.

హోక్కైడో దీవిలోని ఉత్తరప్రాంతంలో ఈభూకంపం సంభవించిందని తేలింది. జపాన్ వాతావరణశాఖ ఒక ప్రకటన జారీచేస్తూ భారీ సునామి హెచ్చరికలు చేసింది. ఐదు మీటర్ల ఎత్తువరకూ అలలు ఎగిసిపడతాయని తెలిపింది. అయితే భూకంపం తర్వాత అస్థాయీ ప్రకంపనలు మళ్లీ రాలేదు. అమెరికా పసిఫిక్ సునామి హెచ్చరిక కేంద్రం కూడా ఇందుకు సంబంధించి హెచ్చరికలుచేసింది. కోస్తా వెంబడి 300 కిలోమీటర్లవరకూ సునామి ప్రమాదాలుంటాయని హెచ్చరించింది. భూకంపం, సునామిలవల్ల జరిగిన నష్టాన్ని అంచనావేస్తున్నట్లు జపాన్ ప్రభుత్వం ప్రకటించింది. రాజధాని టోక్యనగరానికి 300 కిలోమీటర్ల దూరంలో ఈసంఘటన జరిగింది. ప్రభుత్వ ప్రతినిధి యోషిమాసా హాయాషి మాట్లాడుతూ శిధిలం అయిన భవనాలకింద ఆరుగురు చిక్కుకున్నారని, తీవ్ర గాయాలయినట్లు తెలిసిందన్నారు. అయితే ఎన్ని ఇళ్లు ధ్వంసం అయ్యాయన్నది ఇప్పటికిప్పుడు చెప్పలేమన్నారు. టోయామాలోని 33,500 కుటుంబాలవరకూ ఈ భూకంపబారిన పడ్డాయి. చెక్కతో తయారుచేసిని ఇళ్లుకావడంతో వరుసవెంబడి కూలిపోవడం కనిపించాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. భూకంపం, సునామి హెచ్చరికలతో అనేక హైవేలను మూసివేసారు. బుల్లెట్‌రైళ్లను కూడాసస్పెండ్‌చేసారు. జపాన్‌లో భూకంపాలు కొత్తేమీ కాదు. 2011 మార్చినెలలో 9.0 తీవ్రత కలిగిన భూకంపం సంభవించింది. ఆతర్వాత సునామి రావడంతో సుమారు 18,500 మంది ఆచూకీ గల్లంతయింది. ఫుకుషిమా అణుప్లాంట్‌లో మూడు రియాక్టర్లు కరిగిపోయాయయని అప్పట్లోప్రకటించింది. చెర్నోబిల్ అణుప్రమాదం తర్వాతఅత్యంత తీవ్రస్థాయిలో ఈ ప్రమాదం జరిగిందని జపాన్‌ప్రకటించింది. అయితేనేటి భూకంపం, కారణంగా ఎలాంటి సంఘటనలునమోదుకాలేదని షికా అణువిద్యుత్‌ప్లాంట్ అధికారులుప్రకటించారు.



## హిట్ అండ్ రన్ కేసులో కొత్త చట్టానికి వ్యతిరేకంగా డ్రైవర్ల ఆందోళన

**న్యూఢిల్లీ, జనవరి 1:** కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భారత న్యాయ సంహిత చట్టానికి వ్యతిరేకంగా లారీ, ప్రైవేటు బస్ డ్రైవర్లు ఆందోళనకు దిగారు. కొత్త చట్టంలో హిట్ అండ్ రన్ కేసులో శిక్ష పెంపును వ్యతిరేకిస్తూ దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిరసన చేపట్టారు. పాత చట్టం ప్రకారం హిట్ అండ్ రన్ కేసులో దోషిగా తేలితే రెండేళ్ల జైలుశిక్ష విధించేవారు. నూతనంగా తీసుకొచ్చిన భారత న్యాయ సంహిత చట్టంలో పదేళ్లు జైలు శిక్ష, రూ. ఏడు లక్షలు జరిమానా విధించేలా మార్పులు చేశారు. కొత్త చట్టం వల్ల కొత్తవారు ఈ వృత్తిని చేపట్టేందుకు ముందుకు రారని డ్రైవర్ల సంఘాలు ఆరోపించాయి. "ఉద్దేశపూర్వకంగా యాక్సిడెంట్ చేయాలని ఎవరూ అనుకోరు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించే క్రమంలో మూకదాడి జరిగే అవకాశం ఉంటుందనే భయంతో అక్కడి నుంచి వెళ్లిపోతారు. కొన్నిసార్లు పొగమంచు కారణంగా ప్రమాదాలు జరుగుతాయి. అందుకు డ్రైవర్‌కు పదేళ్ల జైలుశిక్ష విధించడం సమంజసం కాదు. ఇప్పటికే రవాణా రంగం 30 శాతం డ్రైవర్ల కొరతను ఎదుర్కొంటోంది.

ఈ క్రమంలో కొత్త చట్టం కారణంగా ఈ వృత్తిని చేపట్టేందుకు కొత్తవాళ్లు ఆసక్తి చూపరు' అని డ్రైవర్ల సంఘాల నాయకులు ఆరోపించారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా ఢిల్లీ, హర్యానా, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లో లారీ డ్రైవర్లు జాతీయ రహదారులను నిర్బంధించి తమ నిరసన తెలిపారు. హిట్ అండ్ రన్ కేసులో విధించే శిక్షకు సంబంధించి డ్రైవర్ల సంఘాల అ భిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని, చట్టంలో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు.

## జమ్మూకాశ్మీర్‌పై అమిత్‌షా కీలక సమావేశం

**న్యూఢిల్లీ,జనవరి 1:** జమ్ముకశ్మీర్‌లో శాంతి భద్రతలు, జీరో టెర్రర్ ప్లాన్ తదితర అంశాలపై చర్చిందుకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా నేతృత్వంలో మంగళవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. శాంతి భద్రతలు, జీరో టెర్రర్ ప్లాన్ తదితర అంశాలపై చర్చిందే అవకాశం ఉంది. ఈ సమావేశంలో జమ్ముకశ్మీ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, చీఫ్ సెక్రెటరీ అటల్ దుల్లూ డీజీపీ స్వైన్ పాల్గొంటారు. వీరితో పాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్ భల్లా, ఇంటిలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్ డేకా తదితర ఉన్నతాధికారులు హాజరు కానుండటంతో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. జమ్ముకశ్మీర్‌లో 2021లో రూ.28,400కోట్ల విలువైన పారిశ్రామిక అభివృద్ధిపనులకు కేంద్రంశ్రీకారం చుట్టింది. వీటి పురోగతిపై అమిత్ షా చర్చించే అవకాశమున్నట్లు విశ్వసనీయ సమాచారం.

ఉగ్రవాదుల సమాచార వ్యవస్థను నిర్మూలించేందుకు 360 డిగ్రీల భద్రతా యంత్రాం గాన్ని పటిష్టం చేయనున్నట్లు అమిత్‌షా వెల్లడించారు. చైనా,పాకిస్థాన్‌నుంచి ముప్పు పొంచి ఉండడంతోపాటు ఇటీవలకాలంలో ఉగ్రకదలికలు ఎక్కువవుతున్న నేపథ్యంలో ఈ సమావేశంలో ఏయే అంశాలు చర్చకు వస్తాయన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.



## 97.38% వెనక్కివచ్చిన రెండువేల రూపాయలనోట్లు: ఆర్బీఐ

**న్యూఢిల్లీ,జనవరి 1:** పెద్దనోట్ల చెలామణీనుంచి తప్పించిన రెండువేల రూపాయల కరెన్సీ నోట్లు ఇప్పటివరకూ 97.38శాతం బ్యాంకులకు జమ అయ్యాయని భారతీయ రిజర్వుబ్యాంకుప్రకటించింది. గత ఏడాది మే నెలనుంచి రెండువేల నోట్లను చెలామణినుంచి ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించిన తర్వాత నేటివరకూ 97.38శాతం వరకూ చెలామణీలో ఉన్న నోట్లు బ్యాంకులో డిపాజిట్ అయ్యాయన్నారు. మొత్తం రెండువేల నోట్లు చెలామణీలో 3.56 లక్షలకోట్లుగా ఉన్నాయని, ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించిన తర్వాత గత ఏడాది డిసెంబరు 29వ తేదీనాటికి 9330 కోట్లు మాత్రమే జమకావాల్సి ఉందని అన్నారు. దీన్నిబట్టిచూస్తే 97.38శాతం నోట్లు జమ అయ్యాయని ఆర్‌బీఐ వెల్లడించింది. రిజర్వుబ్యాంకు పరిధిలోని మొత్తం 19 బ్రాంచ్ శాఖల్లోను ఈ నోట్లనుమార్పిడిచేసుకునే సౌకర్యం ఉందని ఆర్బీఐ వెల్లడించింది. ఉపసంహారణకు గడువు అక్టోబరు వరకూ మాత్రమే ఉంది. వ్యక్తులు, సంస్థలు ఎవరైనా సరే నోట్లను మార్పిడిచేసుకోవచ్చని, లేదా డిపాజిట్‌చేసుకునే వెసులుబాటు కల్పించింది. ఇండియా పోస్ట్‌ద్వారా కూడా వాటిని మార్పిడిచేసుకుంటున్నట్లు ఆర్బీఐ వెల్లడించింది. ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లోకానీ లేదా వారి బ్యాంకు ఖాతాలకు కానీ జమచేసుకునే సౌలభ్యం ఉందని ఆర్బీఐ వివరించింది.

## రూ. 1.64 లక్షల కోట్లకు పెరిగిన జీఎస్టీ వసూళ్లు

**న్యూఢిల్లీ, జనవరి 1:** దేశవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్ల డిసెంబరునెలలో గణనీయంగా పెరిగాయి. నవంబరుతో పోలిస్తే పదిశాతం పెరిగి 1.64 లక్షలకోట్లకు చేరాయని కేంద్రంప్రకటించింది. అదే గత ఏడాది డిసెంబరునెలలో 1.49 లక్షల కోట్లుమాత్రమే వసూలుచేయగలిగింది. గత ఏడాదితోపోలిస్తే 10.3శాతంపెరిగినట్లు తేలింది. జీఎస్టీ వసూళ్ల వరుసగా ఆరోనెలలో కూడా 1.60 లక్షలకోట్లను అధిగమించాయి. స్థూలంగా మొత్తం జీఎస్టీ వసూళ్ల 12శాతం వార్షిక వృద్ధితోపెరిగి ఏప్రిల్ డిసెంబరు మధ్యకాలంలో గత ఏడాది 14.97 లక్షలకోట్లుగా ఉన్నట్లు మంత్రిత్వశాఖ ప్రకటించింది.

అదే గత ఏడాది ఇదే కాలంలో జీఎస్టీ వసూళ్ల స్థూలం అంటే 2022 ఏప్రిల్ డిసెంబరు మధ్యకాలంలో 13.40 లక్షలకోట్లుమాత్రమేనని కేంద్రం ప్రకటించింది. నెలవారీగా సగటు జీఎస్టీ వసూళ్ల గడచిన తొమినమదినెలలకాలంలో చూస్తే 1.66 లక్షలకోట్లుగా ఉన్నాయి. ఇదే కాలంలో గత ఏడాది నమోదుచేసిన 1.49 లక్షలకోట్లకంటే 12శాతం ఎక్కువ అని కేంద్ర ఆర్థికశాఖ ప్రకటించింది.

డిసెంబరు నెలలో 1,64,882 కోట్లు వసూలు కాగా సిజిఎస్టీ 30,443కోట్లు, ఎస్‌జిఎస్టీ 37,935కోట్లు, ఐజిఎస్టీ 84,255కోట్లుగా ఉన్నాయి. ఈ మొత్తంలోనే దిగుమతుల రూపంలో 41,534 కోట్లుగా ఉంది. సుంకంరూపంలో 12,249 కోట్లుగా ఉంది. దిగుమతిచేసుకున్న వస్తువులపై సుంకం రూపంలోకూడా 1079 కోట్లు వసూలుచేసినట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ వివరించింది.

## బాంబు దాడిలో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజహార్ మృతి?



**ఇస్లామాబాద్, జనవరి 1:** వరల్డ్ మోస్ట్ వాంటెండ్ ఉగ్రవాది మసూద్ అజహార్ (55) మృతి చెందాడా?.. సోమవారం ఉదయం గుర్తుతెలియని దుండగులు జరిపిన బాంబు దాడిలో మసూద్ చనిపోయినట్లు సమాచారం. 1999లో కాందహార్ విమాన హైజాక్ జరిగింది ఇతని విడుదల కోసమే. భారత పార్లమెంట్‌పై 2001లో జరిగిన దాడితోపాటు 2008 ముంబై దాడులు, 2016లో పఠాన్‌కోట్ దాడి, 2019 పుల్వామా దాడులకు కారణమైన జైషే మహమ్మద్ సంస్థను స్థాపించింది అజహారే. మహమూద్ మసూద్ అజహార్ అల్వీ.. ఉగ్ర సంస్థ జైషే మహ్మద్ స్థాపకుడు. సోమవారం ఉదయం భవల్‌పూర్ మసీదు నుంచి తిరిగి వెళ్తున్న క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు అతనిపై బాంబు విసిరినట్లు కథనాలు వెలువడుతున్నాయి. మసూద్ అజహార్ మృతిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

మరోవైపు పాక్‌లో గత కొంతకాలంగా ఉగ్రవాదులు.. ఉగ్ర సంస్థల నేతలు మిస్టరీ పరిస్థితుల్లో మృతి చెందుతున్న సంగతీ తెలిసిందే.

పాకిస్థాన్ పంజాబ్ రాష్ట్రంలో ఓ విద్యావంతుల కుటుంబంలో పుట్టిన అజహార్.. కశ్మీర్ స్వేచ్ఛ పేరిట ఉగ్ర కార్యకలాపాలకు దిగాడు. బ్రిటన్‌కు జిహాదీని పరిచయం చేసింది ఇతనే. భారత్ ఇతన్ని అరెస్టు చేస్తే.. ఇతని విడుదల డిమాండ్‌తో ఏకంగా విమానం హైజాక్ చేశారు. కాందహార్ హైజాక్ ఘటనగా భారత్‌కు ఒక మాయనిమచ్చగా మిగిలిపోయిందా ఘటన. జైలులో ఉన్నప్పుడు అమెరికా దర్యాప్తు సంస్థలు.. ఇంటర్‌పోల్ సైతం ఇతన్ని గతంలో ప్రశ్నించాయి. 2019, మే 1న ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఇతన్ని ఇతని అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది.

**భారత్ పట్టుకుంటే..**

1994లో అజహార్ ఫేక్ ఐడి మీద శ్రీనగర్‌కు చేరుకున్నాడు. అక్కడ రెండు వర్గాల మధ్య ఉద్రిక్తతలను రెచ్చగొట్టే యత్నం చేయాలనుకున్నాడు. అయితే భారత భద్రత బలగాలు ఫిబ్రవరిలో అనంతనాగ్ జిల్లా ఖానాబల్ దగ్గర అజహార్‌ను అరెస్టు చేశాయి. అప్పటి నుంచి పాక్ ప్రేరేపిత ఉగ్రసంస్థలు అతన్ని బయటకు రప్పించే ప్రయత్నాలు చేస్తూవచ్చాయి. చివరకు.. 1999 డిసెంబరులో మసూద్ అజహార్ సానుభూతిపరులు ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం-814ను హైజాక్ చేసి కాందహార్‌కు తరలించారు. ఆ సమయంలో కాందహార్ పాక్ ఐఎస్ఐ మద్దతులో తాలిబన్ల అధీనంలో ఉండేది. అయితే ఈ కిడ్నాప్ వ్యవహారానికి అజహార్ సోదరుడు అబ్దుల్ రౌఫ్ అజహార్ నేతృత్వం వహించాడు.

విమాన ప్రయాణికుల విడుదల కోసం జరిపిన దౌత్యపరమైన చర్చలు విఫలంకావడంతో.. అప్పటి భారత ప్రభుత్వం అజహర్‌ను విడుదల చేయాల్సి వచ్చింది. కోట్ భల్వాల్ జైలు నుంచి అప్పటి పోలీసు అధికారి శేష్‌పాల్ వైద్ నేతృత్వంలో అజహార్ అప్పగింత జరిగింది. ఆ తర్వాత ఐఎస్ఐ సంరక్షణలోనే చాలా కాలం అజహర్ పాక్ అంతటా స్వేచ్ఛగా తిరుగుతూ బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించాడు. అయితే పాక్ మాత్రం అజహార్ తమ దగ్గర లేడంటూ బుకాయిస్తూ వచ్చింది.

## పెట్రోలు,డీజిల్ కార్లపై ఆంక్షలు పెంచిన హిమాచల్‌సర్కార్

**సిమ్లా, జనవరి 1:** వాయుకాలుష్యం నివారించేందుకుగాను హిమాచల్‌ప్రదేశ్‌ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు కీలకనిర్ణయాలు తీసుకున్నారు. పెట్రోలు డీజిల్ వాడకాలను తగ్గించడంతో పాటు విద్యుత్ వాహనాల కొనుగోలును ప్రోత్సహిస్తున్నారు. ఇకనుంచి ప్రభుత్వశాఖల్లో అవసరమైన వాహనాల కొనుగోళ్లలో పెట్రోలు, డీజిల్‌తో నడిచే వాహనాలను కొనుగోలుచేయడంపై నిషేధం విధిస్తూ సంచలన ఆదేశాలుజారీచేసింది. హిమాచల్ ప్రదేశ్‌లో వాయుకాలుష్యాన్ని నివారించేందుకే ఈనిర్ణయం తీసుకున్నట్లు సుఖు తెలిపారు. అలాగే పెట్రోలు, డీజిల్ వాహనాలకొనుగోళ్లపైనా ఆంక్షలు విధిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వశాఖలేవీకూడా 2024 జనవరి ఒకటవ తేదీనుంచి ఈ వాహనాలు కొనుగోలుచేయవద్దని ఆదేశాలు జారీచేసింది. క్లీన్ అండ గ్రీన్ హిమాచల్ లక్ష్యసాధనకోసమే ఈ కార్యాచరణ అమలుచేస్తున్నట్లు సిఎంఒనుంచి ప్రకటన విడుదల చేసారు. ఒకవేళ ఈ వాహనాలు కొనుగోలు చేయాలంటే మంత్రివర్గం ఆమోదం విధిగా ఉండాలని షరతులు విధించారు. ప్రస్తుతం ప్రభుత్వపరంగా ఉన్న విద్యుత్ వాహనాలు 185 ఉన్నాయని, ప్రైవేటు విద్యుత్ వాహనాలు 2733 ఉన్నాయని సీఎం తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు కేంద్రాలనుంచి వచ్చిన సమాచారంతో స్విట్జర్లాండ్‌కు చెందిన ఐక్యూ ఎయిర్ అనేసంస్థ ఏటా వాయుప్రమాణాలను అధ్యయనంచేస్తోంది. దీనితో ప్రపంచంలోనే అత్యంత కాలుష్యభరిత దేశాల జాబితాలో భారత్ ఎనిమిదో స్థానంలో నిలిచింది. అందువల్లనే ఇపుడు వాయుకాలుష్య నివారణకు కేంద్రంతోపాటు రాష్ట్రాలుకూడా కదిలివస్తున్నాయి. పర్యాటక రాష్ట్రంగా ప్రసిద్ధిచెందిన హిమాచల్‌కు వాహనాల్లో అత్యధికసంఖ్యలో పర్యాటకులు వస్తున్న సంగతి తెలిసిందే.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# విషాదం నింపిన న్యూ ఇయర్ సెలబ్రేషన్స్

## - ఇరువురి యువకులు మరణం ఒక వ్యక్తి గాయాలు.



ఆగిరిపల్లి జనవరి 1 ప్రభాతవార్త. : ఆగిరిపల్లి మండలం కనసానపల్లి లోని మామిడి తోటలో ముగ్గురు యువకులు న్యూ ఇయర్ సెలబ్రేషన్ చేసుకుని బుల్లెట్ పై వెళుతుండగా నేలబారు నూతిలో పడి ఇద్దరు యువకులు మరణించగా ఒక యువకుడు విజయవాడలో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి విజయవాడ మొగల్రాజపురానికి చెందిన తలచిన కృష్ణ చైతన్య(24), నున్న గ్రామానికి చెందిన శెట్టి సాయి కుమార్ (24), నున్న రాకేష్ (25) లు ఇంకొక ఇద్దరు స్నేహితులు ఆదివారం రాత్రి న్యూ ఇయర్ సెలబ్రేషన్ నిమిత్తం మండల పరిధిలోని కనసనపల్లి లో రాకేష్ తాతగారి మామిడి తోటలో సెలబ్రేషన్స్ చేసుకున్నారు. సోమవారం ఉదయం కృష్ణ చైతన్య సాయికుమార్ రాకేష్ ముగ్గురు బుల్లెట్ పై ఇళ్లకు బయలుదేరగా వెనుక మరొక బై కుపై ఇద్దరు స్నేహితులు వస్తున్నారు. దారిలో గేదఅడ్డు రాగా బుల్లెట్ పై ఉన్నవారు నేలబావి నూతిలోకి పడిపోయినట్లు వెనక వస్తున్న ఇద్దరు స్నేహితులు గ్రామ సర్పంచి సహాయంతో నున్న రాకేష్ ను కాపాడి విజయవాడ తరలించారు. కృష్ణ చైతన్య సాయికుమార్ ఇద్దరూ చనిపోయినట్లు స్థానిక ఎస్సై చంటిబాబు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రత్యేక అలంకారంలో అయ్యప్ప స్వామి



అత్తిలి – జనవరి 1( ప్రభాత వార్త ): నూతన సంవత్సర ఆరంభం సందర్భంగా అత్తిలి శివాలయం వద్ద గల అయ్యప్ప దీక్షా మందిరంలో స్వామి వారిని అయ్యప్పలు ప్రత్యేక పూజలు జరిపారు . స్వామి వారిని విశేషంగా అలంకరించారు .అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన జరిపారు. ఆలయ గురుస్వామి ఇంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అర్చకుడు ఐలూరి రాజశేఖర శర్మ అర్చనలు చేసారు. .

## కలెక్టర్ వెంకటేష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ ప్రశాంతి

ప్రభాతవార్త–ఏలూరు : రానున్న సాధారణ ఎన్నికలలో ఎటువంటి శాంతి, భద్రతల సమస్యలు రాకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళికలను ఇప్పటినుండే సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతికి సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు ఎస్పీ మరియు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ నక్కా సూర్యచంద్రరావు, ఏలూరు,



నూజివీడు డిఎస్పీలు శ్రీనివాసరావు, అశోక్ గౌడ్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

## పేదలను నా కుటుంబ సభ్యులుగా చూసుకుంటా : ఎమ్మెల్యే చెరుకువడా

పోడూరు,జనవరి 01, ప్రభాత వార్త : మండలం తూర్పు పాలెం క్యాంపు కార్యాలయంలో సోమవారం మాజీ మంత్రి వర్యులు వైఎస్సార్ సీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు మహిళలకు ఆర్థిక సహాయం చేశారు. తూర్పు పాలెం గ్రామానికి చెందిన జగనన్న ఇళ్ల లేఅవుట్ లో ఇళ్లు నిర్మించుకున్న నిరు పేదలు అయిన 9 మంది లబ్ధిదారులకు (మహిళలు) ఆర్థిక సహాయం చేసి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగనాథరాజు మాట్లాడుతూ పేదల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. ఆచంట నియోజకవర్గ ప్రజలను సొంత కుటుంబ సభ్యులుగా కంటికి రెప్పలా కాపాడుకుంటున్న మాజీ మంత్రివర్యులు జిల్లా పార్టీ



అధ్యక్షులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం చేసారు . ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సి వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, మేడిచర్ల పండు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమ్మె ఉద్యమాలకు స్ఫూర్తి

భీమవరం జనవరి 1 ప్రభాతవార్త :అంగన్వాడీలు చేస్తున్న సమ్మె స్ఫూర్తితో అనేక అనే ఉద్యమాలు ముందుకు వస్తున్నాయని యుటిఎఫ్ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఏ కెవి రామభద్రం పిఎస్ విజయరామరాజు తెలిపారు భీమవరం సోమవారం ఉదయం 10 గంటలకు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 21వ రోజు సమ్మె కొనసాగింది అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె శిబిరం వద్దకు యుటిఎఫ్ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఏకేవీ రామభద్రం పిఎస్ విజయరామరాజు మాట్లాడుతూ అంగన్వాడీలు చేస్తున్న ఉద్యమ స్ఫూర్తితో అనేకమంది కార్మికులు ఉద్యమాలతో ముందుకు వస్తున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి అంగన్వాడీలు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అని అన్నారు అంగన్వాడీలు నిర్వహించే బాధ్యత టీచర్స్ కూడా అప్ప చెప్పాలని చూసింది కానీ మేమంద వ్యతిరేకించామన్నారు అంగన్వాడీలు తో పెట్టుకుంటే గతంలో ప్రభుత్వం ఇంతవరకు కూడా అధికారంలోకి రాలేదు వారికి బటన్ నొక్కి సమయం వస్తుంది ఇప్పటికైనా మనసు మార్చుకుని అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు నాయకులు ఎస్కే బాలాజీ గారు టీవీఎస్ కి నేతాజీ అంగన్వాడీలకు మద్దతు పలికి మాట్లాడారు అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి మా మద్దతు సంఘీభావం ఎప్పుడు ఉంటుందన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం



అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని అన్నారు అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు సీఎం జగన్ నిద్రపోతున్నట్టు నటిస్తున్నాడు కలలోనైనా మీరు చెప్పండి 21 రోజులుగా అంగన్వాడీలు ఆకలి బాధలతో రోడ్డు మీదకు వచ్చారు వారి సమస్యలు పరిష్కరించు లేకపోతే అధికారం కూడా కోల్పోతారని అని చెప్పండి అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ అంగనవాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కళ్యాణి విజయలక్ష్మి యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు ఎం మార్కండేయులు జిల్లా కోశాధికారి సిహెచ్ పట్టాభి సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులు పి శ్రీనివాసరావు సంతోష్ ని రోహిణి స్పందన తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ వెంకటేష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డిటిసి శాంత కుమారి



ప్రభాతవార్త–ఏలూరు : రోడ్డు ప్రమాదరహిత జిల్లాగా ఏలూరు జిల్లాను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఉప రవాణా కమీషనర్ శాంతకుమారికి సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం డిటిసి శాంతకుమారి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ రోడ్డు, భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కలిగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు ఉంచాలన్నారు. వాహనాలు మితిమీరిన వేగాన్ని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# భీమవరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో

## వైభవంగా నూతన సంవత్సర వేడుకలు

భీమవరం జనవరి 1 ప్రభాతవార్త :అధికారులకు ఉన్న అవకాశాన్ని వినియోగించుకుని జిల్లా ప్రజలకు మంచి సర్వీసులను అందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి కోరారు. చినఅమిరం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను వైభవంగా నిర్వహించడం జరిగింది. 2024 నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఆమె కుమార్తె సిరి చందన, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఆయన సతీమణి ప్రసన్న లతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ యు రవి ప్రకాష్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి దంపతులు, డిఆర్ఓ ఎం.శివన్నారాయణ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి వై కె వి అప్పారావు, సిబ్బంది, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు మండల స్థాయి అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పెద్దఎత్తున ప్రజలు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్ఛాలు, పండ్లు, బొకేలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలకు జిల్లా కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు కష్టపడి పనిచేసి లక్ష్యాలను నెరవేర్చాలన్నారు. ప్రజలకు సర్వీసును అందించే క్రమంలో మనకున్న అవకాశాన్ని వినియోగించుకొని ప్రజలకు ప్రయోజనం చేకూరేలా



తోడ్పాటునివ్వాలన్నారు. నిబద్ధతతో విధులు నిర్వహించినప్పుడే ప్రజలకు మంచి సర్వీస్ లను అందజేయగలమని ఈ సందర్భంగా తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో మరింత కష్టపడి పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఎన్నికల నిర్వహణలో జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు.

# ముదునూరికి అభిమానుల వెల్లువ

నరసాపురం ప్రభాతవార్త : నియోజక వర్గ ప్రజలకు, రైతులకు నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వెలసిల్లాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు కోరారు. నియోజకవర్గంలోని నలుమూలల నుండి అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరములో నూతన ఆశయాలతో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాలుగా సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక విధాలుగా పాటుపడుతుందని చెప్పారు. నూతన సంవత్సరంలో ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం మరింత దృష్టి పెట్టి పనిచేస్తుందన్నారు. అనేక కొత్త పథకాలకు అంకురార్పణ కూడా చేస్తుందని, నూతన సంవత్సరంలో పింఛన్లను రూ 3 వేలు పెంచి ఈ రోజున పంపిణీ చేసిన విషయాన్ని



ఆయన గుర్తు చేశారు. ప్రజల ఆశీర్వాదాలతో మరల వై యస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో యం అచ్యుత అంబరీష్, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, యంబీసి చైర్మన్ పెండ్ర.వీరన్న, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, మున్సిపల్ కమీషనరు డా.కె వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జడ్పిటిసి సభ్యులు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాపూజీ, ఎంపీపీ మైలా బత్తుల సోని, తహశీల్దారులు సయ్యద్ మౌలాల ఫాజిల్, బి అనితాకుమారి, ఎంపీడీవో లు వీరభద్రరావు, బాబ్జి రాజు, పోలీస్ శాఖ, రెవిన్యూ శాఖ మున్సిపల్ సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులు, మెప్మా సిబ్బంది, సచివాలయం సిబ్బంది ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, వాలంటరీలు, వై ఎస్ ఆర్సిపి పార్టీ నాయకులు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# నేటినుండి అత్తిలి నుండి మంత్రి ప్రజా దీవెన పాదయాత్ర

అత్తిలి – జనవరి 1( ప్రభాత వార్త ):ప్రజాదీవెన యాత్ర పేరుతో ఈనెల 2వ తేదీ అత్తిలి నుంచి పాదయాత్ర ప్రారంభిస్తానని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తెలిపారు .పాదయాత్ర ద్వారా తమ ప్రభుత్వంలో చేసిన మేలును ప్రజలకు వివరిస్తాం అన్నారు. స్థానికంగా ఏమైనా సమస్యలు ఉంటే పాదయాత్రలో పరిష్కరిస్తాం అని చెప్పారు. పాదయాత్రలో భాగంగా పాదయాత్ర ముగింపు సమయంలో ఆ గ్రామంలోనే బస చేస్తామని చెప్పారు. 6 వేలు కోట్లు తో నర్జిస్ నిధులతో రహదారులు, డ్రైనేజీలు అభివృద్ధి చేస్తాం అన్నారు. ఇప్పటికే తణుకు నియోజకవర్గంలో మూడు వేల కోట్లతో సంక్షేమం, అభివృద్ధి చేశామని తెలిపారు. 2009లో తాను వేసిన రోడ్లే లే ఇప్పటికీ ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో దాచుకో, దోచుకో, పంచుకో సాగిందని విమర్శించారు. ప్రస్తుతం వృద్ధిరేటు లెక్కలు తెలుసుకుని టిడిపి వారు మాట్లాడాలని అన్నారు. చంద్రబాబు ఉన్న సమయంలో వృద్ధిరేటు 5.36% ఉంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత వృద్ధిరేటు 11.43% ఉందని చెప్పారు. పారిశ్రామిక రంగం వృద్ధిరేటు చంద్రబాబు ఉన్న సమయంలో 3.17% ఉంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత వృద్ధిరేటు 12.78% ఉందని అన్నారు. వ్యవసాయ రంగం వృద్ధిరేటు చంద్రబాబు ఉన్న సమయంలో 3.54% ఉంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత వృద్ధిరేటు 11.27% ఉందని తెలిపారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో రాష్ట్ర వృద్ధిరేటు అన్నిట్లోనూ



అద్భుతంగా ఉందని చెప్పారు. మరో పక్క జాతీయ అంతర్జాతీయ అవార్డులు వస్తున్నాయన్నారు. మరోవైపు కొత్త ఆసుపత్రులు ఏర్పాటు చేస్తుంటే, ఇంటింటికి వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. గ్రామ సచివాలయంలో ద్వారా అన్ని సేవలు కూడా తమ గుమ్మ ముందుకే మన ప్రభుత్వం అందిస్తుందని మంత్రి వివరించారు.

## జిల్లాను సుసంపన్నం చేసేందుకు ఐక్యంగా కృషి చేద్దాం : జెసి లావణ్య

ప్రభాతవార్త–ఏలూరు : జిల్లాను మరింత సుసంపన్నం చేసేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంధ సేవా సంస్థల నిర్వాహకులు, తదితరులు జాయింట్ కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి మాట్లాడుతూ ఈ ఏడాది పంటలు సంమృద్ధిగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# మండలాలు వారీగా వేడుకగా పెన్షన్ పంపిణీ
## జనవరి 2 నుంచి 5 వరకు షెడ్యూల్



భీమవరం జనవరి 1 ప్రభాతవార్త : సామాజిక భద్రత కింద అందచేస్తున్న "వైఎస్ఆర్ పింఛను" కానుక జనవరి ఒకటి నుంచి మరో రూ 250 లు పెంచడం ద్వారా రూ.3 వేలను నేటి నుండి అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. సోమవారం కాళ్ళ మండలం పెదఅమిరం ఇందుకూరి వెంకట సుబ్బరాజు, సుబ్బమ్మ కళ్యాణ వేదిక నందు ఏర్పాటుచేసిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవ్వ, తాతలు, వితంతు, ఒంటరి మహిళలు, తదితర పింఛన్ దారుల స్థితిగతులను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ఇప్పటివరకు అందజేస్తున్న రూ.2,750/- లకు మరో రూ.250/- జోడించి నేటి నుండి రూ.3,000/- లను అందజేయడం జరుగుచున్నదన్నారు. వయసు మళ్ళిన అవ్వ, తాతలు కుటుంబంలో మరింత ఆదరణ పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేసి వారి మనసులలో ఆనందాన్ని నింపే దిశగా పెన్షన్ పెంపుదల జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజల ఆర్థిక స్థితిగతులను మార్చేందుకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. ప్రభుత్వ ఆర్థిక ప్రయోజనాన్ని ప్రజలు వినియోగించుకొని మరింత ఆర్థికంగా సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లాలో ఫించన్ల పంపిణీ కార్యక్రమము ప్రజాప్రతినిధుల సమక్షములో ఈ నెల 2వ వతేది నుండి 5వ తేదీ వరకు ఆయా మండలాలు, మున్సిపాల్టీల్లో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు కార్యాచరణరూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె శ్రీనివాసులు రాజు, డిఆర్డిఏ పిడి యన్ వియస్ ప్రసాద యాదవ్, తహాశీల్దారు టి ఏ కృష్ణారావు, ఇంచార్జి యంపిడివో యం యస్ భాస్కర రావు, డిపియంలు కె శ్రీనివాస్, డి వెంకటేశ్వర రావు, ఏపియం టి మురళీ కృష్ణ, గ్రామ సర్పంచి దొక్కు సోమేశ్వరరావు, ఉపసర్పంచి జవ్వాది కిషోర్, వివిధ రకాల పెన్షన్ లబ్ధిదారులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి.



భీమవరం జనవరి 1 ప్రభాతవార్త : సోమవారం జిల్లా జాయింట్ కలెక్టరు క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా అధికారులకు, ఉద్యోగుల సమక్షంలో భారీ కేకును జిల్లా జాయింటు కలెక్టరు కట్ చేశారు. జిల్లా ప్రజలకు, రైతులకు, జిల్లా అధికారులకు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, చిరు ఉద్యోగులు, తదితరులకు జిల్లా జాయింటు కలెక్టరు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికారులు, రైసు మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, ప్రతి నిధులు, చిరుద్యోగులు, తది తరులు జిల్లా జాయింటు కలెక్టరును కలసి పూల బోకేలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ మాట్లాడుతూ 2024 సంవత్సరంలో జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కరోనా మహమ్మారినీ దరి చేరకుండా మాస్కులు ధరించడం, శుభ్రతను పాటించడం వంటి అన్ని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. నూతన సంవత్సర వేడుకల్లో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవోలు కె శ్రీనివాసులు రాజు, యం.అచ్యుత అంబరీష్, కె చెన్నయ్య, జిల్లా, మండల వివిధ శాఖలు అధికారులు, చిరుద్యోగులు, జిల్లా రైస్ మిల్లర్స్ ప్రతినిధులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ విగ్రహానికి అంగన్వాడీల వినతి.



పెనుగొండ, జనవరి 01, ప్రభాత వార్త : అంగన్వాడీల సమస్యలు పరిష్కారంలో మొండిగా ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి జ్ఞానోదయం అయ్యే విధంగా మీరైనా చెప్పాలని అంగన్వాడీలు కోరారు. సోమవారం అంగన్వాడీల శిబిరం నుండి పెనుగొండ మెయిన్ రోడ్డు గుండా కాలేజీ సెంటర్లో ఉన్న వైఎస్సార్ విగ్రహనికి అంగన్వాడీలు మెమోరాండం సమర్పించారు. ఈ అంగన్వాడీల లీడర్ కె.తులసి మాట్లాడుతూ గత నెల 12వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు వైయస్ జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పలు రకాలుగా మొత్తుకుంటున్నా వారి మొరను పట్టించుకోకుండా పెడచెవిన పెడుతున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు కనువిప్పు కలిగించాలని విన్నవించుకున్నారు. అనంతరం వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కి మెమోరాండం సమర్పించడం ద్వారా వైయస్సార్ కు మేఘ సందేశం పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనాలు, గ్రాట్యుటీ అమలు చేస్తేనే గాని సమ్మె విరమించమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మాదాసు నాగేశ్వరరావు, నాగిశెట్టి గంగారావు, ఎస్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వావిలాల సరళాదేవి గృహంలో నూతన సంవత్సర వేడుకలు.



అత్తిలి – జనవరి 1( ప్రభాత వార్త ):జనవరి 1నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా చేనేత కార్పోరేషన్ మాజీచెర్మన్ వావిలాల వెంకట రమేష్ సరళా దేవి దంపతుల స్వగృహంలో స్నేహితులు, శ్రేయోభిలాషుల మధ్యలో కేక్ కటింగ్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు, ఈ సందర్భంగా సరళా దేవి దంపతులు రాష్ట్ర ప్రజలకు , శుభాకాంక్షలు తెలియపరచడానికి విచ్చేసిన వారికి శు భాకాంక్షలు తెలిపారు. మాజీ కౌన్సిలర్ పెరవలి రామకృష్ణ, స్వర్ణ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ కె ఎన్ పద్మావతి, దామెర సురేఖ , వాసవి క్లబ్ మెంబర్ కె శ్యామల , వింజమూరి సుబ్రహ్మణ్యం ,నక్కా రామారావు, కత్తుల గీత, బత్తుల సత్యనారాయణ, కాజులూరి శేఖర్, గంగా, సుబ్బలక్ష్మి, మాసాబత్తుల నాగమణి,వి వాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆళ్ల నాని కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



ప్రభాతవార్త–ఏలూరు : నూతన సంవత్సర వేడుకలు మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ నాని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగాయి. వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్పొరేషన్ల చైర్మన్లు, పుర ప్రముఖులు, నియోజకవర్గ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చి ఆళ్ల నానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు భారీ గజమాలలు వేసి, న్యూ ఇయర్ కేకులు కట్ చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. తన క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన అశేష అభిమానులను ఆళ్ళ నాని గారు ప్రతి ఒక్కరిని పేరు పేరునా ఆప్యాయంగా పలకరిస్తూ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2024లో ప్రతి ఇంటా ఆనందోత్సాహాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, అన్ని వర్గాలు సర్వతో ముఖాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.



మాజీ ఎమ్మెల్యే బండారు కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. నూతన సంవత్సరం సందర్భంగా నరసాపురం మాజీ ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, వివిధ పార్టీ కుటుంబ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు, ప్రముఖులు మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభాతవార్త నరసాపురం


వార్త

**విలేకరులు కావలెను**

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...

ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

పశ్చిమ గోదావరి జిల్లా...

భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577


## బీజేపీ సంక్షేమ పథకాలు సద్వినియోగం పరచుకోవాలి



పోడూరు, డిసెంబర్ 01, ప్రభాత వార్త : కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ పాలకొల్లు నియోజకవర్గ ఇనిచార్జ్ యర్రంశెట్టి పద్మారావు కోరారు. జిన్నూరులో సర్పంచ్ జమ్ము బేబీమహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన వికసిత్ భారత సంకల్ప యాత్ర సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న పేదబలహీన వర్గాల ప్రజలకు 18రకాల సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. వికసిత్ భారత సంకల్ప యాత్ర ద్వారా గ్రామీణప్రాంతాల్లో సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిం చి లబ్ధిదారులకు పథకాలను అందిస్తున్నామన్నారు. సభలో పోడూరు మండలంలో 715 కుటుంబాలకు ఉజ్వల పథకం కింద గ్యాస్ కనక్షన్లను ఆయనతో పాటు సర్పంచ్ బేబీమహాలక్ష్మి అందచేశారు. ఈకార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు ఎన్.బదిరీనారాయణరాజు, ఎంపీడీవో డి. సుహాసిని, హౌసింగ్ ఏఈ వెంకట్రాజు, ఆర్డబ్ల్యుఎస్ జేఈ బుజ్జేశ్వరరావు. ఇవోఆర్డీ ఎం.బలరామరాజు, కార్యదర్శి వల్లభు రాంబాబు, ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 21వ రోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె


నిడమర్రు, జనవరి 1, ప్రభాతవార్త : నిడమర్రులో అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మె సోమవారం 21వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా కార్మికుల పట్ల ప్రభుత్వం తప్పుడు ప్రచారం మానుకోవాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు నారపల్లి రమణారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రబియా, ధనలక్ష్మి, కేవీ.సత్యవతి, రామలక్ష్మికుమారి, పార్వతి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాలి లో అయోధ్య అక్షతలు పంపిణి

అత్తిలి – జనవరి 1( ప్రభాత వార్త ):అత్తిలి మండలం పాలి గ్రామంలో అయోధ్య లో బాల రామునికి పూజి చేసిన అక్షింతలను పాలి గ్రామ శ్రీరామ కమిటీ వారు ప్రతి ఇంటి ఇంటికి అక్షింతలు, కర్ర ప్రతాలు అందచేశారు . విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు .

## భావన నిర్మాణ సంక్షేమ బోర్డు ను పునరుద్ధరించండి

అత్తిలి – జనవరి 1( ప్రభాత వార్త ) : భావన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును తక్షణం పునరుద్ధరించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని వేల్పూరు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు ) గౌరవ అధ్యక్షులు బళ్ళ చిన వీరభద్ర రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేల్పూర్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం స్థానిక పార్వతి దేవి ఆలయం ప్రాంగణంలో యర్ర మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగింది. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసి బోర్డులో ఉన్న నిధులను తరలించారన్నారు. నవరత్నాల పేరుతో ప్రజలకు ఇతర సంక్షేమ పథకాలు అమలు చేస్తూ భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు.. సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు కానందువలన గ్రామంలో ఉన్న భవన నిర్మాణ కార్మిక సంఘంలో సభ్యునిగా ఉన్న కార్మికుని భార్య లేదా కుమార్తెకు డెలివరీ (ప్రసవం ) అయిన సందర్భం గా ఒక బేబీ కిట్టు బహుమతిగా కార్మికునికి సంఘం తరపున అందజేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా కార్మికుడు ఎలిడింది ఈశ్వర విద్యాసాగర్ కు బేబీ కిట్టు ను అందజేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో వీరవల్లి వెంకన్న. సోరపల్లి రామకృష్ణ. వాటాల నాగేశ్వరరావు. ఆనందం గంగాధర్ రావు. దున్నే రుద్ర నాగేశ్వరరావు. మల్లాడి మాధవ కృష్ణ. అందే కోట బసవయ్య పర్వతం నాగేంద్ర.తదితరులు పాల్గొన్నారు.



నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ కేక్ కటింగ్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు. ప్రభాతవార్త నరసాపురం:




నర్సాపూరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి లిపొత్తూరి రామరాజు ఇంటి దగ్గర కేక్ కటింగ్ చేసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియ చేసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు. ప్రభాతవార్త నరసాపురం

# చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యాన ఆంగ్ల సంవత్సర దినోత్సవ వేడుకలు



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** నూతన ఆంగ్ల సంవత్సరంలో ప్రతీ ఒక్కరూ బాగుండాలని మనసారా కోరుకుంటున్నట్లు వైసీపీ ఏలూరు పార్లమెంట్ మహిళా విభాగం కన్వీనర్ వందనపు సాయిబాలపద్మ అన్నారు. సొసైటీ మాజీ చైర్మన్ వందనపు వెంకటేశ్వరరావు కార్యాలయం వద్ద సోమవారం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో భారీ స్థాయిలో వర్తకులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన 28 వర్తక, వాణిజ్య సంఘాల అధ్యక్ష, కార్యవర్గం, ప్రతినిధులు పాల్గొని పూలబొకేలు, పూలదండలతో వందనపు వెంకటేశ్వరరావును ఘనంగనా సన్మానించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా ఉన్న వందనపు వెంకటేశ్వరరావు చేసి, సేవా కార్యక్రమాలను కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు ఉప్పల గంగాధర్, కార్యదర్శి కొర్లేపర ఆనంద్ తదితరులు కొనియాడారు. వందనపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వర్తకులకు ఏమైనా సమస్యలు వస్తే ముందుగా ఆయా సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సమక్షంలో పరిష్కరించుకోవాలని సూచించారు. వందనపు సాయిబాలపద్మ మాట్లాడుతూ జిల్లా ప్రజలు, నాయకులు, మహిళలు, తనకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని, సహకారానికి అభినందనలు తెలిపారు.

## జగనన్న సురక్ష వినియోగించుకోండి :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం జనవరి 1 ప్రభాతవార్త :జిల్లా వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత కార్యక్రమాన్ని జనవరి 2 నుండి 6 నెలల పాటునిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి మండలంలో వారానికో క్యాంపు జరుగుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో మంగళ, శుక్రవారాల్లోను, పట్టణ ప్రాంతాల్లో బుధ , గురువారాల్లో జరుగుతుందని తెలిపారు. ఈ క్యాంపులలో 4 గురు వైద్యుల బృందం ఉంటుందని, అందులో ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులు కూడా ఉంటారని తెలిపారు. వెల్నెస్ కేంద్రాల్లో జరుగు ఈ క్యాంపు ల కోసం రిజిస్ట్రేషన్ కౌంటర్, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 92 రకాల మందులను, పట్టణ ప్రాంతాల్లో 187 రకాల మందులను పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ క్యాంపులలో 14 రకాల పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## నేతలకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ శ్రేణులు

నిడమర్రు, జనవరి 1, ప్రభాతవార్త : ఉంగుటూరు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాల టీడీపీ నేతలు గన్ని వీరాంజనేయులు, వలవల మల్లిఖార్జునరావు (బాబ్జీ)లకు ఆ పార్టీ శ్రేణులు సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి బొకేలు అందజేసి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నేకూరి ఆశీర్వాదం, నిడమర్రు మండల ఎస్సీ సెల్ నాయకుడు ముంగమూరి రవికుమార్, జిల్లా అధికార ప్రతినిధి ఘంటా యువరాజు, మాజీ ఎమ్పీటీసీ తాడిగడప సుబ్బారావు, బి.రత్తయ్య, ఎం.భూషణం, బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాగంటి బాబును కలిసిన టీడీపీ నాయకులు



నిడమర్రు, జనవరి 1, ప్రభాతవార్త : ఏలూరు మాజీ ఎం.పీ మాగంటి బాబును సోమవారం ఉంగుటూరు నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకుడు మహ్మద్ గఫర్ ఖాన్, టీడీపీ నిడమర్రు మండల అధ్యక్షుడు ముత్యాల స్వామి, సత్తినీడి నాని, సంబంగి రంగారావులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బాబు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## వై ఎస్ ఆర్ కు వినతి పత్రం అందచేసిన అంగన్వాడీలు

అత్తిలి – జనవరి 1( ప్రభాత వార్త ): అంగన్వాడీలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అత్తిలి లో అంగన్వాడీ కార్యకర్తలు వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలవేసి వినతి పత్రాన్ని అందచేశారు. నీవైనా చెప్పవయ్యా రాజయ్యా అంటూ వేడుకున్నారు. ఐద్వా అధ్యక్షురాలు కేతా పద్మజ , జిల్లా కార్యదర్శి రాణి , సీఐటీయూ నాయకులూ కర్రి ధర్మేంద్ర , కౌలు రైతు సంఘ నాయకులు కేతా గోపాలన్ , అంగన్వాడీ కార్యకర్తలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# జన సేనలో చేరికలు


. అత్తిలి – జనవరి 1( ప్రభాత వార్త ):తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు జన్మదిన వేడుకలు , నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం అత్తిలి మండలం నుండి పలు గ్రామాల్లో కు చెందిన సుమారుగా 150 మంది అత్తిలి మండలం అధ్యక్షులు ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి చేరారు. వీరికి ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు ,అభిమానులు ,పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




అత్తిలి – జనవరి 1( ప్రభాత వార్త ): నూతన సంవత్సర వేడుకలు ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు . బంధువులకు , స్నేహితులకు పరస్పర శుభాకాంక్షలు జరుపుకున్నారు . తణుకు లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ను ,శాసన మండలి సభ్యుడు వంకా రవీంద్రనాథ్ ను , మాజీ శాసన సభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ ను , జన సేన తణుకు నియోజక వర్గ ఇంచార్జి విడివాడ రామచంద్రరావు ను ఆయా పార్టీ కార్యకర్తలు , నాయకులు , అధికారులు , అభిమానులు పెద్ద సంఖ్యలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర ఆరంభం సందర్భంగా భక్తులు దేవాలయాలను దర్శించి పూజలు జరిపారు. చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. నూతన సంవత్సరం ఆరంభాన్ని స్వాగతిస్తూ ఇండ్లముందు రంగు రంగుల రంగవల్లులను తీర్చి దిద్దారు .

## వైభవంగా సాయి మందిరంలో నూతన సంవత్సర వేడుకలు.



ఆగిరిపల్లి జనవరి 1 ప్రభాతవార్త.: స్థానిక శ్రీ సర్వకార్య సిద్ధి శిరిడి సాయిబాబా వారి ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి ఓం సాయి శ్రీ సాయి జయజయ సాయి అనే ఏక నామం భక్తులు గానం చేశారు. సోమవారం స్వామివారికి పంచామృత అభిషేకాలు అర్చనలు శేజ్ హారతి నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణకు కార్యక్రమం వీరమాచనేని ఉ మామహేశ్వరరావు ఊహైదాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాలు ఆలయ అర్చకులు దేవులపల్లి నరసింహమూర్తి నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసనసభ్యులు.



ఆగిరిపల్లి జనవరి 1 ప్రభాతవార్త : శ్రీ శోభనాచల వ్యాగ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో నూతన సంవత్సర ము సందర్భముగా సోమవారం స్థానిక శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు . నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఉ ండాలని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనము ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ కార్యదర్శి మచ్చా హరిబాబు, జడ్పీటీసీ వీరబాబు, చిమట శ్రీనివాసరావు వాకాసకేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## భీమవరంలో ఈనెల 3 నుంచి 105వ త్యాగరాజ ఆరాధనోత్సవాలు



భీమవరం జనవరి 1 ప్రభాతవార్త : ఈనెల 3 నుంచి 8వ తేదీ వరకు శ్రీత్యాగరాజ మ్యూజిక్ అకాడమీ (త్యాగరాజ భక్త సభ) అధ్వర్యంలో 105వ త్యాగరాజ ఆరాధనోత్సవాలు, త్యాగరాజ స్వామివారి 176వ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు చెరుకువాడ వెంకట్రామయ్య, రంగసాయి, కారుమూరి చినబాబు తెలిపారు. 3న ఉదయం 8.30 గంటలకు స్వామివారి ఊరేగింపు, సాయంత్రం 6.30 నిమిషాలకు సురేంద్రనాథ్ అండ్ పార్టీ 24 మంది బృందంతో నృత్యంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని, 4న జె యోగవందనచే వీణ కచేరి, 5న లతాంగి సిస్టర్స్ చే గాత్రం, 6న ఉదయం 10 గంటలకు శ్రీత్యాగరాజ స్వామివారి పంచరత్న కీర్తనలు, సాయంత్రం 6.30 గంటలకు బెంగళూరు బ్రదర్స్ వారిచే గాత్రం, 7న జంధ్యాల కృష్ణకుమారి బృందంచే హరికథ, 8న పోపూరి గౌరినాథ్ బృందం వారిచే పాహిరామ ప్రభో సంగీత రూపకం నిర్వహిస్తున్నామని తెలిపారు. హైదరబాద్, బెంగళూరు విశాఖపట్నం, మద్రాస్ నుంచి సంగీత విద్వాంసులు వస్తున్నారని అన్నారు. అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## చెవిలో పువ్వులు పెట్టుకొని మున్సిపల్ కార్మికులు నిరసన



భీమవరం జనవరి 1 ప్రభాతవార్త : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకుండా నిరంకుశత్వం గా వ్యవహరిస్తున్న జగన్ ప్రభుత్వానికి చెవిలో పువ్వులు పెట్టి నిరసన తెలిపిన మున్సిపల్ కార్మికులు.

మున్సిపల్ కార్మికుల రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మె 7వ రోజున భీమవరం మున్సిపల్ ఆఫీస్ వద్ద చెవులో పువ్వులు పెట్టి మున్సిపల్ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా సమ్మె చేస్తున్న కార్మికులకు సంఘీభావంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ సంఘీభావం తెలిపి మాట్లాడారు. కరోనా సమయంలో మున్సిపల్ కార్మికులు చేస్తున్న సేవలను వెలకట్టలేమని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తను అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదని విమర్శించారు. పాదయాత్రలో ముద్దులు పెట్టి హామీలు ఇచ్చిన జగను మడమతిప్పను మాట తప్పను అన్న జగన్మోహన్ రెడ్డి ఏడు రోజుల నుండి జరుగుతున్న సమ్మెను పట్టించుకోకుండా కార్మికులపై అబాండాలు వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పట్టణాల్లో పరిశుభ్రంగా ఉండాలంటే మున్సిపల్ కార్మికుల సేవ చాలా కీలకమని సమాజంలో ఆ పని ఎవరు చేయలేరని కానీ ప్రభుత్వం వారిని గుర్తించడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 అడుగుతుంటే పెంచడానికి ప్రభుత్వానికి చేతులు రావడం లేదని తను ఉండటానికి ఆఫీసుల నివాస ఏర్పాటు చేయడానికి వందల కోట్లు ఖర్చు పెడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికులతో చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో వాళ్ల సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొంటామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ ధర్నాలో సిఐటియు ఏఐసిటియు చేసిన నాయకులు బి వాసుదేవరావు, జి నాని, ఎం రాజు ధనలక్ష్మి బంగారు మరియమ్మ, పద్మ, వరలక్ష్మి, ఎన్ విశ్వనాథం నేలపు అప్పన్న ఆకుల సత్యనారాయణ,నేలపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కు అంగన్వాడీల మేఘసందేశం



పెనుమంట్ర (పెనుగొండ), జనవరి-01, ప్రభాతవార్త: అంగన్వాడీల సమస్యలు పరిష్కారంలో మొండిగా ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ రెడ్డికి జ్ఞానోదయం అయ్యే విధంగా మీరైనా చెప్పాలని సోమవారం అంగన్వాడీలు వైయస్సార్ కు వినతి పత్రం ద్వారా మేఘ సందేశం పంపించారు. గత నెల 12వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు అంగన్వాడీలకు వైయస్ జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పలు రకాలుగా మొత్తుకుంటున్నా వారి మొరను పట్టించుకోకుండా పెడచెవిన పెడుతున్న వైయస్ జగన్ కు కనువిప్పు కలిగించాలని కోరుతూ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కి మెమోరాండం ద్వారా ద్వారా వైయస్సార్ కు మేఘసందేశం పంపించారు. అంగన్వాడీలు వారి శిబిరం నుండి పెనుగొండ మెయిన్ రోడ్డు గుండా కాలేజీ సెంటర్లో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్దకు అంగన్వాడీల చేరుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ లీడర్ కే తులసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనాలు, గ్రాట్యుటీ అమలు చేస్తేనే గాని సమ్మె విరమించమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలతో పాటు సిఐటియు నాయకులు మాదాసు నాగేశ్వరరావు, నాగిశెట్టి గంగారావు, ఎస్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రామకోటయ్య కు పెరుగుతున్న మద్దతు
### - ముందుకు వస్తున్న యువత




చాట్రాయి, జనవరి1, ప్రభాతవార్త : నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య కు రోజురోజుకీ మద్దతుగా పెరుగుతోంది. చాట్రాయి మండలంలోని ఆరుగొలను పేట గ్రామంలో 30 మంది యువకులు రామకోటయ్యకు పూర్తి మద్దతు తెలియజేస్తున్నట్టు ప్రకటించడంతో వారందరినీ రామకోటయ్య సాదరంగా ఆహ్వానించారు. మండలంలోని జనార్ధన వరం గ్రామానికి చెందిన20 మంది యువకులు రామకోట ఎక్కు పూర్తి మద్దతు తెలియజేస్తూ క్రికెట్ వాలీబాల్ కిట్లు కావాలని కోరారు. దీనిపై స్పందించిన రామకోటయ్య యువత క్రీడలపై ఆసక్తి ఉన్న యువకులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని చెప్పారు. అదేవిధంగాపోలవరం గ్రామానికి చెందినయువకుడు రాజా రామకోటయ్యకు పూర్తి మద్దతు ప్రకటించడంతో ఆయనే స్వగృహానికి వెళ్లి సత్కరించారు.

## జిల్లాలో 2,36,928 మంది పెన్షన్ దారులకు
## రు.69,55,35,000 పంపిణీ : జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



కాళ్ల జనవరి 1,(ప్రభాతవార్త) : సామాజిక భద్రత కింద అందచేస్తున్న "వైఎస్ఆర్ పింఛను" కానుక జనవరి 1 నుండి రూ.3 వేలను అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. మండలంలోని పెదఅమిరం ఇందుకూరి వెంకట సుబ్బరాజు, సుబ్బమ్మ కళ్యాణ మండపంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ప్రారంభించి లబ్ధిదారులకు పెన్షన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవ్వ, తాత, వితంతు, ఒంటరి మహిళలు, తదితర పింఛన్ దారుల స్థితిగతులను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ఇప్పటివరకు అందజేస్తున్న రూ.2,750/- లకు రూ.250/- పెంచి రూ.3,000/- లను అందజేయడం జరుగుచున్నదన్నారు. వయసు మళ్ళిన అవ్వ, తాతలు కుటుంబంలో ఆదరణ పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పెంపుదల జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజల ఆర్థిక స్థితిగతులను మార్చేందుకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తు%శీ%దన్నారు. ప్రభుత్వ ఆర్థిక ప్రయోజనాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఫింఛన్ల పంపిణీ కార్యక్రమము ప్రజాప్రతినిధుల సమక్షములో ఈ నెల 2 నుండి 5వ తేదీ వరకు ఆయా మండలాలు, మున్సిపాల్టీల్లో పంపిణీ చేయడానికి కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద పశ్చిమగోదావరి జిల్లాలో 2,36,928 మందికి వృద్ధాప్య, చేనేత కార్మికుల, వితంతు, కల్లుగీత కార్మికులు, ట్రాన్స్ జెండర్లు, మత్స్యకారులు, ఒంటరి మహిళల, సాంప్రదాయ చర్మకారుల పింఛన్ లను రు.2750/-ల నుండి 3,000/- లకు ప్రభుత్వం పెంపుదల చేసిందన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె శ్రీనివాసులు రాజు, డిఆర్డిఏ పిడి యన్. వి. శివప్రసాద యాదవ్, తహాశీల్దారు టి. ఏ కృష్ణారావు, ఇంచార్జి యంపిడివో యం.యస్.భాస్కర రావు, డిపియంలు కె శ్రీనివాస్, డి వెంకటేశ్వర రావు, ఏపియం టి మురళీ కృష్ణ, గ్రామ సర్పంచి డొక్కు సోమేశ్వరరావు, ఉపసర్పంచి జవ్వాది కిషోర్, పంచాయతీ వార్డు మెంబర్లు, వివిధ రకాల పెన్షన్ లబ్ధిదారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మంతెన రామరాజు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు
### - ఎమ్మెల్యే రామరాజుకు అభినందనలు



కాళ్ల జనవరి 1,(ప్రభాతవార్త) : ఎమ్మెల్యేగా నియోజవర్గాన్ని అభివృద్ధి చేస్తూ అందరి మనల్ని పొందుతున్న వ్యక్తి ఎమ్మెల్యే మంతెన రామరాజని పలువురు పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే మంతెన రామరాజు కార్యాలయం వద్ద నియోజకవర్గంలోని ఎమ్మెల్యే రామరాజు అభిమానులు ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు అభినందనలు తెలిపారు. బొకేలు అందజేశారు. కేకులు కట్ చేశారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని అందరికీ అందుబాటులో ఉంటూ ప్రతి గ్రామంలోనూ పర్యటిస్తున్నానన్నారు. బాబుతో నేను కార్యక్రమానికి విశేషస్పందన లభించింది అన్నారు.

## రాజన్న..జగనన్నకి చెప్పి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించవా!



పెనుమంట్ర, జనవరి-01, ప్రభాతవార్త: మండలం సిఐటియు ఆధ్వర్యంలో 21వ రోజు అంగనవాడి కార్యకర్తల నిరవధిక సమ్మె కొనసాగింది. తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు ఆటపాటలతో నిరసన తెలియజేశారు. తదుపరి వైయస్ జగన్మోహన్ రెడ్డి (జగనన్న) తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి(రాజన్న) విగ్రహానికి ఈ నూతన సంవత్సరం లో అయిన అంగన్వాడీ సమస్యల పరిష్కరించాలని మీ తనయుడికి చెప్పమని వినతి పత్రం అందజేయడం జరిగిందని సిఐటియు మండల కార్యదర్శి కోడిశ్రీనివాస్ ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘం నాయకురాలు కేత పద్మ రాణి, మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులు షేక్ మిరాబి, పద్మ లక్ష్మి, కౌలు రైతుసంఘం జిల్లా నాయకులు కే సుబ్బరాజు, కే.వీ.పీ.ఎస్ నాయకులు బి విజయకుమార్, అంగన్వాడి సెక్టార్ నాయకులు సరస్వతి సాయి, మహాలక్ష్మి, మౌనిక, భవాని, భాగ్యలక్ష్మి కళ్యాణి ఆదిలక్ష్మి, కుమారి, శాంతి కుమారి, సులోచన తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

### శ్రీరంగనాథరాజు క్యాంపు కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



పెనుమంట్ర, జనవరి-01, ప్రభాతవార్త: పోడూరు మండలం తూర్పు పాలెం ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెనుమంట్ర మండలం మార్టేరు గ్రామానికి చెందిన ఎంపీటీసీ కర్రి అనురాధ జోగిరెడ్డి దంపతులు స్థానిక ఎమ్మెల్యే రంగనాథరాజుకు పూల బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా పెద్ద కేక్ ను కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.అనంతరం కర్రి అనురాధ జోగిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ మరియు పెనుమంట్ర మండల ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. జగనన్న పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో సంపూర్ణ ఆరోగ్యంతో మరింత పాడిపంటలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో మళ్లీ సీఎంగా జగనన్నని చూడాలని ప్రతి ఒక్కరూ పార్టీ కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్రి వాసు రెడ్డి, జడ్పీటీసీ కర్రి గౌరి సుభాషిణి, వేణు బాబు, మార్టేరు సర్పంచ్ మట్టా కుమారి రాము, చిర్ల సత్యనారాయణ రెడ్డి (గగన్ రెడ్డి), కొవ్వూరి బ్రహ్మేశ్వర రెడ్డి, తమనంపూడి ఈశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ ఆర్ కె ఆర్ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు!



భీమవరం జనవరి 1 ప్రభాతవార్త భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల సిబ్బంది, సహచర ప్రొఫెసర్, టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వీ రంగరాజు, కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి మురళి కృష్ణంరాజును కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం లో కళాశాల ప్రగతికి అందరూ సమిష్టిగా కృషి చేద్దామని పేర్కొన్నారు.

### వృద్ధులకు నిత్యఅవసర వస్తువుల పంపిణీ



పోడూరు, జనవరి 01, ప్రభాత వార్త : ప్రతీ ఒక్కరికి సహాయ గుణం ఉండడం ద్వారా పేదలకు మేలు జరుగుతుందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా. మేడపాటి మురళి జాగి రెడ్డి అన్నారు. పోడూరు గ్రామం నందు పాలకొల్లు రూరల్ లయన్స్ క్లబ్ మరియు అమ్మ సేవాసమితి పోడూరు సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం 40 మంది నిరు వేదలకు నెలకు సరిపడ నిత్యఅవసర వస్తువులు అందించడం జరిగింది. ఈసందర్భంగా చార్టర్ ప్రెసిడెంట్ డా. పోడూరి కృష్ణ మూర్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ ద్వారా పేదలకు ఆర్థికంగా సహాయపడడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో చంటి అమ్మ సేవా సమితి, లయన్స్క్లబ్ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### కలెక్టర్ వెంకటేష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జడ్పీ ఛైర్మన్ పద్మశ్రీ

ప్రభాతవార్త-ఏలూరు : నూతన సంవత్సరం సందర్భంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ కుటుంబ సభ్యులతో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.



ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కు జ్ఞాపికను అందజేశారు. జిల్లా వైఎస్ఆర్సిపి బిసి సెల్ అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల మధ్య పరస్పర శుభాకాంక్షలతో నూతన సంవత్సర వేడుకలు



ప్రభాతవార్త-ఏలూరు : నూతన సంవత్సరంలో ఏలూరు జిల్లా అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరం 2024 సందర్భంగా సోమవారం ఏలూరు జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సాహాలతో పరస్పర శుభాకాంక్షలతో జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, డిఎఫ్ఓ రవీంధర్ దామ, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి మెమెంటో, పుష్పగుచ్ఛాలను అందజేశారు. అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, ఐటిడిఏ పివో యం.సూర్యతేజ, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ టి.శ్రీపూజ, ఏలూరు ఆర్డిఓ ఎన్ఎస్ కె.ఖాజావలి, జంగారెడ్డిగూడెం ఆర్డిఓ ఎ. అద్దయ్య, కలెక్టరేట్ ఏవో రమాదేవి, కలెక్టరేట్ సిబ్బంది, జిల్లాకు చెందిన పలువురు ఉన్నాతాధికారులు, ఉద్యోగస్తులు, తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు రెవిన్యూ, పోలీస్ ఉన్నతాధికారులతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, పలువురు మండలస్థాయి అధికారులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, పెద్దఎత్తున ప్రజలు, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ కు పుష్పగుచ్ఛాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనరు సిహెచ్.రంగారావు ఆధ్వర్యంలో రామచంద్రరావు పేట వెంకటేశ్వరస్వామి దేవస్థానం ప్రధాన పురోహితులు కిలాంబి మారుతి శ్రీనివాస రామానుజాచార్యులు, వేద పండితులు ఎనమంద్ర రవిప్రకాష్ శర్మ అవదాని, జిల్లా కలెక్టర్ కు ఆశీర్వచనాలు అందజేశారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ కు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉప రవాణా కమీషనరు ఎస్.శాంతకుమారి, ద్వారకాతిరుమల దేవస్థానం ఈఓ వేంద్ర త్రినాథ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జివివి.సత్యనారాయణ, కె.బాబ్జి, డిపిఓ టి. విశ్వనాథ్ శ్రీనివాస్, జెడ్పి సిఇఓ కెఎస్ఎస్. సుబ్బారావు, డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు, హౌసింగ్ పిడి రవికుమార్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై.రామకృష్ణ, ఆర్అండ్బి ఎస్ఇ జాన్ మోషే, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ సత్యనారాయణ, ట్రాన్స్ కో ఎస్ఇ సాల్మన్ రాజు, నగరపాలక సంస్థ కమీషనరు ఎస్.వెంకటకృష్ణ, మెప్మా పిడి ఇమ్మానియేల్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హెడ్ గోపాలకృష్ణమూర్తి, ఎల్ డిఎం నీలాద్రి, డిప్యూటీ సిఇఓ విజయలక్ష్మి, బిసి. కార్పోరేషన్ ఇడి పుష్పలత, జిల్లా బిసి సంక్షేమాధికారి ఆర్.నాగరాణి, డిసిహెచ్ఎస్ పాల్ సతీష్ కుమార్, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి ఎన్ఎస్.కృపావరం, డిసిసిబి సిఇఓ శ్రీదేవి, సెట్ వెల్ సిఇఓ యండి మెహరాజ్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆర్విఎస్.రామచంద్రరావు, డివిజనల్ పౌర సంబంధాల అధికారి సిహెచ్ కె.దుర్గాప్రసాద్ లింగం, పౌర సరఫరాల శాఖ డిఎం మంజూ బార్గవి, డిఎస్ఓ ఆర్ఎస్ఎస్.రాజు, ఉద్యాన శాఖ డిడి రామ్మోహన్, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, పొల్యూషన్ ఇఇ వెంకటేశ్వరరావు, పశు సంవర్ధకశాఖ జెడి జి.నెహ్రూబాబు, ఈపిఎంఐపి పిడి రవికుమార్, ఎన్ఐసి శర్మ, ఏలూరు తహశీల్దారు బి.సోమశేఖర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. విజయ, ఐసిడిఎస్ పిడి పద్మావతి, సిపిఓ శ్రీనివాసరావు, డిసిపిఓ సూర్యచక్రవేణి, తదితరుల కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## దేశిరెడ్డి ఇంట నూతన సంవత్సర వేడుకలు

చాట్రాయి, జనవరి1, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలోని బూరుగుగూడెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ ఛైర్మన్ దేశ రెడ్డి రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ హైమావతి దంపతుల ఇంటి వద్దా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు లంకా నిర్మల పాల్గొనగా కేక్ కట్ చేశారు. అదేవిధంగా వివిధ గ్రామాల నుండి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు. దేశిరెడ్డి దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేయగా ఆయన అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేశి రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా రైతులకు పంటలు బాగా పండాలని అప్పుడే గ్రామాలు అవుతాయని అయినా అభిప్రాయపడ్డారు. ఆంధ్ర రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతుందని ప్రజలు ఈ ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ దుర్గాప్రసాద్, తహశీల్దార్ విశ్వనాథరావు, కాట్రా ఎస్సై స్వామి ట్రాన్స్కో ఏ ఈ సంజయ్, పోతనపల్లి మాజీ సర్పంచ్ కారంగుల శ్రీనివాసరావు, పరసా చెన్నారావు చీకటి శ్రీనివాసరావు, ఆరుగొలను పేట సర్పంచ్ పుచ్చకాయల అప్పిరెడ్డి, వంకిని వెంకటేశ్వరరావు జల్లేపల్లి పరమేశ్వరరావు చిత్తపూరు సర్పంచ్ తిరువీధి రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెన్షన్ 3000 పెంచడంతో పెన్షన్ దారులకు మూడు వేలు పథకాన్ని తెలియజేపి వారికి నగదు అందజేశారు. చాట్రాయి జడ్పిటిసి చెలికాని అనూష, పోలవరం సహకార సంఘ అధ్యక్షులు చెలికాని సత్యధర్మారావులకు కూడా ప్రజలు భారీ ఎత్తున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి అనూష మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రజలకు మేలు చేస్తోందని సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆమె కోరారు.

## పాల కేంద్ర కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



చాట్రాయి, జనవరి 1 ప్రభాతవార్త : పాలశీతల కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు ను జిల్లా పాలవర్గ సభ్యులు బొట్టు రామచంద్రరావు జిల్లా ట్రస్ట్ సభ్యులు వల్లూటి సత్యనారాయణ,తిరువూరు చిల్లింగ్ సెంటర్ మేనేజర్ టి.సాంబశివమూర్తి, ఫీడ్ కమిటీ మెంబర్ సుబ్బారెడ్డి చేత ఘనంగా నూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కృష్ణ మిల్క్ యూనియన్ కూడా పాడి రైతుల సంక్షేమానికి ఛైర్మన్ చలసాని ఆంజనేయులు పెద్దపీట వేశారన్నారు. సంఘాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని వివిధ రకాల ప్రైవేట్ డైరీలు ఉన్నప్పటికీ, రైతులకి,వినియోగదారుడికి నమ్మకమైన నాణ్యమైన సేవలు అందిస్తుందనరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## భావిభారతం భవిష్యత్తు ఫార్మసీ రంగంతో ముడిపడి ఉంది.
### - డాక్టర్ కవల నాగేశ్వరరావు



భీమవరం జనవరి 1 ప్రభాతవార్త :ఉద్యోగ ఉపాధి అవకాశాలు త్వరితగతిన పొందడంతో పాటు స్వయం ఉపాధి పొందడానికి ఫార్మసీ కోర్సులు తోడ్పాటును అందిస్తాయని, ఫార్మసీ పారిశ్రామిక రంగంలో, విద్యా రంగంలో విశేష అనుభవం ఉన్న కే.జీ.ఆర్.యల్ కాలేజీ, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కవల నాగేశ్వరరావు అన్నారు. కే.జీ.ఆర్.యల్ కాలేజీ డైరెక్టర్ గా, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ గా విజయవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన విలేఖరులతో మాట్లాడారు. నూతన సంవత్సరం సందర్భంగా ఫార్మసీలో వివిధ రకాల కోర్సులు చేసిన వారికి ఉన్నత విద్యా రంగంలో, అత్యున్నత విద్యారంగంలో ఫార్మసీ కోర్సు పట్ల ఆసక్తి తో దీని పై పరిశోధనలు చేసి శాస్త్రవేత్తలు మానవాళికి సేవలు అందిస్తున్నారని అన్నారు. ఇతర రంగాలతో పోలిస్తే మానవాళి ఉన్నంత వరకు ఫార్మసీ రంగానికి డోకా లేదన్నారు. డాక్టర్ కవల నాగేశ్వరరావు విద్యా రంగంలో సేవలు అందించడమే కాకుండా వివిధ దేశాల్లో ఫార్మసీ రంగంపై అధ్యాయనం చేశారు. ఫార్మసీ పరిశ్రమను నిర్వహించడమే కాకుండా పలు ఫార్మసీ సంస్థలకు సలహాలు ఇస్తుంటారు. ఫార్మసీ భవిష్యత్తు విద్యార్థి చదువు నుండే మొదలవుతుందని భావించి విద్యా రంగంపైనే దృష్టిపెట్టి పనిచేస్తున్నారు. కే.జీ.ఆర్.యల్ కళాశాలలో డైరెక్టర్ గా, ఫార్మసీ ప్రిన్సిపాల్ గా..ఫార్మా ఇండస్ట్రీలో 21 సంవత్సరాల అనుభవంఉన్నతవిద్య రంగంలో ఇతోధిక సేవలందిస్తున్నారు. డాక్టర్ కవల నాగేశ్వరరావు. కె.జీ.ఆర్.యల్ కాలేజీ ఆఫ్ ఫార్మసి ప్రిన్సిపాల్ గా 2010 ఆస్టు29వ తేదీన పదవీ బాధ్యతలను నాగేశ్వరరావు స్వీకరించారు. ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండీ కళాశాలను రాష్ట్రంలోనే ఒక మంచి కళాశాలగా గుర్తింపు పొందాలని, ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్లాలని కృత నిశ్చయంతో ముందుకు సాగారు. 2011 వ సంవత్సరంలో యం ఫార్మసీ ఒక బ్రాంచ్ ను (ఫార్మాస్యూటికల్ అనాలీసిస్) ప్రారంభించడానికి కృషి చేసి కోర్సును ప్రారంభించారు. 2012 వ సంవత్సరంలో యం ఫార్మసీ లో మరోక బ్రాంచ్ (ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ) ప్రారంభించడానికి కృషి చేసి కోర్సును ప్రారంభించారు. 2012 వ సంవత్సరంలో బి. ఫార్మసి కోర్సులో 60 సీట్లను 100 సీట్లకు పెంచి 80 శాతంఅడ్మిషన్స్ సాధించడానికి కృషి చేశారు. 2015 వ సంవత్సరంలో యం ఫార్మసీ లో మరొక బ్రాంచ్ (డ్రగ్ రెగ్యులేటరీ అఫైర్స్) ప్రారంభించడానికి కృషి చేసి కోర్సును ప్రారంభించారు. బి ఫార్మసీ కోర్సులో 100 సీట్లను, యం. ఫార్మసి కోర్సులో 3 బ్రాంచులతో 51సీట్లతో కళాశాలను అభివృద్ధి చేసి విద్యార్థిని విద్యార్థుల ఉన్నతికి పాటుపడుతూ వారి ఉన్నత ఉద్యోగ అవకాశాలకు బాటలు వేస్తూ ముందుకు సాగుతున్నారు. 2017 సంవత్సరం నుండి ఫార్మసి కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారి నిబంధనలకు అనుగుణంగా కళాశాలయాజమాన్యం ఈయనను , కళాశాల డైరెక్టర్ గా నియమించి, ఆయనమార్గదర్శకత్వంలో కళాశాలను నడపాలని నిశ్చయించారు. కళాశాల డైరెక్టర్ నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీ.రాఘవ కళాశాల పాలకవర్గం ఆలోచించి డిప్లొమా ఇన్ ఫార్మసి కోర్సుకు ఉన్న డిమాండును దృష్టిలో పెట్టుకొని 2022-23 వ విద్యా సంవత్సరానికి 60 సీట్లతో డీ ఫార్మసీ కోర్సును ప్రారంభించారు. ఫార్మాఇండస్ట్రీలో 21 సంవత్సరముల అనుభవాన్నికమ్యూనిటీ ఫార్మాసిస్టుగా 10సంవత్సరములువిదేశాలలో పనిచేసి, గత17సంవత్సరాలుగా విద్యా రంగంలో వారియొక్క అనుభవాన్ని రంగరించి, దిశా నిర్దేశంచేసి, విద్యార్థినీవిద్యార్థులు ఫార్మసి రంగంలో మరింత ఉన్నత స్థాయికివెళ్ళడానికి కృషి నాగేశ్వరరావు చేస్తున్నారు.

## జెట్టి గుర్నాథరావు ఆధ్వర్యాన నూతన సంవత్సర వేడుకలు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ఆంగ్ల సంవత్సర దినోత్సవం సందర్భంగా సోమవారం జంగారనెడ్డిగూడెంలో జెట్టి గుర్నాథరావు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి గుర్నాథరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు గజమాలతో ఘనంగా అనేక మంది సత్కరించారు. నూతన సంవత్సర కేక్ను కట్ చేశారు. ఈ సందర్భంగా జెట్టి గుర్నాథరావు మాట్లాడుతూ నూతన సంవత్సర దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది రైతులు, కార్మికులు, మహిళలు, వ్యాపారులు, నిరుద్యోగులు, పేద ప్రజలు అందరూ బాగుండాలని ఆకాంక్షించారు. చింతలపూడి, పోలవరం నియోజకవర్గాలతో పాటు ఏలూరు జిల్లా పరిధిలోని ప్రపజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు ముప్పిడి శ్రీనివాసరావు, మద్దాల ప్రసాద్, పైడిముక్కల కృష్ణ, జుంగా బాబ్జీ, నులకాని నాగబాబు, మద్దిపట్ల శ్రీను, ప్రగళ్ళపాటి కాశి, హీరా హకీమ్, తాడేపల్లి ఉమా, విస్సంపల్లి సుందరరావు, కూనపాము అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

# చేతులు లేకపోయినా డ్రైవింగ్..

ఈ రోజుల్లో పరిస్థితులన్నీ తమకు అనుకూలంగా ఉన్నా చాలామంది లక్ష్యాన్ని చేరుకోవడంలో వెనకబడుతున్నారు. కానీ, కొంతమంది శారీరక, మానసిక లోపాలున్నా వాటిని అధిగమించి మరీ అనుకున్న లక్ష్యాల్ని సాధిస్తున్నారు. ఈ జాబితాలో కేరళకు చెందిన జిలుమోల్‌మారియెట్ థామస్ ముందు వరుసలో ఉంటుంది. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా కాళ్లతోనే రాయడం నేర్చుకుంది. డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం సంపాదించింది. అంతేకాదు. కార్ డ్రైవింగ్ కూడా నేర్చుకుంది. అయితే అందుకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి మాత్రం ఆరేళ్ల పాటు పోరాడింది. జిలుమోల్. చివరిగా తన కలను ఇటీవలే సాకారం చేసుకుంది. తద్వారా రెండు చేతులు లేకపోయినా డ్రైవింగ్ లైసెన్స్ పొందిన మొదటి ఆసియా మహిళగా గుర్తింపు సంపాదించుకుంది. ఈ క్రమంలో ఆమెస్ఫూర్తి గాథ మీకోసం.. !



**డ్రాయింగ్‌పై మక్కువతో...** కేరళలోని ఇడుక్కి ప్రాంతానికి చెందిన 32 ఏళ్ల జిలుమోల్‌కు పుట్టుకతోనే రెండు చేతులు లేవు. అయినా చేతులతో చేసే పనులను కాళ్లతో చేయడం నేర్చుకుంది. అలా కాళ్లతో రాయడం, బొమ్మలు గీయడంలో నైపుణ్యాలు సాధించింది. ఆమెకు చిన్నప్పటి నుంచి డ్రాయింగ్ అంటే మక్కువ. అందుకే పాఠశాల విద్య పూర్తైన తర్వాత 'యేనిమేషన్ అండ్ గ్రాఫిక్ డిజైనింగ్' విభాగంలో బిఎ పూర్తిచేసింది. ప్రస్తుతం కొచ్చిలోని ఓ ఆర్ట్ పబ్లిషింగ్ హౌస్‌లో గ్రాఫిక్ డిజైనర్‌గా పనిచేస్తోంది జిలుమోల్. ఆమెకు ఎంఎఫ్‌పిఎ సంస్థలోనూ సభ్యత్వం ఉంది. దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలున్న వారిని ప్రోత్సహిస్తుంటుంది సంస్థ. ఇందులో 74 దేశాలకు చెందిన దాదాపు 800ల మందికి పైగా ఆర్టిస్టులు సభ్యులుగా ఉన్నారు. వీరంతా ఈ సంస్థ వేదికగా తమ పెయింటింగ్స్‌ని విక్రయించచ్చు.

**నిరాకరించినా పట్టు వదల్లేదు..** జిలుమోల్‌కు కార్ డ్రైవింగ్ అంటే చాలా ఇష్టం. అలాగే తాను ప్రతి విషయంలోనూ ఇతరుల మీద ఆధారపడకుండా ఉండడానికే ఇష్టపడుతుంది. అందుకే కార్ డ్రైవింగ్ నేర్చుకోవాలనుకుంది. ఇందుకోసం ఓ డ్రైవింగ్ స్కూల్లో శిక్షణ కూడా తీసుకుంది. ఇలా డ్రైవింగ్ అయితే నేర్చుకుంది. కానీ, కారు నడపాలంటే అందుకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ఇందుకోసం స్థానిక ఆర్టీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంది. అయితే ఆమెకు లైసెన్స్ ఇవ్వడానికి వారు నిరాకరిస్తూ 'మీలాంటి వారు ఎవరైనా లైసెన్స్ తీసుకుంటే చెప్పండి. పరిశీలిస్తామని' చెప్పారట. దాంతో ఆమెలాగే ప్రత్యేక అవసరాలున్న వ్యక్తులెవరైనా కారు



డ్రైవింగ్ చేస్తున్నారేమో తెలుసుకోవడం ప్రారంభించింది. ఈ క్రమంలోనే ఇందౌర్‌కు చెందిన విక్రమ్ అగ్నిహోత్రి కూడా తనలాంటి పరిస్థితిలోనే కారు నడుపుతున్నట్టు.. అతనికి డ్రైవింగ్ లైసెన్స్ కూడా ఉన్నట్టు తెలుసుకుంది కానీ, ఎంత ప్రయత్నించినా అతన్ని మాత్రం కలవలేకపోయింది. దాంతో ఎంతో నిరాశ చెందింది.

**ఆరేళ్ల పోరాటం తర్వాత..** జిలుమోల్ డ్రైవింగ్ లైసెన్స్ పొందడం కోసం స్నేహితుల సహాయంతో కేరళ హైకోర్టును ఆశ్రయించింది. పలువురు ప్రభుత్వ ప్లీడర్లు ప్రజాప్రయోజనాల దృష్ట్యా ఆమెకు లైసెన్స్ మంజూరు చేయలేమని చెప్పడంతో ఒకింత నిరాశ చెందింది. కానీ, ఆమె పట్టుదలను గుర్తించిన న్యాయస్థానం ఆమె కాళ్లతో డ్రైవింగ్ చేయడానికి వీలుగా కారులో మార్పులు చేసుకుంటే పరిశీలిస్తామని చెప్పింది. కొచ్చికి చెందిన అంకుర సంస్థ జిలుమోల్ తపనను గుర్తించి. ఆమెకు సహాయం చేయడానికి ముందుకొచ్చింది. ఈ క్రమంలోనే కారులోని ఇండికేటర్స్, వైపర్స్, హెడ్‌ల్యాంప్స్‌ని ఆపరేట్ చేసేందుకు వీలుగా వాయిస్ కమాండ్ సిస్టమ్‌ను డెవలప్ చేయడంతో పాటు ఆమె స్టీరింగ్‌ను సౌకర్యవంతంగా తిప్పేలా పలు మార్పులను కూడా చేసింది. రాష్ట్ర దివ్యాంగుల కమిషన్ కూడా ఆమెకు సహాయం చేయడంతో ఇటీవలే ఆమె డ్రైవింగ్ లైసెన్స్‌ను పొందింది. తద్వారా ఆసియాలోనే రెండు చేతులు లేకపోయినా ఫోర్ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ పొందిన మొదటి మహిళగా ఘనత సాధించింది జిలుమోల్. అంతేకాదు.. ఈ డ్రైవింగ్ లైసెన్స్‌ను స్వయంగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ చేతుల మీదుగా అందుకోవడం మరో విశేషం. ఇలా దాదాపు ఆరేళ్లు ఆమె చేసిన పోరాటం, ఆఖరికి అనుకున్నది సాధించిన తీరు ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతోంది.



# 17వ పాశురం

అమ్బరమే! తణ్ణీరే! శోరే! అఱమ్‌శెయ్యుమ్
ఎమ్బెరుమాన్! నన్దగోపాలా! ఎళున్దిరాయ్,
కొమ్బనార్కెల్లామ్ కొళున్తే! కులవిళక్కే!
ఎమ్బెరుమాట్టి! యశోదాయ్! అఱివుఱాయ్,
అమ్బరమ్ ఊడఱుత్తు ఓంగి యులకళన్ద
ఉమ్బర్‌కోమానే! ఉఱంగాతెళున్దిరాయ్
శెమ్‌పొఱ్కళలడిచ్చెల్వా! బలదేవా!
ఉమ్బియుమ్ నీయుమ్ ఉఱంగేలో రెమ్బావాయ్!



## తిరుప్పావై

**పదిహేడవ పాట**

అన్నవస్త్రము లిచ్చి ఆదుకొను స్వామి
కష్టకాలమందు కరుణించు స్వామి
మానందనాయకా! మేలుకొనమయ్య
ఆడపడుచుల మమ్ము ఆదుకొనుమయ్య
కల్పవృక్షము వంటి కన్నతల్లివమ్మ
కాంతలకు వెలుగిచ్చు కాంతివమ్మ
మాయమ్మ యశోద మన్నించి లేవమ్మ
చిన్న కృష్ణుని చూడవేగ వచ్చితిమి
మా ప్రాణనాథుని వేడ వచ్చితిమి.
కొలిచి లోకాలన్ని అలసి ఉన్నావో
నీలిమేఘశ్యామ నిదురలేవయ్యా
శేషసాయి నీకు సేద తీర్చెదము
బంగారు కడియాల బలభద్రలెమ్ము.

**భావం:** అన్నం కావలసిన వారికి అన్నము, దప్పిక అయిన ఎరికి నీరు, వస్త్రములు లేనివారికి వస్త్రములు ఏ ఆశ లేకుండా దానము చేయువాడు నందగోపాలుడు. అటువంటి నందగోపాలుడిని స్వామిని మేల్కొలుపుమని కోరుతున్నారు. సుకుమార శరీరముగల, లేత చిగురులాంటి గోపాలవంశపు మణిదీపము అయిన యశోదను "హా స్వామిని లేవపమ్మా" అని కోరుతున్నారు. స్వచ్ఛమైన ఎర్రని బంగారముతో చేయబడిన కియమును కాలికి తొడుక్కున్న బలరామా, నీవన్నా నీ తమ్ముడిని మేల్కొలుపుము. ఆకాశ మధ్యభాగమును చీల్చుకొని లోకము లన్నింటిని కొలిచిన త్రివిక్రమా అని పొగుడుతూ "నిత్య శూరులకు నాయకుడా నిదురింపరాదా మేలుకో" అని కృష్ణుడిని కోరుతున్నారు. **ఫలం:** విశ్వాసం కలుగుతుంది. ❑

# కర్లీ హెయిర్ సంరక్షణ ఇలా !



జుట్టు తేమను కోల్పోవడానికి నిర్జీవమైపోవడానికి వాతావరణం కూడా ఓ కారణమే. ముఖ్యంగా శీతాకాలంలో వీచే చలిగాలులు, మంచు వల్ల జుట్టు తేమను కోల్పోతుంది. అదే కర్లీ హెయిర్ ఉన్న వారికి ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది. ఈ క్రమంలో బయటకు వెళ్లేటప్పుడు జుట్టును కమర్ చేసుకునేలా క్యాప్ ధరించడం, స్కార్ఫ్ కట్టుకోవడం మంచిది. అదేవిధంగా ఈ చలికాలంలో కర్లీ హెయిర్‌ను కాపాడుకోవడానికి ఈ చిట్కాలు కూడా ఉపయోగపడతాయి.

- సాధారణంగా వాతావరణం చల్లగా ఉన్నప్పుడు నీళ్లు తాగాలనిపించదు. దీంతో డీహైడ్రేషన్ సమస్య తలెత్తుతుంది. ఫలితంగా చర్మమే కాదు. జుట్టూ తేమను కల్పోయి పొడిబారిపోతుంది. అందుకే రింగుల జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే రోజూ తగినంత మొత్తంలో నీళ్లు తాగాలి.
- అలాగే కనీసం ఏడెనిమిది గంటలు సుఖ నిద్రకు ఉపక్రమించాలి. తద్వారా ఒత్తిడి, ఆందోళనలు దూరమై. ప్రశాంతత దరిచేరుతుంది. ఇదీ కర్లీ హెయిర్ ఆరోగ్యానికి ముఖ్యమే !
- అప్పుడప్పుడూ కొన్ని చుక్కల హెయిర్ సీరంను రాసుకోవడం వల్ల కూడా. చల్లటి వాతావరణం నుంచి కర్లీ హెయిర్‌ను కాపాడుకోవచ్చు.
- రింగుల జుట్టు ఉన్న వారు చివర్లు చిట్లే సమస్యతో బాధపడుతుంటారు. దానివల్ల కేశాలు నిర్జీవంగా కనిపిస్తాయి. కాబట్టి ప్రతి మూడు నెలలకోసారి చిట్లిన చివర్లను కత్తిరిస్తూ ఉండాలి. ఇలా చేయడం వల్ల జుట్టు త్వరగా ఎదగడంతోపాటు ఆరోగ్యంగానూ ఉంటుంది.
- . జుట్టు తేమను కోల్పోకుండా చేయడంలో తేనె పాత్ర కీలకం. అందుకే జుట్టుకు పోషణనందించే కండిషనర్లు, డీప్ కండిషనర్లతో పాటు క్లెన్సర్లలోనూ కాస్త తేనెను కలుపుకొని అప్లై చేసుకుంటే జుట్టు పొడిబారకుండా జాగ్రత్తపడచ్చు. ❑



# బీట్‌రూట్‌తో అందం ..

బీట్‌రూట్ ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో తెలిసిందే. దీనిలోని సుగుణాలు అందానికీ మేలు చేస్తాయి. ముఖ్యంగా ఈ దుంపలోని యాంటీఆక్సిడెంట్లు, యాంటీఏజింగ్ గుణాలు పెరిగే వయసుకి అడ్డుకట్ట వేస్తాయని తెలుసా?

**మొటిమలు దూరం :** చెంచా పెరుగులో, రెండు చెంచాల బీట్‌రూట్ రసాన్ని కలిపి.. ముఖానికి పట్టించి ఇరవై నిమిషాలగి చల్లటి నీళ్లతో శుభ్రం చేయాలి. దీన్లోని విటమిన్ సి, యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు, మొటిమలు రాకుండా అడ్డుకుంటాయి.



**నల్లమచ్చలు మాయమిలా:** బీట్‌రూట్, టొమాటో రసం సమాన పాళ్లలో తీసుకుని మచ్చలపై రాయాలి. ఆరనిచ్చి కడిగితే సరిపోతుంది. క్రమం తప్పకుండా ఇలా చేయడం వల్ల మచ్చలు దూరమవుతాయి.

**గులాబీ పెదాలకి:** లేత గులాబీ పెదవుల కోసం వారానికి రెండుసార్లు బీట్‌రూట్ రసంలో కొద్దిగా చక్కెర కలిపి, ఆ మిశ్రమాన్ని పెదవులపై మృదువుగా మర్దనా చేస్తే ఫలితం ఉంటుంది.

**జెల్‌కోసం :** చెక్కు తీసిన అరకప్పు బీట్‌రూట్ ముక్కల్లో అరగ్లాసు నీళ్లు పోసి 5 నిమిషాలు ఉడికించి, దీనిలో అరచెంచా సోంపు వేసి చల్లారనివ్వాలి. తర్వాత ఆ నీటిని వడకట్టి, రెండు చెంచాల అలోవెరాజెల్, చెంచా రోజ్‌వాటర్‌ని వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని గాజు సీసాలో వేసి ఫ్రిజ్‌లో భద్రపరుచుకోవచ్చు. నిద్రించే ముందు ఈ జెల్‌ని ముఖానికి పట్టిస్తే మొటిమలు, మచ్చలు తొలగి ముఖం కాంతిమతంగా కనిపిస్తుంది. ❑

# ఈ కాలంలో దుప్పట్లతో..

ఈ చలికాలంలో పలుచటి దుప్పట్లను పక్కన పెట్టి మందపాటివి వాడుతుంటాం. ఇలా పక్కన పెట్టిన లేదా పాతవి బోలెడు పోగై ఉంఆయి. వాటిని వృథాగా పారేయలేం కదా. పరిష్కారంగా మీ సృజనాత్మకతకు కొంచెం పదునుపెట్టి వాటిని తిరిగి ఉపయోగించండి. అదెలా అంటారా..




- చిరిగిన లేదా పాత దుప్పట్లలో.. లినెన్, ఫ్లానెల్ లేదా కాటన్ వంటివి ఉంటే వాటిని గ్రోసరీ సంచుల్లా మార్చుకోవచ్చు. ఇందుకోసం పెద్దగా కుట్టుపని తెలియాల్సిన వసరం లేదు. ఇంటో ఉండే సూదిదారంతోనే ప్రయాగం చేసి చూడండి. ఇంత పనిచేలేం అంటారా? అయితే చిరిగిన మేరకు కత్తిరించేసి.. టేబుల్ క్లాత్‌లానూ వాడుకోవచ్చు.
- ఉపయోగించుకోడానికి వీలుగా లేని వాటిని సన్నని పీలికలుగా చింపేసి డోర్ మ్యాట్లుగా అల్లుకోవచ్చు. ఇవి మామూలు మ్యాట్లతో పోలిస్తే చాన్నాళ్లు మన్నుతాయి. అల్లడం ఎలా అంటారా.. యూట్యూబ్ ట్యూటోరియల్‌లో చూసేయండి.
- పసిపిల్లలుంటే అస్తమాను పక్క తడిపేస్తుంటారు. ప్లాస్టిక్ షీట్ వేస్తే అసౌకర్యంగా ఉంటుంది. అలాంటప్పుడు ఈ దుప్పట్లతో చిన్నచిన్న బొంతలు కుట్టేయండి. పిల్లలకు సౌకర్యంగా ఉంటుంది ఉతకడమూ తేలిక. ❑

# చిటికెలో మిఠాయిలు

కొత్త సంవత్సరం అంటేనే మిఠాయిల కదా! మీరూ మిఠాయిలు చేస్తుంటే.. ఈ చిట్కాలని కాస్త చూసేయండి.

**పాలు కలిపి :** క్యారెట్ హల్వా చేస్తున్నారా? అయితే క్యారెట్ తురుమని ముందుగా నేతిలో వేయించి తర్వాత పాలల్లో ఉడికించండి. చివరిగా చక్కెర వేసి చిక్కబడే వరకు కలుపుతూ ఉంటే, మృదువుగా ఉండే రుచకరమైన క్యారెట్ హలా తయారవుతుంది.



**రుచి పెంచేద్దాం :** గులాబ్‌జామూన్ తయారీలో కోవాతో పాటు కాస్తంత తురిమిన పనీర్‌ను కూడా జోడించండి. ఈ జామూన్ల రుచి బ్రహ్మాండంగా ఉంటుంది.

**పాలపొడితో:** చిక్కగా కాగిన పాలల్లో సమపాళ్లలో పాలపొడి కలిపి తగినంత చక్కెర పొడి వేసి చల్లారిస్తే చాలు, కావాల్సిన ఆకారంలో రుచికరమైన పాలపొడి స్వీటు సిద్ధం. పెద్దగా సమయం లేనప్పుడు ఈ స్వీటు చేసుకోవచ్చు.

**కొబ్బరితో :** నేతిలో కొబ్బరి వేయించి తగినంత పంచదార కలిపి చల్లారాక కొద్దిగా మిల్క్‌మెయిడ్ వేసి లడ్డూలు చుట్టేయండి, బలే రుచిగా ఉంటుందీ కొబ్బరి లడ్డూ.

**వీటిని పాటిస్తే :** చక్కెరకు బదులుగా ఖర్జూరం, ఎండుద్రాక్ష, తేనె వాడుకో వచ్చు. సహజమైన చక్కెర్లు అందుతాయి. అలాగే మైదాతో చేసే స్వీట్ల తయారీలో గోధుమపిండిని కలిపి చూడండి. రుచీ పెరుగుతుంది. ఆరోగ్య సమస్యలూ ఉండవు. ❑

# ముత్యాల ముగ్గు

21 చుక్కలు
11 వరకు
మధ్య చుక్కలు





బలుపాల సునిత సుధాకర్
పెబ్బేరు, వనపర్తి జిల్లా



- సంతోషి
హైద్రాబాద్



17 చుక్కలు
5 వరుసలు
ఇటు అటు వదిలి
5 వరకు

# సౌందర్య ఉత్పత్తులు లేకపోయినా..


సాధారణంగా మేకప్ అనగానే వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు మన దగ్గర ఉండాల్సిందే అని భావిస్తారు కొంతమంది. అయితే ఈ అభిప్రాయం అంత సరైనది కాదంటున్నారు నిపుణులు. కొన్ని ఉత్పత్తులు లేకపోయినా సౌందర్య పోషణలో వచ్చే లోటేమీ ఉండదంటున్నారు.



- మేకప్ వేసుకునే క్రమంలో ప్రైమర్, కన్సీలర్, బ్లష్, హైలైటర్. ఇలా చాలా ఉత్పత్తులు వినియోగిస్తుంటారు. అయితే వీటన్నింటికి బదులుగా కాస్త ప్రైమర్ రాసుకొని సాధారణ టాల్కమ్ పౌడర్ వేసుకున్నా మంచి లుక్‌ని సొంతం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు.
- వెంటనే ఉపయోగించే విధంగా ఫేస్‌మాస్కుల్ని కొంతమంది బయటి నుంచి కొనుగోలు చేస్తారు. నిజానికి వాటి కంటే ఎవరి చర్మతత్వాలకు అనుగుణంగా వారు వీటిని ఇంట్లోనే తయారుచేసుకోవడం వల్ల చర్మనికి హాని కలగదు. ఖర్చూ కలిసోస్తుంది.
- . బరువు తగ్గినవారు. బాలింతలకు చర్మంపై స్ట్రెచ్‌మార్క్స్ రావడం సహజమే! అయితే ఇందుకోసం యాంటీ-స్ట్రెచ్‌మార్క్స్ క్రీమ్ కొనాల్సిన అవసరం లేదు. దానికి బదులు కొకోవా బటర్, పెట్రోలియం జెల్లీ, మాయిశ్చరైజర్.. వంటివీ సమాన ఫలితాల్నిస్తాయంటున్నారు నిపుణులు.
- కంటికి కాటుకే అందం.. కాబట్టి అదొక్కటి కిట్‌లో ఉంచుకుంటే సరిపోతుంది. ఇక మరీ అత్యవసరం కాకపోతే ఐషాడో, ఐలైనర్, ఐబ్రో ఉత్పత్తులు.. వంటివన్నీ కొనకపోవడమే మంచిది. తద్వారా వాటిలోని రసాయనాల ప్రభావం కంటిపై పడకుండా జాగ్రత్తపడచ్చు. దాంతోపాటు ఖర్చూ తగ్గించుకోవచ్చు.
- . వేలకు వేలు పోసి హెయిర్ మాస్కులు, హెయిర్ క్రీమ్, హెయిర్ వ్యాక్స్, హెయిర్ జెల్, హెయిర్ స్ప్రే.. వంటివి కొన్నాల్సిన అవసరమే లేదు. వాటికి బదులుగా జుట్టు తత్వానికి సరిపడే నాణ్యమైన షాంపూ, కండిషనర్ ఉంటే సరిపోతుంది. ఇక కేశాలకు తేమనందించడానికి కొబ్బరి నూనె, ఇంట్లో తయారుచేసుకునే హెయిర్ మాస్కులు.. వంటి సహజసిద్ధమైన ప్రత్యామ్నాయాలు ఉండనే ఉన్నాయి. అయితే ఒక్క విషయం.. మీ అవసరాలకు అనుగుణంగా ఏ మేకప్ ఉత్పత్తి ఎంచుకున్నా.. అది నాణ్యమైనదైతేనేన ఎలాంటి దుష్ప్రభావాలు తలెత్తకుండా అందాన్ని సంరక్షించుకోవచ్చు. ఈ మ్రకంలో మీకేమైనా సందేహాలున్నా, సలహాలు కావాలన్నా నిపుణుల్ని అడగడానికి మెనకాడకండి. అలాగే మీ మేకప్ కిట్‌లో ఉన్న వస్తువుల ఎక్స్‌పరీ తేదీని ఎప్పటికప్పుడు చెక్ చేసుకొని వాటిని మార్చుకోవడం మర్చిపోవద్దు. ❑

**ముగ్గులకు ఆహ్వానం:** మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080. మెయిల్ : cheli@vaartha.com

# ఆట



# కొత్త ఏడాదిలో కింగ్‌కోహ్లీని ఊరిస్తున్న రికార్డులు

**ముంబయి:** గత ఏడాది మంచి ఆటతీరును కనబరిచిన కింగ్‌కోహ్లీ 2024లోను ఇదే ఫామ్ కొనసాగించాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. కొత్త ఏడాదికూడా కోహ్లీ కొన్ని రికార్డులుబ్రేక్‌చేసే ఛాన్స్ ఉంది. వన్డేల్లో అత్యంత వేగంగా 14వేల పరుగులుచేసిన బ్యాటర్‌గా కోహ్లీ కేవలం 152పరుగుల దూరంలో ఉన్నాడు. సచిన్ టెండూల్కర్ 350 మ్యాచ్‌ల్లో ఈ మైలురాయిని దాటేసాడు. ఇప్పటివరకూ 292 వన్డేలు ఆడిన కోహ్లీ 14వేల పరుగుల చేరువగా ఉన్నాడు. విరాట్ మరో 35పరుగులుచేస్తే టి20 క్రికెట్‌లో 12వేల పరుగులుచేసిన తొలిక్రికెటర్‌గా నిలుస్తాడు. క్రిస్‌గేల్ 14,562, షోయబ్‌మాలిక్ 12,993, కీరన్‌పోలార్డ్ 12,390 పరుగులతో కోహ్లీకంటేముందున్నారు. జనవరిలో ఇంగ్లండ్‌జట్టు ఐదు టెస్టుల సిరీస్‌కోసంభారత్‌కు వస్తోంది. ఈ సిరీస్‌లోకోహ్లీ రాణించి 544 పరుగులుచేస్తే 2535 పరుగులు చేసిన క్రికెటర్‌గా వస్తాడు. కింగ్‌కోహ్లీమరో 21 పరుగులుచేస్తే అన్ని ఫార్మాట్లలో ఇంగ్లండ్‌పై ఎక్కువ పరుగులుచేసిన భారతక్రికెటర్‌గా ఉంటాడు. విరాట్‌మరో 30 పరుగులుచేస్తే ఇంగ్లండ్‌పై అంతర్జాతీయ క్రికెట్‌లో నాలుగువేల పరుగులుచేసిన తొలి భారత బ్యాటర్‌గా నిలుస్తాడు. టీమిండియా రన్‌మెషీన్ మరోసెంచరీచేస్తే అంతర్జాతీయ క్రికెట్‌లోన్యూజిలాండ్‌పై అత్యధికసెంచరీలుచేసిన భారత బ్యాటర్‌గా అవతరిస్తాడు. ప్రస్తుతం కోహ్లీ సచిన్ తొమ్మిదేసి సెంచరీలతో సమంగా ఉన్నారు. కోహ్లీ టెస్టుల్లో బంగ్లాదేశ్‌పై 383 పరుగులుచేస్తే సచిన్ 820 పరుగులు అధిగమించి భారత్ తరపున ఎక్కువ పరుగులుచేసిన ఆటగాడిగా నిలుస్తాడు.

# ఎల్ఎస్జీ అసిస్టెంట్ కోచ్‌పై వేటు



**లక్నో:** ఐపిఎల్‌ఫ్రాంచైజీ లక్నో సూపర్‌జెయింట్స్ అసిస్టెంట్ కోచ్ విజయ్ దహియాపై ఫ్రాంచైజీ వేటువేసింది. ఎల్ఎస్జీతో రెండేళ్ల బంధాన్ని తెంచుకుంటున్నట్లు దహియా తన సోషల్‌మీడియా ఖతాలో ప్రకటించాడు. లక్నో మేనేజ్‌మెంట్ దహియాకు ఆల్‌దిబెస్ట్ చెప్పింది. హెడ్‌కోచ్‌గా జస్టిన్ లాంగర్‌బాధ్యతలుచేపట్టాకా లక్నో ఫ్రాంచైజీలో అనేక పరిణామాలు జరిగాయి. గౌతమ్ గంభీర్ లలక్నో మెంటార్‌షిప్‌ను వదులుకుని తన హోం ఫ్రాంచైజీ అయిన కెకెఆర్‌కువెళ్లిపోగా లాంగర్‌పట్టుబటి శ్రీధరన్ శ్రీరామ్‌ను అసిస్టెంట్ కోచ్‌గా తెచ్చుకున్నాడు. ఇపుడు దహియాకూడా ఫ్రాంచైజీని వీడటంతో జట్టులో అంతర్గతంగా ఏదోజరుగుతుందని అంతా భావిస్తున్నారు. కొన్ని రోజులక్రితమే ఎల్ఎస్జీ హెడ్‌కోచ్‌గా ఆండీఫ్లవర్‌ను తొలగించి జస్టిన్ లాంగర్‌ను నియమించుకుంది. లాంగర్‌కు ఆసీస్ హెడ్‌కోచ్‌గా మంచి రికార్డు ఉంది. అప్పటినుంచి లాంగర్ తనదైన ముద్రవేస్తున్నాడు. ఐపిఎల్ వేలంలోకూడా చాలా కీలకంగా ఉన్నాడు. ఇపుడు అసిస్టెంట్‌కోచ్‌గా సురేశ్‌రైనాను ఎంపికచేసినట్లు వార్తలొస్తున్నాయి. అయితే రైనా అంగీకరిస్తాడా అన్నది సందేహమే. 2022 సీజన్‌లో అరంగేట్రంచేసిన లక్నో జట్టు ఫైనల్‌ఫోర్‌వరకూ చేరింది. ఒక్కసారికూడా టైటిల్ గెలవలేకపోయింది. ఒకేసారి ఐపిఎల్‌కు వచ్చిన గుజరాత్ టైటాన్స్ ఛాంపియన్‌గా ఒకసారి, మరోసారిరన్నర్‌గా నిలిచింది.

## సిరీస్ సమంచేయాలన్న

# పట్టుదలతో టీమిండియా

## నేడు కేప్‌టౌన్‌లో భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా





**కేప్‌టౌన్:** మూడు దశాబ్దాల కల సాకారం చేసుకునేందుకు దక్షిణాఫ్రికా వెళ్లిన భారత్ జట్టు తొలి టెస్టులో దారుణ ఓటమి పాలవడంతోసిరీస్ నెగ్గేచాన్స్ వదులుకుంది. రెండు మానయచ్‌లే ఉన్న ఈ సిరీస్‌లో భాగంగా జనవరి 3నుంచి మొదలు కాబోయే రెండో టెస్టులో గెలిచినా భారత్‌డ్రాచేసుకోవడం తప్పితే సిరీస్ నెగ్గేపరిస్థితి లేదు. అయితేకేప్‌టౌన్‌లో గెలవడం సంగతి పక్కనపెడితే ఇక్కడకూడా మెన్‌ఇన్‌బ్లూకు మరోసారి షాకిచ్చేందుకు సఫారీలు సిద్ధం అవుతున్నారు. సెంచూరియన్ మాదిరిగానే కేప్‌టౌన్ కూడా బౌలర్లకు అనుకూలంగా ఉంటుందట. కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్‌క్రికెట్ స్టేడియంలో భారత్‌టీమ్‌కు చెత్తరికార్డు ఉంది. ఇకనకడ ఆరుటెస్టులు ఆడిన ఇండియా ఒక్కమ్యాచ్ కూడా గెలవలేదు. నాలుగింట ఓటములు రెండుమ్యాచ్‌లు డ్రాచేసుకుంది. గత పర్యటనలోభాగంగా ఇక్కడజరిగిన మ్యాచ్‌లో భారత్‌కు ఓటమి తప్పలేదు. టెస్టు సిరీస్‌లో ఇప్పటికే 0-1తో ఉన్న భారత జట్టును మరోసారి పేస్ ఉచ్చులో బిగించేందుకు సఫారీలు సిద్ధమైనట్లు తెలుస్తోంది. పిచ్‌మీద పచ్చిక ఉండటంతో అదికాస్తా ఫాస్ట్‌బౌలర్లకు అనుకూలించనుంది. సఫారీ పేసర్లు మరోసారి భారత బ్యాటింగ్‌లైన్‌ను తమ బౌన్సరలతో బెంబేలెత్తించేందుకు రెడీ అవుతున్నారు. 3 రోజులపాటు బౌన్సర్లకు అనుకూలించే ఈ పిచ్ చివరి రెండురోజులు మాత్రం స్పిన్నర్లకు సహకరిస్తుందని క్యూరేటర్ అన్నాడు. కేప్‌టౌన్ పిచ్‌రిపోర్టుతో భారత భిమానులకు మరోసారి ఆందోలన మొదలయింది. తొలిటెస్టులోనేసఫారీ పేస్‌త్రయం రబాడ, బర్గర్, జాన్సెన్‌లు భారత బానయటర్లను ఇబ్బందిపెట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో కాస్తోకూస్తో ప్రతిఘటవించినా రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం పూర్తిగా చేతులెత్తేయడంతో సఫారీలు భారీ విజయం అందుకున్నారు. దక్షిణాఫ్రికా బౌలర్లు పోటీపడి వికెట్లు సాధించిన చోట మన బౌలర్లు మాత్రం అంతగా ఆకట్టుకోలతేదు. మరికేప్‌టౌన్‌లో అయినా భారత్ బ్యాటింగ్ బౌలింగ్‌లలో రాణించి న్యూలాండ్స్‌లో టెస్టు విజయం సాధిస్తుందా అన్నది ఇపుడు ఉత్కంఠగా మారింది. నేడు కేప్‌టౌన్‌లో తన అదృష్టంపరీక్షించుకునేందుకు టీమిండియా సిద్ధం అవుతోంది. ఇప్పటికే అక్కడకు చేరిన జట్టుసభ్యులు ప్రాక్టీస్‌లో నిమగ్నం అయ్యారు.

# కివీస్‌పై సిరీస్‌కు సఫారీ అనామక జట్టు ఎంపిక





## మండిపడిన స్టీవ్‌వా

**ఆక్లాండ్:** న్యూజిలాండ్ పర్యటనకు వెళుతున్న దక్షిణాఫ్రికా జట్టు అనామక జట్టును ఎంపికచేసిందని ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ స్టీవ్ వా ఆగ్రహం వ్యక్తంచేసాడు. దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డుకు టెస్టుక్రికెట్ అంటే పట్టింపులేదని వాళ్లకు దేశం కంటే ఫ్రాంచైజీ క్రికెట్టే ఎక్కువని అందుకే అన్‌కానయప్‌నడ ప్లేయర్లను ఎంపికచేసిందని అన్నాడు. ఇది న్యూజిలాండ్‌క్రికెట్‌ను అవమానించడమేనని తానే గనక న్యూజిలాండ్‌క్రికెట్ బోర్డు ఛైర్మన్ అయి ఉంటే ఇప్పటికీ ఈ సిరీస్‌ను క్యాన్సిల్‌చేసి ఉండేవాడినని తెలిపాడు. స్టీవ్‌వా మాట్లాడుతూ వాళ్ల టెస్టులగురించి పట్టించుకోరని, దక్షిణాఫ్రికాచేసిన ఈ నిర్వాకం వల్ల భవిషనయత్తులో తమ రెగ్యులర్‌ప్లేయర్లను ఫ్రాంచైజీ క్రికెట్ లీగ్‌లు ఆడించుకుంటూ దేశానికి ఆడేవారిని మాత్రం అనామక క్రికెటర్లను పంపిస్తున్నదని స్పష్టం అవుతున్నదన్నాడు. ఒకవేళనేనే గనక న్యూజిలాండ్ క్రికెట్‌బోర్డులో ఉండి ఉంటే అసలు ఈసిరీస్ ఆడకపోయేవాడినని, న్యూజిలాండ్‌క్రికెట్‌ను అవమానించడమేనని ఒక ఇంటర్వ్యూలో వెల్లడించాడు. ఒక్క సఫారీ మాత్రమేకాదని పలు దేశాలు ఇదే విధంగా ఉన్నాయని స్టీవ్ వా అన్నాడు. గత ఏడాది తమ దేశపర్యటనకు వచ్చిన వెస్టిండీస్‌కూడా పూర్తిస్థాయి జట్టునుపంపించలేదని స్టీవ్‌వా అన్నాడు. వెస్టిండీస్‌చాలాకాలంగా పూర్తిస్థాయి జట్టుతో ఆడటంలేదని, ఇది టెస్టుక్రికెట్‌కు ప్రమాదకరమని స్టీవ్‌వా ఆందోళన వ్యక్తంచేసాడు. కాగా కివీస్‌పర్యటనకుగాను దక్షిణాఫ్రికా ప్రకటించిన 15 మంది జట్టులో కెప్టెన్‌తోపాటు ఏడుగురు క్రికెటర్లు అన్‌క్యాప్డ్‌ప్లేయర్లే కావడం గమనార్హం.



# వన్డే క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన వార్నర్

## ఐఎల్‌టి20 ఫ్రాంచైజీ దుబాయ్ కేపిటల్స్‌కెప్టెన్సీ ఆఫర్

**సిడ్నీ:** ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ కొత్త సంవత్సరం తొలిరోజు సంచలన నిర్ణయం ప్రకటించాడు. వన్డే ప్రపంచకప్ 2023 గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్న డేవిడ్ వార్నర్ తాజాగా ఆ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. వన్డేప్రపంచకప్ గెలిచిన తర్వాత ఆటకు ముగింపు పలకడానికి ఇదే సరైన సమయం అని భావిస్తున్నట్లు వార్నర్ వెల్లడించాడు. తన నిర్ణయంతో కొత్త ప్లేయర్లకు అవకాశాలు వస్తాయని వార్నర్ చెప్పుకొచ్చాడు. వార్నర్ ఇటీవలే టెస్టుఫార్మాట్‌కు సైతం వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. టెస్టులతోపాటు వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలకాలనినిర్ణయించుకున్నా. భారత గడ్డపై భారత్‌తోజరిగిన ఫైనల్‌లో గెలిచి వన్డేప్రపంచకప్ గెలిచిన జట్టులో ఉన్న నేను ఈఫార్మాట్‌కు రిటైర్మెంట్ పలికేందుకు ఇదే సమయం అని అన్నాడు.
వన్డేప్రపంచకప్ 2023 గెలవడం అనేది నా కెరీర్‌లోసాధించిన భారీ విజయం. టెస్టు వన్డేలకు రిటైర్మెంట్ ఇవ్వడంవల్లఫ్రాంచైజీ క్రికెట్ ఆడేందుకు ఎక్కువ సమయం దొరుకుంది. నా నిర్ణయంతో కొత్త ఆటగాళ్లకు అవకాశాలు వస్తాయని 37 ఏళ్ల డేవిడ్‌వార్నర్ అన్నాడు. రిటైర్ అయిన వార్నర్‌కు కొత్తబాధ్యతలు వచానచయి. ఈనెల 20నుంచి ఫిబ్రవరి 18వ తేదీవరకూ జరిగే ఇంటర్నేషనల్ లీగ్ టి20ఫ్రాంచైజీ దుబాయ్ కేపిటల్స్ తమ కెప్టెన్‌గా డేవిడ్ వార్నర్‌ను నియమించుకుంది. ఐపిఎల్‌లో కూడా ఢిల్లీకేపిటల్స్‌కు డేవిడ్ వార్నర్ కెప్టెన్‌గాచేసాడు.

# ఆ 13 యాప్‌లను తొలగించండి: గూగుల్ అలర్ట్



**ముంబై, జనవరి 1:** డిజిటల్ ప్రపంచంలో డేటా భద్రత ఎంతో ముఖ్యం. యూజర్లు అప్రమత్తంగా లేకుంటే ఆఫర్లు, ప్రకటనలు, థర్డ్ పార్టీ యాప్‌ల పేరుతో సైబర్ నేరగాళ్లు వ్యక్తిగత వివరాలను చోరీ చేసి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసేస్తారు. యూజర్ల భద్రత కోసం గూగుల్ ఎప్పటికప్పుడు మాల్‌వేర్ యాప్‌లను ప్లేస్టోర్ నుంచి తొలగిస్తుంది. తాజాగా సైబర్‌సెక్యూరిటీ సంస్థ మెకాఫే నివేదిక ఆధారంగా 13 యాప్‌లను ప్లేస్టోర్ నుంచి తొలగించింది. యూజర్లు వెంటనే ఈ యాప్‌లను తమ ఫోన్‌ల నుంచి డిలీట్ చేయాలని సూచించింది. ఈ 13 యాప్‌లలో హెల్త్, గేమింగ్, రాశి ఫలాలు, ప్రొడక్టివిటీకి సంబంధించినవి ఉన్నట్లు గూగుల్ తెలిపింది. ఈ యాప్‌లను యూజర్లు తమ ఫోన్‌లలో ఇన్‌స్టాల్ చేసిన తర్వాత సోషల్ ఇంజినీరింగ్ సాయంతో వారి ప్రమేయం లేకుండా డివైజ్‌ను యాక్సెస్ చేసుకుని, ఆండ్రాయిడ్ చేసే అన్ని రకాల అలర్ట్ మెజేస్‌లను డిజేబుల్ చేస్తాయి. తర్వాత సైబర్ నేరగాళ్లు ఫోన్‌లను తమ ఆధీనంలోకి తీసుకుని ప్రకటనలపై క్లిక్ చేయడం, మోసపూరిత ఆర్థిక లావాదేవీలను నిర్వహించే యాప్‌లను ఇన్‌స్టాల్ చేయడం ద్వారా లబ్ధి పొందుతు న్నట్లు మెకాఫే తెలిపింది. వీటివల్ల యూజర్ల వ్యక్తిగత, బ్యాంకింగ్ సమాచారం ఇతరుల చేతికి చేరే అవకాశం ఉందని వెల్లడించింది. దీంతో ఈ యాప్‌లను వెంటనే ప్లేస్టోర్ నుంచి తొలగిస్తున్నట్లు గూగుల్ ప్రకటించింది. యూజర్లు ఎవరైనా ఈ యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుని ఉంటే డిలీట్ చేయాలని సూచించింది.

# యుపిఐ చెల్లింపుల్లో మార్పులు..

**న్యూఢిల్లీ, జనవరి 1:** 'యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ (యుపిఐ)' చెల్లింపుల విధానాన్నే మార్చివేసింది. స్వల్ప కాలంలోనే అత్యధిక మంది వినియోగిస్తున్న చెల్లింపుల సాధనంగామారింది. ఈ క్రమంలో యుపిఐ వినియోగాన్ని మరింత విస్తరించేలా ఆర్‌బిఐ 2024 జనవరి 1 నుంచి కీలక మార్పులనుఅమల్లోకి తీసుకొచ్చింది. యుపిఐ ద్వారా చేసే ఆటోమేటిక్ చెల్లింపుల పరిమితిని జనవరి నుంచి రూ.లక్షకు పెంచుతున్నట్లు ఆర్‌బిఐ గతంలో ప్రకటించింది.



ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్‌ల సబ్‌స్క్రిప్షన్‌తో పాటు కొన్ని విభాగాలకు ఈ చెల్లింపు పరిమితి రూ.15వేలుగా ఉంది. బీమా ప్రీమియం చెల్లింపులు, క్రెడిట్ కార్డు బిల్లు చెల్లింపులకూ ఈ పరిమితి పెంపు వర్తిస్తుందని ఆర్‌బిఐ తెలిపింది. కార్డులు, ప్రీపెయిడ్ చెల్లింపు పద్ధతులు, యుపిఐలపై ఇ-మ్యాండేట్‌లు ఇన్‌స్ట్రక్షన్‌లప్రాసెసింగ్‌లకు అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్ అథెంటికేషన్ సడలింపు ఉంటుంది. ఇప్పటి వరకు ఆసుపత్రులు, విద్యాసంస్థలకు యుపిఐద్వారా ఒకసారి ఒక లక్షవరకు చెల్లించేందుకు అనుమతి ఉండేది. ఇకపై దీన్ని రూ.5లక్షలకు పెంచుతున్నట్లు ఆర్‌బిఐ గతంలో ప్రకటించింది. ఫలితంగా ఆయా చోట్ల యుపిఐద్వారా భారీమొత్తం చెల్లించే వెసులుబాటు వినియోగదారులకు లభిస్తుంది. యేడాది కంటే ఎక్కువ సమయం నుంచి యుపిఐ ఐడిలు, నంబర్లు వినియోగంలో లేకపోతే, అవన్నీ డియాక్టివేట్ కానున్నాయి. ఈ మేరకు పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ) గత నవంబర్‌లోనే ఉత్తర్వులు జారీచేసింది. ఇకపై యుపిఐ యాప్‌ల నుంచి ఎవరికి చెల్లింపులు చేసినా, వారి బ్యాంకు ఖాతాలో ఉండే పూర్తి పేరు తెరపై కనిపిస్తుంది. తప్పుడు లావాదేవీలకు అరికట్టేందుకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. ఆర్‌బిఐ జపాన్‌కు చెందిన హిటాచీ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. దేశవ్యాప్తంగా యుపిఐ ఏటిఎంలను ఏర్పాటు చేయనుంది. ఫలితంగా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి నగదు విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు అందుబాటులోకి వస్తోంది. ఈ తరహా ఎటిఎంలు దశలవారీగా దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. యుపిఐ ద్వారా కొత్త వారికి చేసే తొలి చెల్లింపు మొత్తం రూ.2వేలు దాటితే, లావాదేవీ పూర్తి కావడానికి నాలుగు గంటల సమయం పట్టేలాల మార్పులు చేసే యోచనలో ఎన్‌పిసిఐ ఉన్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. మోసపూరిత లావాదేవీలను అరికట్టడంలో భాగంగానే, ఈ కొత్త విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

# కాగ్నిజెంట్ ఆస్తుల స్తంభనపై స్టే



**న్యూఢిల్లీ, జనవరి 1:** అమెరికాకు చెందిన మల్టీనేషనల్ ఐటి కంపెనీ కాగ్నిజెంట్‌కు భారీ ఊరట దక్కింది. రూ.4,300 కోట్ల పన్ను బకాయిలకు బదులుగా కంపెనీకి చెందిన రూ.2,956 కోట్ల బ్యాంకు డిపాజిట్లను ఆదాయపు పన్ను శాఖ లిక్విడేట్ చేయడంపై మద్రాస్ హైకోర్టు మధ్యంతర స్టే విధించింది. పన్ను బకాయిల కోసం నాలుగు వారాల్లోగా రూ.1,500 కోట్లు చెల్లించాలని, ఆస్తి భద్రతగా పెట్టాలని జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ మహమ్మద్ షఫీక్‌లతో కూడిన డివిజన్ బెంచ్ కాగ్నిజెంట్‌ను ఆదేశించింది. ఈ షరతులను పాటించడంలో విఫలమైతే కంపెనీకి ఇచ్చిన మధ్యంతర స్టే రద్దవుతుందని కోర్టు స్పష్టం చేసింది. దీంతో పాటు 1,500కోట్ల రూపాయలు చెల్లించడానికి, ఆస్తిని భద్రతగా పెట్టడం కోసం బ్యాంకు డిపాజిట్లపై పెట్టిన తాత్కాలిక స్తంభనను విడుదల చేయాలని కోర్టు ఐటి శాఖను ఆదేశించింది. ఈ వ్యవహారం 2017-18లో కాగ్నిజెంట్ చేపట్టిన రూ.19వేల కోట్ల షేర్ బైబ్యాక్‌కు సంబంధించినది. ఇది వాటాదారులకు మూలధన లాభాల పన్నును మాత్రమే ఆకర్షిస్తుందని కంపెనీ వాదించగా ఆదాయపు పన్ను శాఖ దీనిని సేకరించిన లాభాల పంపిణీగా పరిగణించి డివిడెండ్‌పై వేసినట్లుగా పన్ను విధించింది.


# లోన్లపై ఛార్జీల గడువు పెంపు..

**ముంబై, జనవరి 1:** డబ్బు అవసరం అయితే బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిల్లో లోన్ తీసుకుంటారు. కానీ తిరిగి ఆ డబ్బు చెల్లించడంలో జాప్యం జరిగితే కొంత అధిక మొత్తంగా పేచేయాల్సి ఉంటుంది. అయితే లోన్ కాంట్రాక్ట్ నోట్ ప్రకారం చెల్లించే పేనల్ ఛార్జీలను గతంలో ఆర్‌బిఐ సవరించింది. అందుకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. లోన్ అకౌంట్లకు సంబంధించి వేసే పేనల్ ఛార్జీలను అమలు చేయడానికి బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలకు మరో మూడు నెలల సమయం దొరికింది. గతంలోని నిర్ణయించిన దాని ప్రకారం జనవరి 1 నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రావాలి. కానీ ఏప్రిల్ 1 వరకు ఆర్‌బిఐ పొడిగించింది. బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సెంటర్ (ఎన్‌బిఎఫ్‌సి)లు ఏప్రిల్ 1 నుంచి ఇచ్చే అన్ని ఫ్రెష్ లోన్స్‌పై కొత్త పేనల్ ఛార్జీ రూల్స్ అమలు చేయాలని ఆర్‌బిఐ ప్రకటన విడుదల చేసింది. అయితే ఇప్పటికే ఇచ్చిన లోన్లకు సంబంధించి కొత్త నిబంధనల అమలుకు సంబంధించి ఏప్రిల్ 1 తర్వాత రివ్యూ చేయాలని తెలిపింది. కొత్త రూల్ ప్రకారం, లోన్ కాంట్రాక్ట్‌లోని కండిషన్స్ ఫాలో కాకపోతే రాబోవర్లపై వేసే ఛార్జీలను పరిగణిస్తారు. అంతేతప్పా పేనల్ ఛార్జీలను వడ్డీగా చూడకూడదని ఆర్‌బిఐ తెలిపింది. ఈ ఛార్జీ అప్పుల వడ్డీలపై కూడా పడుతుంది. రూల్స్ పాటించకపోతే తీవ్రతను బట్టి పేనల్ ఛార్జీ ఉంటుంది. పేనల్ ఛార్జీలను అదనంగా వడ్డీ వసూలు చేయకూడదు.



# స్వల్ప లాభాలకే సూచీలు పరిమితం

**ముంబై, జనవరి 1:** నూతన సంవత్సరం తొలి రోజుల దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఊగిసలాటకు లోనయ్యాయి. మార్కెట్లను ప్రభావితం చేసే అంతర్జాతీయ సంకేతాలు పెద్దగా లేకపోవడం, దేశీయంగా ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సోమవారం ట్రేడింగ్‌లో సూచీలు ఒడుదుడుకులను ఎదుర్కొన్నాయి. చివరకు స్వల్ప లాభాలను దక్కించుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 31.68 పాయింట్లు పెరిగి 71,271.94 పాయింట్ల వద్ద నిలిచింది. అటు నిఫ్టీ కూడా 10.50





పాయింట్ల స్వల్ప లాభంతో 21,741.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 8 పైసలు క్షీణించి రూ.83.24గా ముగిసింది. నిఫ్టీలో నెస్లే ఇండియా, అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, కోల్ ఇండియా వంటిషేర్లు పుంజుకున్నాయి. ఐషర్ మోటార్స్, భారతీఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఆటో, హిండాల్కో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# వాణిజ్యం

## ఈ వారం ఏడు ఐపిఒలు..

**ముంబై, జనవరి 1:** కొత్త సంవత్సరం ఐపిఒలలో పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి అద్భుతమైన అవకాశం మిగిలే ఉంది. ఈ వారంలోనూ అనేక సంఖ్యలో ఐపిఒలు మార్కెట్లలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయి. వీటిలో అధికంగా ఎస్ఎమ్ఇ కేటగిరీకంపెనీలు జాబితాకానున్నాయి. ఈవారం కెసి ఎనర్జీ కంపెనీ సబ్‌స్క్రిప్షన్ జనవరి 2తో ముగియనుంది. వాస్తవానికి రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఇది డిసెంబరు 28న ప్రారంభం అయ్యింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.15.93 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. దీని కోసం ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.51-54గా నిర్ణయించింది. ఈ ఐపిఒ జనవరి 5న లిస్టింగ్ కానున్నట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో కౌసల్య లాజిస్టిక్స్ కంపెనీ సబ్‌స్క్రిప్షన్ జనవరి 3న ముగియనుంది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం డిసెంబరు 29న ప్రారంభించబడింది. ఈ ఐపిఒ ద్వారా కంపెనీ రూ.36.60కోట్లను స్టాక్ మార్కెట్ల నుంచి సమీకరిస్తోంది. దీని ప్రైస్ బ్యాండ్ ధర రూ.71-75గా నిర్ణయించింది. అలాగే జనవరి 8న ఈ ఐపిఒ మార్కెట్లో జాబితాకు రాబోతోంది. మనోజ్ సిరామిక్ లిమిటెడ్ ఐపిఒ కోసం షేర్ల కేటాయింపులు ఖరారు చేయబడుతుందని భావిస్తున్నారు. ఈ ఇష్యూ బిఎస్ఇ ఎస్ఎంఇలో జాబితా చేయబడుతుంది. తాత్కాలిక లిస్టింట్ తేదీ జనవరి 3, 2024గా నిర్ణయించబడుతుంది. హెచ్‌ఆర్‌హెచ్ నెక్స్ట్ సర్వీసెస్ లిమిటెడ్ ఐపిఒ షేర్ల కేటాయింపు సోమవారం జనవరి 1, 2024న ఖరారు చేయబడుతుందని భావిస్తున్నారు. ఐపిఒ జనవరి 3, 2024గా నిర్ణయించబడిన తాత్కాలిక జాబితా తేదీతో ఎన్ఎస్ఇ ఎస్ఎంఇలో జాబితాచేయబడుతుంది. ఆకాంక్ష పవర్ అండ్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ ఐపిఒషేర్ల కేటాయింపు జనవరి 1,2024 సోమవారం నాటికి ఖరారు చేయబడుతుందని భావిస్తున్నారు. ఐపిఒ జనవరి 3, 2024గా నిర్ణయించబడిన తాత్కాలిక జాబితా తేదీతో ఎన్ఎస్ఇ ఎస్ఎంఇలోకి రాబోతోంది. సమీరా ఆగ్రో అండ్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ ఐపిఒ షేర్ల కేటాయింపు గురువారం, డిసెంబరు 28, 2023న ఖరారు చేయబడింది. ఐపిఒ జనవరి 1, 2024గా నిర్ణయించబడిన తాత్కాలిక లిస్టింగ్ తేదీతో ఎన్ఎస్ఇ ఎస్ఎంఇలో జాబితా చేయబడుతుంది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.